# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 105 | హైదరాబాద్ | శుక్రవారం 10-10-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

చదువుకున్న ముస్లిం మహిళలే టార్గెట్.. జైషె మహమ్మద్ సరికొత్త ఎత్తుగడ!



11లో


### ఐరాస భద్రతామండలిలో

## భారత్ స్థానం పొందాలి

- ఐరాస భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వంపై యూకే మద్దతు
- భారత్‌కు దాని సరైన స్థానం దక్కాలని వ్యాఖ్యానించిన ప్రధాని కీర్ స్టార్మర్
- ప్రధాని మోదీతో భేటీ అనంతరం కీలక ప్రకటన చేసిన బ్రిటన్ ప్రధాని
- గత పదేళ్లలో అతిపెద్ద వాణిజ్య బృందంతో భారత్‌కు వచ్చినట్లు వెల్లడి
- యూకేలో బాలీవుడ్ చిత్రాల నిర్మాణానికి ఒప్పందం కుదిరినట్లు ప్రకటన
- గాజా శాంతి ఒప్పందంపై హర్షం వ్యక్తం చేసిన స్టార్మర్

### సాహిత్యంలో హంగేరియన్ రచయితకు

## నోబెల్ ప్రైజ్



11లో

- 2025 సంవత్సరానికి సాహిత్య నోబెల్ బహుమతి ప్రకటన
- హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నహోర్కైకి పురస్కారం
- ఆయన దార్శనిక రచనలకు దక్కిన అరుదైన గౌరవం
- భయానక పరిస్థితుల్లోనూ కళా శక్తిని చాటారన్న నోబెల్ కమిటీ
- ప్రపంచ సాహిత్యంలో అత్యున్నత పురస్కారంగా గుర్తింపు

## నేటి భారతం

- ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఏమున్నది గర్వకారణం..?
- ఎక్కడ దోచుకోవచ్చో అక్కడ దృష్టి పెడతారు..
- దానికోసం ఒక పథకం ఏర్పాటు చేస్తారు..
- అది ప్రజా ప్రయోజనం కోసమే అన్నట్లుగా కలరింగ్ ఇస్తారు..
- కానీ అసలు విషయం ఏమిటంటే అందులో ఎంత ఎక్కువ కమిషన్లు దొరుకుతాయి అన్నది మాత్రమే చూస్తారు..
- అవి నీటి ప్రాజెక్టులు కావచ్చు ఔటర్ రింగ్ రోడ్లు కావచ్చు..
- ఏ రాయి అయితే నేమీ నెత్తి పగలగొట్టుకోవడానికి..
- విచిత్రం ఏమిటంటే ప్రజలే పన్నులు కడతారు..
- ప్రజలు కట్టిన పనులతోటే ఈ ప్రాజెక్టులు మొదలుపెడతారు..
- కానీ ఆ ప్రాజెక్టులు ప్రజల కోసం ఎప్పుడూ పనికిరావు..
- కేవలం అధికార ప్రభుత్వాల నాయకులు దోచుకోవడానికి మాత్రమే..
- రాజకీయం అనే పదానికి అర్థం మారిపోయింది.. అరాచకం మాత్రమే మిగిలిపోయింది..
- హతవిధీ ఏమిటి బడుగు, బలహీనవర్గాలు, సామాన్యులు, నిరుపేదల పరిస్థితి..?

– కేసారం పెంటారెడ్డి, రాజకీయ విశ్లేషకులు..

### బీసీలకు రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు కాపీ రాగానే సుప్రీంకు వెళ్లే యోచనలో

## రేవంత్ సర్కారు

- స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై హైకోర్టు స్టే
- రిజర్వేషన్లు ఇచ్చి తీరతామని స్పష్టం చేసిన మంత్రి శ్రీహరి
- బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై అడ్డుకుంటున్నాయని ఆరోపణ
- బీసీలు నిరాశ చెందవద్దని మంత్రి భరోసా



11లో



### స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్..

## గెలిస్తేనే పలుకుబడి

: బండి సంజయ్

- స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్న బండి

11లో

## రైతుకు ధర దక్కాలి... వినియోగదారుడికి ధర తగ్గాలి..

ఇదే మన లక్ష్యం: సీఎం చంద్రబాబు



11లో

### శత్రు డ్రోన్లను వెతికి వేటాడే...

## ‘సాక్షమ్’



11లో

- శత్రు డ్రోన్ల వేటకు భారత సైన్యం కొత్త అస్త్రం
- ‘సాక్షమ్’ పేరుతో కౌంటర్ డ్రోన్ వ్యవస్థ కొనుగోలు
- పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రూపకల్పన
- ఆపరేషన్ సిందూర్ తర్వాత కీలక నిర్ణయం
- 3000 మీటర్ల ఎత్తు వరకు గగనతలంలో పూర్తి రక్షణ
- ఏడాదిలోగా దళాలకు అందజేయాలని లక్ష్యం



### భారత శక్తి చెప్పిందే

## జరుగుతోందా..?

12లో

- ఆర్.టి.సీ. ని అమ్మేందుకు కుట్రలు జరుగుతున్నాయా..?
- ప్రైవేట్ ట్రావెల్స్ కు పట్టం కట్టేందుకు ప్రణాళికలు..!
- ఛార్జీల పెంపుతో ఆర్.టి.సీ. ని సామాన్యులకు దూరం చేసే కుయుక్తులు..
- వేల కోట్ల విలువైన ఆర్.టి.సీ. ఆస్థులను కొట్టేసేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందా..?
- రక రకాల కారణాలు చెబుతూ ఛార్జీల మోత మోగిస్తున్న దుర్మార్గం..
- నిరుపేదల ప్రయాణ సాధనాన్ని నిర్వీర్యం చేస్తే సహించేది లేదు..
- సజ్జనార్ ని బదిలీ చేసిన వెంటనే కుతంత్రాలకు తెరతీసిన రేవంత్ సర్కార్..


# సంపాదకీయం

## పాపం చిన్నారులు

చూస్తూ చూస్తూ విషాన్ని ఎవరూ తాగరు. ఎదుటివారు తాగాలని కూడా కోరుకోరు. కానీ మన ప్రభుత్వాలు అలా చూస్తూ ఇక ఉండిపోయాయి. సిరప్ రూపంలో ఉన్న విషం తాగుతుంటే నిశ్శబ్దాన్ని నటించాయి. ఫలితంగా చాలా మంది పిల్లల ప్రాణాలు గాలిలోఎ కలిసిపోయాయి. ఈ వ్యవహారంలో ప్రభుత్వానిది సింహభాగం తప్పుంటే.. తయారుచేసిన కంపెనీ, రాసిన వైద్యులు ఈ దారుణంలో పాలుపంచుకున్నారుప్రస్తామన దేశ వ్యాప్తంగా ఇప్పుడు కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గురించి విపరీతమైన చర్చ నడుస్తోంది. ఎందుకంటే ఈ సిరప్ తాగి మన దేశ వ్యాప్తంగా 15 మంది చిన్నారులు బలయ్యారు. వీరంతా కూడా ఐదు సంవత్సరాలలోపు వారే. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లో ప్రమాదకరమైన రసాయనాలు ఉన్నాయి. వాస్తవానికి దగ్గు మందులు రసాయనాలు కలపడం నిషేధం. కానీ ఆ కంపెనీ ఆ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కింది. అంతేకాదు అడ్డగోలుగా కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లు విక్రయించింది. వైద్యులకు తాయిలాలు ఎర వేసి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను పిల్లలు తాగేలా చేసింది.మొదట్లో కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ తాగిన పిల్లలు బాగానే ఉన్నారు. ఆ తర్వాత అందులో ఉన్న రసాయనాలు వారి శరీరాల మీద ప్రభావం చూపించడం మొదలుపెట్టాయి. దగ్గు తగ్గడం మాట అటు వంచితే.. చివరికి వారి ప్రాణాలు పోయాయి. 2022లో మన దేశం నుంచి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గాంబియా దేశానికి ఎగుమతి అయ్యాయి. అక్కడ దాదాపు డజన్ మంది పిల్లలు చనిపోయారు. అయినప్పటికీ ఆ దారుణం నుంచి మన దేశం పాఠాలు నేర్చుకోలేదు. దీనికి తోడు ఔషధాల తయారీలో వ్యవస్థాపరమైన లోపాలు ప్రజల ప్రాణాలను ఎలా తీస్తున్నాయో ఈ ఉదంతం బయటపెట్టింది. దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ నిర్వహించాలని సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది.కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ విషయంలో అడుగడుగున ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోంది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ కంపెనీకి విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చింది. అధికారులు కూడా తనిఖీలు నిర్వహించడం విఫలమయ్యారు. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను తమిళనాడు రాష్ట్రానికి చెందిన శ్రీ సన్ అనే కంపెనీ తయారు చేసింది. ఈ కంపెనీ నిబంధనలు పాటించకపోగా.. ప్రమాదకర రసాయనాలను కలిపింది. వీటివల్ల చిన్నారుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ రసాయనాల వల్ల చిన్నారులు మెల్లిమెల్లిగా మరణానికి దగ్గరయ్యారు. పిల్లల ప్రాణాలు పోవడంలో అధికారులు, ప్రభుత్వం, శ్రీ సన్, వైద్యులు అందరూ భాగస్వాములేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఆ కంపెనీ పై చర్యలు తీసుకొని.. చనిపోయిన పిల్లల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయికలుషితమైన కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ కారణంగా సుమారు 20 మంది పిల్లలు మరణించిన తరువాత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ఔషధ ఉత్పత్తుల కోసం కఠినమైన పరీక్షా ప్రోటోకాల్‌లను అమలు చేయాలని సూచించింది. ముడి పదార్థాలు, తుది ఉత్పత్తులు రెండింటినీ క్షుణ్ణంగా బ్యాచ్ పరీక్ష చేయడం, డ్రగ్స్ నిబంధనల ప్రకారం భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటం, ఆమోదించబడిన విక్రేతల నుండి ప్రత్యేకంగా పదార్థాలను సోర్సింగ్ చేయడం అత్యవసరమని రెగ్యులేటర్ పేర్కొంది.చింద్వారా జిల్లాలో బాధిత పిల్లలు తీసుకున్న కోల్డ్రిఫ్ సిరప్‌లో ప్రమాదకరమైన స్థాయిలో డైథిలిన్ గ్లైకాల్ ఉందని, దాదాపు 500 రెట్లు ఎక్కువగా ఉందని దర్యాప్తులో తేలింది. మూత్రపిండాల వైఫల్యానికి కారణమయ్యే ఈ విషం కనీసం ఆరుగురు పిల్లలను తీవ్ర అనారోగ్యానికి గురిచేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఇవ్వడానికి అనుమతి లేనప్పటికీ, సిరప్ పెద్ద స్థాయిలో విక్రయించారు.పిల్లల మరణాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇద్దరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను, ఒక డిప్యూటీ డైరెక్టర్‌ను సస్పెండ్ చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించారనే అభియోగంతో రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్‌ను బదిలీ చేసింది. ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు. తమిళనాడుకు చెందిన దగ్గు సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారు. అదనంగా చింద్వారా పిల్లల వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ సోని అరెస్టు చేయబడ్డాడు, అతని కుటుంబ క్లినిక్‌ను సీల్ చేశారు. అయితే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అతన్ని సమర్థించింది, మూల కారణం ఔషధ కంపెనీ లోపాలు, ఔషధ పర్యవేక్షణలో వ్యవస్థాగత బలహీనతలు అని పేర్కొంది.డ్రగ్స్ రూల్స్‌లోని 74(ఇ), 78(ఇ)(తితి) నిబంధనలను ప్రస్తావిస్తూ.. తనిఖీ సమయంలో ప్రతి బ్యాచ్ ఔషధాన్ని పర్యవేక్షించడం, తయారీదారులు వివరణాత్మక పరీక్ష రికార్డులను నిర్వహించేలా చూసుకోవడం రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్‌ల బాధ్యత అని డైరెక్టరేట్ గుర్తు చేసింది. విడుదల ముందు పరీక్ష లేకుండా ఏ బ్యాచ్ మార్కెట్‌లోకి ప్రవేశించకుండా చూసుకోవాలి అని కమ్యూనికేషన్ పేర్కొంది, మెటీరియల్ సమగ్రతను నిర్ధారించడానికి కొనసాగుతున్న తనిఖీలు, విక్రేత ధృవీకరణ అవసరమని తెలిపింది.

## హౌస్ అరెస్టు పై స్పందించిన కేటీఆర్

హైదరాబాద్ ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :తనతోపాటు, భారత రాష్ట్ర సమితి నాయకుల ఇండ్ల ముందు భారీగా పోలీసుల మోహరింపు పైన ప్రభుత్వం పైన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




మండిపడ్డారు. పెంచిన చార్జీలకు వ్యతిరేకంగా శాంతియుతంగా ఆర్టీసీ ఎండీ కార్యాలయం కి వెళ్లి ఒక లేక ఇద్దామని పార్టీ పిలుపునిచ్చింది.

చార్జీలను వెనక్కి తీసుకోవాలని కోరాలని అనుకున్నా. ఆర్టీసీ బస్సులు ఎక్కి వెళ్తా అంటే భారీగా పోలీసులను ప్రభుత్వం ఇంటి ముందు మోహరించింది. ఒక వ్యక్తిని బస్సు ఎక్కకుండా ఆపడం కోసం ఇంతమంది పోలీసులను పంపారు అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. మమ్మల్ని నియంత్రించడంలో పోలీసులకు ఉన్న ఉత్సాహం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో జరుగుతున్న నేరాల అదుపులో చూపిస్తే మంచిది.

# 13న సీఆర్డీఏ కార్యాలయం ప్రారంభం

అమరావతి,,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :అమరావతిలో సీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. అక్టోబర్ 13వ తేదీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సీఆర్డీఏ ఆఫీసు ప్రారంభం కానుంది. ఉదయం 9:54 నిమిషాలకు సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభోత్సవం జరగనుంది. సీఆర్డీఏ ప్రాజెక్టు ఆఫీసును మొత్తం ఏడు అంతస్తులలో నిర్మించారు. 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం ప్రారంభం కాగా.. మధ్యలో అధికారం చేతులు మారటంతో పనుల్లో జాప్యం జరిగింది. ఎట్టకేలకు నిర్మాణం పూర్తి చేసుకున్న సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయం.. ప్రారంభోత్సవానికి ముస్తాబైంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే అమరావతిలో నిర్మాణ పనులు కూడా మొదలయ్యాయి. తాజాగా అమరావతిలో ఓ కీలక ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. అమరావతిలో సీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. వాస్తవానికి ఈ




కార్యాలయాన్ని దసరా పండుగ సందర్భంగా ప్రారంభిస్తారని అనుకున్నారు. అయితే వివిధ కారణాలతో కొన్ని రోజులు ఆలస్యమైంది. తాజాగా అక్టోబర్ 13వ తేదీ ఉదయం 9 గంటల 54 నిమిషాలకు అమరావతి సీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభించనున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది.సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కనే రాయపూడి సమీపంలో సీఆర్డీఏ కార్యాలయం నిర్మించారు. ఆకట్టుకునే ఇంటీరియర్ డిజైన్స్, ఆధునిక నిర్మాణ శైలితో సీఆర్డీఏ ఆఫీసు నిర్మించారు. ఈ కార్యాలయం అందుబాటులోకి వచ్చిన తర్వాత సీఆర్డీఏ కార్యకలాపాలువిజయవాడ నుంచి అమరావతికి మారనున్నాయి. 2014 టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఆర్డీఏ ఆఫీసు పనులు ప్రారంభించారు. 2019 నాటికి గ్రౌండ్ ఫ్లోర్, ఏడు అంతస్తుల స్ట్రక్చర్ పూర్తి చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో నిర్మాణంలో జాప్యం జరిగింది. 2024 ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన అనంతరం చంద్రబాబు నాయుడు.. అమరావతి పునర్నిర్మాణ పనులకు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. 2024 అక్టోబరు నెలలో పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ప్రజాభిప్రాయం ద్వారా పది నమూనాల నుంచి ఒకదానిని ఎంపిక చేశారు. ఆ డిజైన్ ప్రకారం. భవనం ఎలివేషన్ రూపొందించారు.మరోవైపు సీఆర్డీఏ ఆఫీసులో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. మొత్తం 4.23 ఎకరాల విస్తీర్ణంలో దీనిని నిర్మించారు. బిల్డప్ ఏరియా 2.42 లక్షల చదరపు అడుగులు కాగా.. ఏడు అంతస్తులలో దీనిని నిర్మించారు. ప్రతి అంతస్తు 33 వేల చదరపు అడుగులు ఉంటుంది. సీఆర్డీఏ ఆఫీస్ గ్రౌండ్ ఫ్లోర్‌లో సమీకృత కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నారు. రాజధాని నిర్మాణ పనులను ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తారు. సౌండ్ ప్రూఫ్ టెక్నాలజీని ఉపయోగించి ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించారు.అమరావతిలో ట్రాఫిక్, వాతావరణం, పారిశుద్ధ్యం వంటి అంశాలను ఈ సెంటర్ ద్వారా పర్యవేక్షిస్తారు. సీఆర్డీఏ ప్రాజెక్టు ఆఫీసులోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసే ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో అమరావతిలోని ప్రముఖ నిర్మాణాల మైక్రో డిజైన్లను అందుబాటులో ఉంచుతారు. సెక్రటేరియట్, హైకోర్టు, అసెంబ్లీ, ముఖ్యమంత్రి నివాసం, రాజ్ భవన్ వంటి నిర్మాణాలు మైక్రో డిజైన్లను ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో ఉంచుతారు.మొదటి అంతస్తులో సమావేశ మందిరాలు ఉంటాయి. రెండు, మూడు, ఐదు అంతస్తులు సీఆర్డీఏ ఉపయోగించుకుంటుంది. నాలుగో అంతస్తులో సీడీఎంఏ (పురపాలక శాఖ డైరెక్టరేట్), ఆరో అంతస్తులో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఏడో అంతస్తులో పురపాలక శాఖ మంత్రి పేషీతో పాటుగా పురపాలక శాఖ చీఫ్ సెక్రటరీ, ప్రజారోగ్య శాఖ ఈఎన్‌సీ, ఇతర కార్యాలయాలు ఉంటాయి.ప్రారంభం తర్వాత, సీఆర్‌డీఏ, ౦ఆఅఇ, అఆఓం వంటి విభాగాలు, మున్సిపల్ ఆఫీసులు, ఊనీఆలు ఈ భవనానికి మారుస్తారు. ప్రస్తుతం విజయవాడ లెనిన్ సెంటర్‌లో ఉన్న సీఆర్‌డీఏ తాత్కాలిక కార్యాలయాన్ని ఓఇఖఓంకు అప్పగించనున్నారు.

# మళ్లీ భూసేకరణా...

విజయవాడ, ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
అమరావతి రాజధానిపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అమరావతిలో భూసేకరణ పై ఫోకస్ చేసింది. రైతులు ఇవ్వని భూములను సేకరించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈ భూములను ప్రాజెక్టుల అవసరాలకు అనుగుణంగా సేకరించనున్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపజేయనున్నారు. గతంలో నోటిఫై చేసిన 343.36 ఎకరాల భూసేకరణను ఉపసంహరించి.. కోర్టు కేసులను పరిష్కరించడానికి సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. ఈ లెక్కన 2800 ఎకరాల భూమి ఇంకా సమీకరణలు ఇవ్వాల్సి ఉంది. గుంటూరు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.అమరావతి రాజధానికి సంబంధించి భూ సమీకరణలో కొంత భూమి ఇవ్వకపోవడం వల్ల.. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, సంస్థలకు భూ కేటాయింపులు, రైతులకు స్థలాల కేటాయింపు వంటి పనులు ఆగిపోతున్నాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సమస్యలను అధిగమించడానికి ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతోంది. ఎప్పటికీ రాజధాని అమరావతిలో ప్రత్యేక ప్రాజెక్టుల అమలు కోసం కంపెనీల చట్టం కింద ఒక ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు పొరపాలక శాఖ అనుమతి ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే నిర్ణయించిన ఎనిమిది ప్రాజెక్టులతో పాటు భవిష్యత్తులో చేపట్టే ఇతర ప్రాజెక్టులు కూడా నిర్వహించనుంది. 10 కోట్ల రూపాయల షేర్ క్యాపిటల్ తో ప్రారంభం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఉండనున్నారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా ముఖ్యమైన ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ప్రధానంగా గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం, స్మార్ట్ ఇండస్ట్రీలు, కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, రోప్ వే, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు ఉన్నాయి. ఇవన్నీ అమరావతి రాజధాని నిర్మాణంలో కీలక పాత్ర పోషించేవే. అమరావతిని ఒక ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడంలో ఈ సరికొత్త విధానం కీలక పాత్ర పోషించనుంది.

ప్రపంచ బ్యాంక్ బృందం ముందు

రాజధాని అమరావతి రైతుల్లో కొందరు ప్రభుత్వ భూసమీకరణకు అంగీకరించడం లేదు. తమ భూములను రాజధాని నిర్మాణానికి ఇవ్వబోమని వారు స్పష్టం చేస్తున్నారు. తమకు ఈ భూములే జీవోనాపాధి అని ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తే తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెబుతున్నారు. అంతేకాదు తాజాగా రాజధాని అమరావతిలో పర్యటించిన వరల్డ్ బ్యాంకు అధికారులకు రైతులు సీఆర్డీఏ అధికారులపై ఫిర్యాదు చేశారు. విజయవాడకు చెందిన పసుపులేటి జమలయ్య, కలపా శరత్ కుమార్ లు మందడంలోని తన భూములను బలవంతంగా తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని, తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు ఫిర్యాదు చేశారు. దీంతో అమరావతి రాజధాని రైతులకు సంబంధించిన ఫిర్యాదును పరిశీలించిన వరల్డ్ బ్యాంకు బృందంలోని సభ్యులు రైతులు ఇవ్వనని చెబుతున్న భూముల వివరాలను పరిశీలించాని సీఆర్డీఏ అధికారులను కోరారు.

దీనిపై పూర్తి స్థాయి నివేదికను సమర్పించాలని కూడా ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సీఆర్డీఏ అధికారులు కోరారు. దీంతో రెవెన్యూతో పాటు సీఆర్టీఏ అధికారులు నేడు భూముల ఇవ్వని రైతుల వివరాలతో పాటు సమగ్ర సర్వేను అమరావతి ప్రాంతంలో చేపట్టనున్నారు. గతంలో రాజధాని భూములు ఇచ్చిన రైతులకు ఇంకా ప్లాట్లు కేటాయించలేదని, తమ భూమని ప్రభుత్వం తీసుకుంటే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని వారంటున్నారు. రాజధాని పరిసర ప్రాంతంలో రెవెన్యూ, సీఆర్డీఏ అధికారులు సర్వే చేపట్టనుండటంతో పోలీసులు కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఫిర్యాదు చేసిన రైతులకు చెందిన భూములు కావని సీఆర్డీఏ అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు తెలిపారు. అయితే సమాచార హక్కు చట్టం నుంచి సేకరించిన సమాచారాన్ని రైతులు ఇవ్వడంతో ప్రపంచ బ్యాంకు కూడా సర్వే చేయాలని పురమాయించింది. సర్వే తర్వాత ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఈ భూముల విషయంపై నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. రాజధాని నిర్మాణం కోసం ప్రభుత్వానికి సహకరిస్తూ అందరూ భూములు ల్యాండ్ పూలింగ్ కింద ఇస్తే కొందరు మాత్రం ససేమిరా అంటుండటంతో అధికారులకు తలనొప్పిగా మారింది.

# స్ట్రాటజీ మార్చుకుంటూ...

కాకినాడ, ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మౌనంగా ఉంటూనే తన పని చేసుకు పోతున్నట్లు కనిపిస్తుంది. ఎందుకంటే ఆయన ఆవేశాలకు లోనయి అనవసర రాజకీయ రచ్చకు కారణమవ్వదలచుకోలేదు. కూటమిలో మిత్రపక్షంగా ఉన్న తమ పార్టీ బలోపేతమయిదే వాళ్లే దిగి వస్తారన్న అంచనాలో పవన్ కల్యాణ్ ఉన్నారు. మరొకవైపు స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతుండటంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉంటే తప్ప తాము కోరినన్ని స్థానాలు సాధించే అవకాశం లేదని ఆయన గ్రహించినట్లుంది. ఇలాగే ఉంటే ఆ 21 నియోజకవర్గాలకే తమను వచ్చే ఎన్నికలకు కూడా పరిమితం చేసే ప్రమాదం లేకపోలేదన్న సంకేతాలు ఆయనకు అందాయని అంటున్నారు. జగన్ ను ఏ ఎన్నికల్లోనైనా ఎదుర్కొనాలంటే కూటమి బలంగా ఉండాలి. కలసి ఉండాలి. మిత్ర ధర్మాన్ని అందరూ పాటించాల్సిందేనని పవన్ కల్యాణ్ నమ్ముతున్నారు. అందుకోసమే మాటల్లో కాకుండా చేతల్లో చూపించినప్పుడే తమకు విలువ ఉంటుందని భావించి ఇక నేరుగా రంగంలోకి దిగనున్నారు. గత ఎన్నికల్లో కేవలం 21 నియోజకవర్గాలకు మాత్రమే జనసేన పోటీ చేసి అన్నింటిలో విజయం సాధించింది. రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ గెలిచింది. అయితే అదే మాషా ప్రకారం తమపార్టీకి నామినేటెడ్ పదవులు దక్కుతుండటంతో జనసైనికుల్లో కొంత అసహనం ఏర్పడింది. జనసైనికులు అనేక నియోజకవర్గాల్లో పదవులు దక్కలేదన్న అసంతృప్తితో ఉన్నారు. . ఇది గమనించిన పవన్ కల్యాణ్ పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు. అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా పవన్ కల్యాణ్ పర్యటనలు సాగనున్నాయి. జిల్లాల పర్యటన షెడ్యూల్ ఉపముఖ్యమంత్రి కార్యాలయం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం వెళ్లనున్న పవన్‌కల్యాణ్ అస్వస్థతకు గురైన విద్యార్థుల గురుకుల పాఠశాలను పరిశీలించనున్నారు. విద్యార్థినులతో మాట్లాడతారు. రేపు పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తారు. జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతారు. ఉప్పాడ మత్స్యకారులతో సమావేశం కానున్నారు. తర్వాత ప్రకాశం జిల్లాలోనూ పవన్ పర్యటన ఉండనుంది. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో బొండా ఉమామహేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను పెద్దగా పట్టించుకోకపోయినా, తన సోదరుడు చిరంజీవిపై నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు మాత్రం ఒకింత మనస్థాపానికి గురి చేశాయంటున్నారు.



అయితే తన నిర్ణయం కూటమి ఐక్యతను దెబ్బతీస్తుందని భావించి మౌనంగా ఉన్నారని అంటున్నారు. చంద్రబాబు నాయుడు తన ఇంటికి వచ్చి పరామర్శించి వెళ్లడం ఓకే గాని, కనీసం సభలో చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలను బాలకృష్ణ చేత వెనక్కు తీసుకునేలా చేయలేకపోయారన్న అసంతృప్తి ఆయనలో స్పష్టంగా కనిపిస్తుందని పార్టీ నేతలే చెబుతున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బయటపడటం భావ్యం కాదని, ఆలోచించి తీసుకోవాల్సిన నిర్ణయం కావడంతో ఆయన మౌనంగా ఉన్నారంటున్నారు జనసేన నేతలు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఎస్‌ఎన్ వర్మకు గన్ మెన్ లు కేటాయించడంతో పాటు తన నియోజకవర్గంలోనే తనకు ఇబ్బందులు టీడీపీ వల్లనే కలుగుతున్నాయని ఆయన గట్టిగా భావిస్తున్నారు. పిఠాపురంలో తనకు వైసీపీ శత్రువు కాదని, ఇప్పుడు టీడీపీ నేతలే శత్రువులుగా తయారయ్యారన్న భావనలో పవన్ ఉన్నట్లు కనపడుతుందని చెబుతున్నారు. అయితే ఎవరి పార్టీ నిర్ణయం వాళ్లది. అందుకే ఒకరి పార్టీ విషయంలో మరొకరు వేలు పెట్టడం సరికాదన్న అభిప్రాయంలో పవన్ కల్యాణ్ మాట్లాడటం లేదని జనసేనకు చెందిన కీలక నేత ఒకరు అన్నారు. భవిష్యత్ లో మరింతగా ముదిరితే అప్పుడు నేరుగా చంద్రబాబు వద్దనే పంచాయతీని పెట్టి తేల్చుకోవాలన్న అభిప్రాయంతో పవన్ కల్యాణ్ ఉన్నారని తెలిసిందిజనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోనే ఆయన భేటీలు జరగనున్నాయి. గ్రౌండ్ లెవెల్ లో నాయకత్వం బలహీనంగా ఉంటే కూటమిలోని పార్టీలు కూడా తమను ఆడించే అవకాశముందని భావించిన పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటనలను ఎంచుకుంటున్నట్లు కనపడుతుంది.

## ఎయిర్ పోర్టు తరహాలో రైల్వేస్టేషన్


తిరుపతి,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయి. దాదాపు 95 శాతం పూర్తయిన ఈ పనులు కొద్ది నెలల్లోనే అందుబాటులోకి రానున్నాయి. కొత్తగా నిర్మిస్తున్న దక్షిణం వైపు స్టేషన్ భవనం ఆధునిక సౌకర్యాలతో యాత్రికులకు మరింత సౌకర్యవంతంగా మారనుంది. విమానాశ్రయ తరహాలో నిర్మించిన కాన్‌కోర్స్ పాత, కొత్త భవనాలను కలుపుతూ ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. తిరుమల వచ్చే భక్తులకు అనుకూలంగా ఉంటుంది.తిరుమల శ్రీవారి భక్తులకు, తిరుపతివాసులకు రైల్వేశాఖ తీపికబురు చెప్పింది. తిరుపతి రైల్వే



స్టేషన్ అభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయి. దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి.. కొద్ది నెలల్లోనే అందుబాటులోకి రానుంది. త్వరలోనే దక్షిణం వైపు కొత్త స్టేషన్ భవనం నగరవాసులకు, యాత్రికులకు అందుబాటులోకి రానుంది. దక్షిణం వైపు నిర్మిస్తున్న కొత్త స్టేషన్ భవనం జీ+ అంతస్తులతో ఉంటుంది. 200 కార్లు, 500 ద్విచక్రవాహనాల పార్కింగ్ కోసం 9261 చదరపు మీటర్ల విస్తీర్ణంలో భూగర్భ పార్కింగ్ (బేస్మెంట్) సౌకర్యం కల్పిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో రైళ్ల రాకపోకలు, టికెట్ కౌంటర్లు, వెయిటింగ్ లాంజ్ ఉంటాయి. మొదటి అంతస్తులో కామన్ వెయిటింగ్ హాల్, మహిళలకు ప్రత్యేక వెయిటింగ్ ఏరియా, ఫుడ్ కోర్ట్, మరుగుదొడ్లు, క్లాక్ రూమ్ లు ఏర్పాటు చేస్తున్నారు. మూడో అంతస్తులో రన్నింగ్ రూమ్, టీటీఈల విశ్రాంతి గదులతో పాటు పలు స్టాళ్లు అందుబాటులోకి వస్తాయి.ఉత్తరం వైపు ఉన్న స్టేషన్ భవనం కూడా జీ+ అంతస్తులతో నిర్మిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో రైళ్ల రాకపోకలు, టికెట్ కౌంటర్లు, వెయిటింగ్ లాంజ్ ఉంటాయి. మొదటి అంతస్తులో కామన్ వెయిటింగ్ హాల్, షాపులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నారు. మూడో అంతస్తులో పలు కార్యాలయాలు ఉంటాయి. మొత్తం స్టేషన్ లో 23 లిఫ్టులు, 23 ఎస్కలేటర్లు అందుబాటులో ఉంటాయి. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికంగా మారి యాత్రికులకు మరింత సౌకర్యవంతంగా మారుతుంది.రైల్వేస్టేషన్‌లో కొత్తగా నిర్మించిన కాన్‌కోర్స్ ప్రయాణికులను ఆకట్టుకుంటోంది. ఇది విమానాశ్రయ తరహాలో దక్షిణం, ఉత్తరం వైపు భవనాలను కలుపుతుంది. పాత భవనాలను కొత్తగా నిర్మించిన కాన్‌కోర్స్‌తో అనుసంధానించడం వల్ల స్టేషన్ మొత్తం ఒకేలా కనిపిస్తుంది. ఈ కాన్‌కోర్స్‌లో కింద ఆరు ప్లాట్‌ఫాంలు ఉన్నాయి. పైనుంచి ప్రయాణికులు సులభంగా ప్లాట్‌ఫాంలకు చేరుకోవడానికి ఎస్కలేటర్లు, లిఫ్టులు, మెట్లు ఏర్పాటు చేశారు. వృద్ధులు, పిల్లలు, ఎక్కువ లగేజీ ఉన్నవారు కూడా ఇబ్బంది పడకుండా ప్లాట్‌ఫాంలకు చేరుకోవచ్చు. రైలు వచ్చే వరకు ప్రయాణికులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఇక్కడ కల్పించారు. ఇక్కడ విశ్రాంతి తీసుకోవడానికి సీట్లు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు వంటివి అందుబాటులో ఉన్నాయి. ఈ కొత్త ఏర్పాటుతో రైల్వేస్టేషన్‌లో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది


## అడవి అలుగును విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

అదిలాబాద్,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :అడవి అలుగును అక్రమంగా విక్రయించడానికి ప్రయత్నించిన ముగ్గురిని ఆదిలా బాద్ జిల్లాలో అటవీ అధికారులు అదుపులోకి తీసుకు న్నారు. గాదిగూడ మండలం పెందూరు



మహేష్, కినక శంకర్, పెందూరు జోగునాథ్ తమ పొలాల్లో అలుగును పట్టుకుని, రూ. 5 లక్షలకు బేరం కుదుర్చుకున్నట్లు సమాచారం. పక్కా సమాచారంతో అధికారులు వారిని పట్టుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఇన్చార్జి ఆదిలాబాద్ డిఎఫ్ఓ రేవంత్ చంద్ర తెలిపారు.

# డిజిటల్ బుక్ రివర్స్....




అనంతపురం, ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి వేధింపులు తప్పడం లేదు. గతంలో తమిళనాడులో ఈ తరహా సంస్కృతి ఉండేది. కానీ ఇప్పుడు అది ఏపీకి పాకింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టిడిపికి వేధింపులు తప్పలేదు. ఇప్పుడు టిడిపి కూటమే అధికారంలో ఉండడంతో వైసీపీకి తప్పడం లేదు. ఈ తరుణంలో పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపేందుకు ప్రతిపక్ష పార్టీలు చేయని ప్రయత్నం అంటూ లేదు. గతంలో లోకేష్ తన పార్టీ కార్యకర్తల కోసం రెడ్ బుక్ రాశారు. ఇప్పుడు అదే అవసరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రావడంతో డిజిటల్ బుక్ అంటూ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. కానీ ఈ డిజిటల్ బుక్ వికటిస్తోంది. అదే డిజిటల్ బుక్ లో వైసీపీ మాజీ ఎమ్మెల్యేలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. మొన్నటికి మొన్న మాజీ మంత్రి విడదల రజిని తనను మోసం చేశారంటూ ఒక వ్యక్తి డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేశారు. తాజాగా అనంతపురం జిల్లాలో మాజీ ఎమ్మెల్యే తిప్పే స్వామి పై ఇదే తరహా ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇది వికటిస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆందోళనతో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా నారా లోకేష్ పాదయాత్ర చేశారు. ఈ నేపథ్యంలో అప్పట్లో ఎదురైన ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా తాను రెడ్బుక్ రాస్తున్నానని.. టిడిపి శ్రేణులను ఇబ్బంది పెట్టే నేతలు, అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్ ప్రకారమే నేతల అరెస్టు జరుగుతోందని.. వారు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్న టాక్ వినిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపేందుకు డిజిటల్ బుక్ ఆవిష్కరించారు. క్యాడర్ కోరుకున్నట్టు తగ్గట్టు డిజిటల్ బుక్ ను గ్రాండ్ గా ఓపెన్ చేశారు. అయితే అందులో ఏం ఫిర్యాదులు వస్తున్నాయో తెలియదు కానీ.. సొంత పార్టీ శ్రేణులు మాత్రం ఫిర్యాదులు చేస్తుండడం ఆందోళనకు దారితీస్తోంది. మొన్నటికి మొన్న మాజీ మంత్రి రజినిపై సొంత పార్టీ శ్రేణులే ఫిర్యాదు చేశారు. తాజాగా మడకశిర మాజీ ఎమ్మెల్యే తిప్పే స్వామి పై సొంత పార్టీ వారి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తానంటూ తల నుంచి 25 లక్షల రూపాయలు తీసుకున్నారని కౌన్సిలర్ ప్రియాంక, ఆమె తండ్రి విక్రం ఆరోపణలు చేస్తూ డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేశారు. అంగన్వాడీ హెల్పర్ ఉద్యోగం కోసం తన దగ్గర రూ.75000 తీసుకున్నారంటూ మరో వ్యక్తి ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. అయితే ఇలా డిజిటల్ బుక్ రివర్స్ అవుతుండడంతో తలలు పట్టుకుంటుంది వైసీపీ నాయకత్వం. కేవలం 12 రోజుల్లో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలపై ఫిర్యాదు రావడంతో వైసీపీ హైకమాండ్ తలలు పట్టుకుంటోంది. ఇప్పుడేం చెయ్యాలంటూ తర్జనభర్జన పడుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. డిజిటల్ బుక్ వల్ల నియోజకవర్గంలో తమకు ఇబ్బందులు మొదలవుతున్నాయని, కేడర్ తమ వైపు చూడడం లేదని చర్చించుకుంటున్నారు కొందరు నేతలు. ఇదే కంటిన్యూ అయితే డిజిటల్ బుక్ వల్ల ప్రజల్లోకి వెళ్లలేని పరిస్థితి వస్తుందని అంటున్నారు. నార్మల్‌గా అయితే ఇలాంటి ఫిర్యాదులు ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థులు వాటిని బయటపెడతారు. కానీ వైసీపీలో అంతా రివర్స్ అని అంటున్నారు. రానున్న డిజిటల్ బుక్‌ని కంటిన్యూ చేస్తారా? లేకుంటే క్లోజ్ చేస్తారా? అన్న అనుమానాలు లేకపోలేదు.

# రైడెన్ కు అంతా సిద్ధం

విశాఖపట్టణం,,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
సాగర తీర నగరం విశాఖలో ఇదివరకే ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ ఏర్పాటు చేయబోతుంది. రూ.16 వేల కోట్లతో సిఫీ సంస్థ డేటా సెంటర్ కాంప్లెక్స్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో అనుమతి తీసుకుంది. తాజాగా విశాఖపట్నం నగరానికి మరో ప్రతిష్ఠాత్మక ఐటీ సంస్థ రాబోతోంది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏఐ పవర్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేయాలని ఆసక్తి చూపింది. దాని ద్వారా ఏఐ టెక్నాలజీతో విశాఖలో వేలాది కొత్త ఉద్యోగాలు రానున్నాయి. 1,000 మెగావాట్ల డేటా సెంటర్ కోసం రైడెన్ సంస్థ రూ.87,250 కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని భావిస్తోంది. వచ్చే రెండున్నరేళ్లలో మొదటి దశ యూనిట్‌ను పూర్తి చేయాలని సంస్థ తమ ప్రతిపాదనల్ని ఏపీ ప్రభుత్వానికి పంపింది. గూగుల్ సంస్థ కూడా విశాఖపట్నంలో రూ.52 వేల కోట్లతో ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సిఫీ సంస్థ డేటా సెంటర్ కాంప్లెక్స్‌కు నిర్ణయం తీసుకుంది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ సైతం విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడంతో ప్రభుత్వం ఆ సంస్థతో చర్చలు జరుపుతోంది. అందుకు సంబంధించి స్థలం, అనుమతలపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖపట్నం జిల్లాలో 3 చోట్ల డేటా సెంటర్లను ఏర్పాటుచేయాలని భావిస్తోంది. ఇందుకోసం తర్లువాడలో 200 ఎకరాలు, రాంబిల్లి అచ్యుతాపురం క్లస్టర్‌లో 160 ఎకరాలు, అడవివరంలో 120 ఎకరాలు కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. అనుమతులు లభించిన వెంటనే పనులు ప్రారంభించి, రెండున్నరేళ్లలో మొదటి దశ పనులు పూర్తిచేయనుంది. రైడెన్ సంస్థ ప్రస్తావించింది. 2026 మార్చి నాటికి నిర్మాణాలు ప్రారంభించి, 2028 జులై నాటికి పనులు పూర్తిచేసి కార్యకలాపాలు ప్రారంభించాలని ప్రతిపాదనలు పంపింది. రైడెన్ సంస్థ ఏర్పాటు చేయనున్న 3 డేటా సెంటర్లకు దాదాపు 2,100 మెగావాట్ల విద్యుత్ అవసరం. విద్యుత్ సంస్థల నుండి తీసుకోవాలని సంస్థ భావిస్తోంది. తర్లువాడలో 929 మెగావాట్ల విద్యుత్, రాంబిల్లి డేటా సెంటర్‌కు 697 మెగావాట్ల విద్యుత్, అడవివరంలో 465 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని సంస్థ వెల్లడించింది. అమెరికాకు చెందిన గూగుల్ ఎల్ఎల్‌సీకి అనుబంధ సంస్థగా రైడెన్ ఏపీఏసీ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్ కంపెనీ ఉంది. ఇది సింగపూర్‌కు చెందిన కంపెనీ. రైడెన్ సంస్థ నాస్‌డాక్ స్టాక్ మార్కెట్‌లో పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల జాబితాలో ఉన్నామని ఏపీ ప్రభుత్వానికి తెలిపింది. ఈ కంపెనీ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో మెజారిటీ వాటాదారు. రైడెన్ ఏపీఏసీ విశాఖలో ఏఐ డేటా సెంటర్ కోసం నిధులు ఇవ్వనుంది.



# 8అర్ధరాత్రి గర్భిణీకి పురిటినొప్పులు డోలీ మోతతో అర్ధరాత్రి ఆస్పత్రికి తరలించిన గిరిజనులు

అల్లూరి ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
మాకు ఎన్నాళ్లీ అవస్థలు.. ఎవరి చెప్పుకోవాలీ బాధలంటూ గిరిజనులు ఆవేద చెందుతున్నారు. నాయకులు వచ్చి మాటలు చెప్పి వెళ్లిపోతున్నారు కానీ, రోడ్డు వేయడం లేదని విస్మయం చెందుతున్నారు. అర్ధరాత్రి గర్భిణీకి పురిటినొప్పులు రావడంతో డోలీ మోతతో అర్ధరాత్రి ఆస్పత్రికి తరలించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం గొడుగులమ్మ బండ గ్రామంలో ఘటన జరిగింది.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే భారీ విస్ఫోటం....

## కొమరిపాలెం లో హోం మంత్రి అనిత పర్యటన... ఘటన స్థలం పరిశీలన...

కోనసీమ ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
కొమరిపాలెం శివారు వి. సావరం లో శ్రీ గణపతి ఫైర్ వర్క్స్ కేంద్రంలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో 6 గురు మృతి చెందడం బాధాకరమని రాష్ట్ర హోంశాఖ మాత్యులు వంగలపూడి అనిత అన్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ బాణసంచా తయారీ కేంద్రానికి వచ్చే ఏడాది వరకు అనుమతి ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమా దాలు జరగకుండా చర్యలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందనీ బాధితులు చెప్పారన్నారు. మృతుల కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. మృతుల కుటుంబాలకు త్వరలో పరిహారం ప్రకటిస్తామన్నారు. బాణసంచా తయారీ కేంద్రాలు, దుకాణాలు ముందస్తు జాగ్రత్త నిబం ధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. బాణ సంచా తయారుచేసే కార్మికులకు బీమా కల్పిం చేలా చూస్తామన్నారు. బాణసంచా తయారీ కేంద్రాలు, దుకాణాలు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు ఇటువంటి సంఘటనలు జరగడం బాధాకరమన్నారు.
ఆమె తొలుతగా డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం కొమరిపాలెం శివారు వి సావరం ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. గణపతి గ్రాండ్ ఫైర్వర్క్స్ తయారీ కేంద్రం పరిశీలించారు. సహాయ చర్యలు, ఇతర వివరాలు తెలుసుకున్నారు. బాణా సంచా తయారీ కేంద్రంలో పేలుడు సంఘటన తెలిసిన వెంటనే ఆమె హుటాహుటిన ప్రమాద సంఘటన స్థలాన్ని చేరుకొని సంఘటన కు గల కారణాలను పరిస్థితిని స్థానిక అధికారుల ద్వారా వివరాలు అడిగి తెలుసు కున్నారు. లింగం చిన్న బాబు, వాసంశెట్టి విజయలక్ష్మి, చిట్టూరి యామిని అనే క్షతగాత్రు లను కాకినాడ జిజిహెచ్కు మెరుగైన వైద్య సేవల నిమిత్తం తరలించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె తెలిపారు.
క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు మంత్రి సానుభూతిని తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరిగిన ఈ దురదృష్టకర సంఘ టనలో ఆరుగురు కార్మికులు సజీవ దహనం కావడం బాధాకరమన్నారు. గాయపడిన వారు త్వరగా కోలు కోవాలని ఆమె భగవంతుని ప్రార్థించారు. బాధిత కుటుం బాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని భరోసాను ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మండపేట, అనపర్తి ఎమ్మెల్యే లు వేగుళ్ళ జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఆర్డీఓ దేవరకొండ అఖిల,జిల్లా అగ్నిమాపక విపత్తుల స్పందన శాఖ అధికారి సారథి, డీఎస్పీ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి డిజిటల్ ఎయిర్ పోర్ట్ ప్రారంభం



దేశంలోనే పూర్తి స్థాయి తొలి డిజిటల్ ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వచ్చింది. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రధాని మోదీ ప్రారంభించారు. రూ. 19,650 కోట్ల భారీ వ్యయంతో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం కింద ఈ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేశారు. ఒక టెర్మినల్లో ఏటా 20 మిలియన్ల మంది ప్రయాణికులకు సేవలు అందించగల సామర్థ్యం దీని సొంతం. దీనిని జహా హదీద్ ఆర్కిటెక్ట్స్ సంస్థ డిజైన్ చేసింది.

# పక్కాగా టీటీడీపీ ప్లాన్...




హైదరాబాద్, ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం పార్టీకి ఘనమైన చరిత్ర ఉంది. పార్టీ ఏర్పాటు చేసిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చింది. ఎన్నో సంక్షోభాలను దాటుకొని ప్రధాన పార్టీగా నాలుగు దశాబ్దాల పాటు తన ఉనికి చాటుకుంటూ వస్తోంది. కానీ తెలంగాణలో ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. కనీసం ఆ పార్టీ విభాగానికి తెలంగాణ నుంచి అధ్యక్షుడు లేకపోవడం గమనార్హం. చివరిగా కాసాని జ్ఞానేశ్వర్ 2023 ఎన్నికల వరకు తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా ఉండేవారు. కానీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయడానికి నిరాకరించడంతో ఆయన తన అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అది మొదలు ఎంతవరకు అధ్యక్ష పదవి భర్తీ చేయలేదు. ఇది నిజంగా తెలుగుదేశం పార్టీకి పెద్ద లోటు తెలంగాణలో.. తాజాగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. సెటిలర్స్ ఎక్కువగా ఉన్న ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తప్పకుండా పోటీ చేయాలని తెలంగాణ నేతలు కోరారు. కానీ పార్టీ అధినేత చంద్రబాబు నో చెప్పారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి చాలా చరిత్ర ఉంది. బలమైన ఓటు బ్యాంకు దాని సొంతం. కానీ కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు తర్వాత తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో దెబ్బ తగులుతూ వస్తోంది. 2014 వరకు గణనీయమైన పాత్ర పోషించిన తెలుగుదేశం పార్టీ ఊపిరిని తీయడం ప్రారంభించారు కెసిఆర్. తెలుగుదేశం పార్టీని దెబ్బ కొట్టి.. తన టిఆర్ఎస్ను బలోపేతం చేసి.. రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఓడిపోయారు. అయినా సరే తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు టిడిపి నాయకత్వం ఇష్టపడడం లేదు. దానికి కారణాలు కూడా తెలియడం లేదు. తాజాగా జూబ్లీహిల్స్ (ఉప ఎన్నికలు నేపథ్యంలో తెలంగాణ టిడిపి నేతలు చంద్రబాబును కలిశారు. పోటీ చేద్దామన్న ప్రతిపాదన పెట్టారు. అయితే బిజెపితో పొత్తు ఉన్న నేపథ్యంలో.. ఆ పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్న తరుణంలో.. తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ వద్దని చంద్రబాబు వారిని వారించారు. అయితే ఈ విషయంలో తెలంగాణ టిడిపి నేతలు సైలెంట్ అయ్యారు. అలా అయితే తెలంగాణ టిడిపి అధ్యక్ష పదవిని భర్తీ చేయాలని వారు అధినేతను కోరారు. కానీ చంద్రబాబు మాత్రం ముందుగా పార్టీ బలోపేతం చేయండి.. తరువాత చూద్దాం.. బలమైన నేతను అధ్యక్షుడిగా నియమిద్దాం అంటూ వారిని సముదాయించారు. అసలు చంద్రబాబు మధ్యలో ఏముందో తెలియక తెలంగాణ టిడిపి నేతలు అయోమయానికి గురయ్యారు. ఏం చేయాలో తెలియక సమావేశం నుంచి నిష్క్రమించారు. 1983 నుంచి 2014 వరకు తెలంగాణలో ప్రధాన పార్టీగా తెలుగుదేశం ఉండేది. అయితే రాష్ట్ర విభజన తో ఏపీకి మాత్రమే పరిమితం అయింది. అయితే 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం నామమాత్రంగానే తెలంగాణలో పోటీ చేసింది. కెసిఆర్ తో ఉన్న అవగాహనతో అటు తరువాత పూర్తిగా వైసిపి తన రాజకీయ కార్యకలాపాలను ముగించింది. పోనీ వైసీపీ మాదిరిగా తెలంగాణ రాజకీయాలకు టిడిపి దూరంగా జరగలేదు. అలాగని క్రియాశీలకం కావడం లేదు. ఈ పరిస్థితిని చూసి తెలంగాణ టిడిపి నేతలు ఆందోళనకు గురవుతున్నారు. లక్ష 70 వేలకు పైగా సభ్యత్వాలు చేశారు. అయినా సరే నాయకత్వం నుంచి సరైన దిశా నిర్దేశం రాకపోవడంతో ఆందోళనలో ఉన్నారు తెలుగుదేశం పార్టీ శ్రేణులు. అయితే చంద్రబాబు మదిలో ఏముందో తెలియక వారు సతమతమవుతున్నారు.

# కూటమిలో చీలక... జగన్ లాజిక్ ఇదేనా

విజయవాడ,,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
ఏపీలో కూటమి విచ్ఛిన్నం అవుతుందా? మూడు పార్టీల మధ్య చీలిక రానుందా? జగన్ ఇదే అభిప్రాయంతో ఉన్నారా? పార్టీ శ్రేణులకు ఇదే చెప్పారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. మూడు పార్టీల మధ్య పొత్తు ఉంటే వైసీపీకి కష్టం. పొత్తు విచ్ఛిన్నం అయితే కూటమికి ఇబ్బంది కరం. అయితే ఏపీలో కూటమి విడిపోతుందని జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులతో అన్నట్టు వార్తలు వచ్చాయి. ఇటీవల జరిగిన పరిణామాలను ఉదహరిస్తూ.. త్వరలో కూటమి విచ్ఛిన్నం కావడం ఖాయమని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ వార్తలో ఎంత నిజం ఉందో తెలియదు కానీ.. ఇటీవల జరిగిన పరిణామాలు మాత్రం కూటమికి చేటు తెచ్చేలా ఉన్నాయి. ప్రధానంగా జగన్మోహన్ రెడ్డి మాత్రం అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలు, తరువాతి చిరంజీవి చేసిన కామెంట్స్, పవన్ కళ్యాణ్ ఇంటికి చంద్రబాబు వెళ్లడం వంటి వాటితో పొత్తు పెటాకులు అవుతుందని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఏకకాలంలో ఈ ఘటనలు జరగడం, దానినే జగన్మోహన్ రెడ్డి గుర్తుకు తెస్తూ పొత్తు విచ్ఛిన్నం అవుతుందని చెప్పడం వెనుక బలమైన వ్యూహం ఉన్నట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా తెర వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి ప్లాన్ వేసినట్లు అర్థమవుతుంది. ముఖ్యంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు సొంత కుటుంబ సభ్యుల నుంచి ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యేలా ప్లాన్ చేసినట్లు స్పష్టమవుతోంది. మెగాస్టార్ చిరంజీవిమృదుస్వభావి. రాజకీయాల్లోకి వచ్చి చేతులు కాల్చుకున్నారు. నాకు ఈ రాజకీయాలు వద్దు అంటూ సినిమాలు చేసుకుంటున్నారు. అదే సమయంలో నందమూరి బాలకృష్ణ రాజకీయాల్లో ఉన్నారు. సినీ పరిశ్రమ లోను కొనసాగుతున్నారు. చిరంజీవితో పోల్చుకుంటే బాలకృష్ణకు దూకుడు ఎక్కువ. అదే సమయంలో రాజకీయాల్లో ఉన్న పదవులు, పైరవీలు కోసం ఆశించే మనిషి కాదు. పార్టీ పట్ల అంకిత భావం ఉంది. అయితే అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తనకు అనుకూలంగా మార్చుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. చాలా రకాల నెగిటివ్ ప్రచారం చేసింది. అయితే ఎప్పుడైతే చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లారో.. అప్పటినుంచి కొత్త ప్రచారం అందుకుంది. బాలకృష్ణ చేసిన డ్యామేజ్ ను కంట్రోల్ చేసేందుకు పవన్ కళ్యాణ్ ను చంద్రబాబు కలిసారని కొత్త భాష్యం చెబుతోంది. అయితే చిన్న చిన్న పొరపాట్లు అన్నవి సహజం. అవి చంద్రబాబు తో పాటు పవన్ కళ్యాణ్ కు తెలుసు. ఇప్పటికే వారు ఒక ప్రత్యేక వ్యూహంతో పని చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రానివ్వనని పవన్ కళ్యాణ్ చెబుతూ వచ్చారు. అటువంటిది చంద్రబాబుతో పాటు పవన్ కుటుంబ సభ్యుల ద్వారా.. పొత్తు విచ్ఛిన్నానికి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తే పవన్ కళ్యాణ్ ఊరుకుంటారా? ఈ ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని.. ఒకవేళ పొత్తు విచ్ఛిన్నం అయితే.. ఆ మరుక్షణం జరిగే పరిణామాలు అటు చంద్రబాబుకు తెలుసు. ఇటు పవన్ కళ్యాణ్ కు తెలుసు.

# రా.. రమ్మంటున్న కెనడా



న్యూఢిల్లీ, ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజా హెచ్?1బీ వీసా నియమాలు ప్రపంచ టెక్ రంగాన్ని కదిలించాయి. దీని ప్రభావం ముఖ్యంగా భారతీయ ఐటీ నిపుణులు, విద్యార్థులపై పడుతోంది. మరోవైపు, కెనడా ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకుని, నైపుణ్యవంతులను ఆకర్షించేందుకు కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 2.0 పాలనలో భాగంగా సెప్టెంబర్ 21న అమలులోకి తెచ్చిన కొత్త ఉత్తర్వుల ప్రకారం, హెచ్?1బీ వీసాకు మొదటి సారి అప్లై చేసేవారు లక్ష డాలర్లు చెల్లించాలి. ఇది యజమానులు, ఉద్యోగులపై ఆర్థిక ఒత్తిడిని పెంచుతుంది, ముఖ్యంగా చిన్న కంపెనీలు, స్టార్టప్‌లకు ఇది భారమవుతుంది. ఈ నిర్ణయం వల్ల భారత్ నుంచి అమెరికా వెళ్లాలనుకునే విద్యార్థులు, టెక్ ఎక్స్‌పర్ట్‌లు ఆందోళనకు గురవుతున్నారు. గతంలోనే ట్రంప్ టర్మ్‌లో ఇలాంటి ఆంక్షలు ఉద్యోగ అవకాశాలను తగ్గించాయి, ఇప్పుడు ఈ ఫీజు పెంపు మరింత కష్టాలను తెచ్చిపెట్టవచ్చు. దీంతో అమెరికా టెక్ ఇండస్ట్రీలో నైపుణ్య లోటు ఏర్పడే అవకాశం ఉంది. అయితే ఇది దేశీయ ఉద్యోగాలను రక్షించాలన్న ట్రంప్ లక్ష్యాన్ని సాధించవచ్చు. ట్రంప్ ప్రకటన తర్వాత కొద్ది రోజుల్లోనే కెనడా ప్రధాని మార్క్ కార్నీ హెచ్?1బీ హోల్డర్ల కోసం ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇది అమెరికాలోని టెక్ వర్కర్లను కెనడాకు ఆహ్వానించడమే కాకుండా, వారికి సులభమైన వర్క్ పర్మిట్లు, ఎక్స్‌ప్రెస్ ఎంట్రీ ఆప్షన్లు అందించడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంచుతుంది. కార్నీ, గతంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గవర్నర్‌గా పనిచేసిన ఆర్థికవేత్త. ఈ మార్పులను అమెరికా ఫీజు హైక్‌కు ప్రతిస్పందనగా చూస్తున్నారు. ఇది కెనడా టెక్ హబ్‌లను బలోపేతం చేస్తుంది, ముఖ్యంగా టొరంటో, వాంకూవర్ వంటి నగరాల్లో ఇన్నోవేషన్‌ను ప్రోత్సహిస్తుంది. ట్రంప్ మొదటి టర్మ్‌లో కెనడా వీసా విజయాలుట్రంప్ మొదటి అధ్యక్ష పదవీకాలంలో ఇలాంటి ఆంక్షలు విధించినప్పుడు, కెనడా 48 గంటల్లోనే 10 వేల మందికి వర్క్ పర్మిట్లు జారీ చేసింది. ఇది టెక్ రంగంలోని అనేకమందిని ఆకర్షించింది. ఇప్పుడు మళ్లీ అదే రకమైన అవకాశం వస్తుందని ఐటీ ఎక్స్‌పర్ట్‌లు ఆశిస్తున్నారు. ఈ గత అనుభవాలు కెనడా ఇమ్మిగ్రేషన్ సిస్టమ్ యొక్క సమర్థతను చూపిస్తాయి, ఇది ఎక్స్‌ప్రెస్ ఎంట్రీ, టీఈఎం?సంబంధిత డ్రాలు ద్వారా నైపుణ్యవంతులను వేగంగా స్వాగతిస్తుంది. ట్రంప్ నిర్ణయాలు అమెరికా టాలెంట్ పూల్‌ను తగ్గిస్తుండగా, కెనడా దానిని తనకు మళ్లించుకుంటోంది. కెనడాలో స్థిరపడినవారు తర్వాత అమెరికాకు బదిలీ అవుతున్నారు, ఎందుకంటే కెనడా నుంచి యుఎస్ వీసాలు సాధారణంగా సులభంగా లభిస్తాయి. ఇది డ్యూయల్?కంట్రీ స్ట్రాటజీగా మారుతోంది, ముఖ్యంగా ఎన్ఏఎఫ్‌టీఏ లాంటి ఒప్పందాలు (ఇప్పుడు యూఎస్ఎంసీఏ) ద్వారా ఇంట్రా?కంపెనీ ట్రాన్స్‌ఫర్లు సాధ్యమవుతాయి. ట్రంప్ ఆంక్షలు కెనడాను మధ్యవర్తిగా మారుస్తున్నాయి. దీర్ఘకాలికంగా అమెరికా టెక్ ఇండస్ట్రీకి నష్టం కలిగించవచ్చు. భారతీయ నిపుణులు ఈ మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా రిస్క్‌లను తగ్గించుకోవచ్చు, కెనడా ఆర్థిక వ్యవస్థ కూడా లాభపడుతుంది. ఆదిత్యకుమార్ సోమ వంటి నిపుణుల సూచనలు సోషల్ మీడియాలో ఐటీ ప్రొఫెషనల్స్ కెనడా ఆప్షన్లపై దృష్టి పెట్టమని సూచిస్తున్నారు. కెనడాలో ఉంటున్న ఆదిత్యకుమార్ సోమ, ఇన్నోవేటర్ రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా, ఇమ్మిగ్రేషన్ కన్సల్టెంట్లతో లైవ్ సెషన్లు ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. ఇలాంటి సలహాలు ఆందోళనలో ఉన్నవారికి మార్గదర్శనం అందిస్తాయి. సోషల్ ప్లాట్‌ఫామ్‌లు ఈ చర్చలను వేగవంతం చేస్తున్నాయి. మొత్తంగా ట్రంప్ పొమ్మంటే.. మార్క్ కార్నీ మాత్రం రెడ్ కార్పెట్ వేస్తామని ప్రకటించారు. దీంతో కెనడా ఎప్పుడైనా వీసాలు జారీ చేసే అవకాశం ఉంది. దీంతో అటువైపు ఓ కన్నేసి ఉంచాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఆసక్తికరం... బీహారీయం

పాట్నా, ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
ఈ సంవత్సరం జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు గత ఎన్నికల కంటే భిన్నంగా ఉండబోతున్నాయి. కొత్త పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. చిరాగ్ పాస్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) తిరిగి ఎన్డీఏ శిబిరంలోకి చేరడం, ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జాన్ సురాజ్ ఎన్నికల అరంగేట్రం చేయడం, అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని మజ్లీస్ ప్రభావం మొత్తం ఎన్నికల ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశంతో మరో అనిశ్చితి కనిపిస్తుంది. ఇక, ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నిక ఇది..! బీహార్‌లో సీట్ల పొత్తుపై అటు ఎన్డీఏ కూటమి , ఇటు ఇండి కూటమి కసరత్తును వేగవంతం చేశాయి. చెరి సగం సీట్లలో పోటీ చేయాలన్న ఆలోచనలో భారతీయ జనతా పార్టీ, జేడీయూ పార్టీలు ఉన్నాయి. కాంగ్రెస్‌కు ఆర్జేడీ 55 సీట్లను ఆఫర్ చేసింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యింది. సీట్ల పొత్తుపై ఎన్డీఏ, ఇండి కూటమి నేతలు చర్చలు ప్రారంభించారు. చెరి సగం సీట్లలో పోటీ చేయాలన్న ఆలోచనతో జేడీయూ, బీజేపీ ఉన్నట్టు తెలుస్తోంది. 205 సీట్లలో రెండు పార్టీలు పోటీ చేయాలని నిర్ణయించాయి. మిత్రపక్షాలకు 38 సీట్లు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. చిరాగ్ పాశ్వాన్ నేతృత్వం లోని ఒఎఖ తమకు 40 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. అయితే బీజేపీ నేతలు మాత్రం 25 సీట్లు ఆఫర్ చేశారు. అయితే 40 సీట్లు ఇవ్వకుంటే ప్రశాంత్ కిశోర్‌తో పొత్తుకు చిరాగ్‌పాశ్వాన్ రెడీ అవుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. చిరాగ్ పాశ్వాన్‌కు నచ్చచెప్పడానికి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆయనతో సమావేశమయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో ఐదు సీట్లలో పోటీ చేస్తే తాము అన్ని సీట్లలో గెలిచామని, దీని ఆధారంగా తమకు సీట్లు కేటాయించాలని చిరాగ పాశ్వాన్ పట్టుబడుతున్నారు. మాకు ఎలాంటి అసంతృప్తి లేదు. లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏతో కలిసి పోటీ చేస్తామని పార్టీ అధ్యక్షులు చిరాగ్ పాశ్వాన్ ఇప్పటికే ప్రకటించారు. సీట్ల పొత్తుపై సీనియర్ నేతలు చర్చలు జరుపుతున్నారు. చర్చల్లో చిరాగ్ పాశ్వాన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. 100 శాతం స్ట్రయిక్ రేటు ఉందని, యువ నాయకత్వం ఉంది. మహిళలకు ప్రాతినిధ్యం ఉంది. గౌరవప్రదమైన సంఖ్యలో సీట్లు కేటాయించాలని ఒఎఖ ఎంపీ శాంభవి చౌదరి అన్నారు. ఎన్డీఏ కూటమిలో జేడీయూ, బీజేపీ, హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్‌సమతా పార్టీలు ఉన్నాయి. హెచ్ఏఎంకు ఏడు, ఆర్ఎల్ఎంకు ఆరు సీట్లు ఇచ్చేందుకు బీజేపీ రెడీగా ఉంది.

ఇండి కూటమిలో కూడా సీట్ల పొత్తుపై చర్చలు కొనసాగుతున్నాయి. 150 సీట్లు కావాలని ఆర్జేడీ నేతలు పట్టుబడుతున్నారు. కాంగ్రెస్‌కు 55 సీట్లు ఇస్తామని ఆఫర్ చేస్తున్నారు. మిగతా సీట్లను మిత్రపక్షాలకు ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమవుతుంది. ఈ సమావేశం తరువాత పార్టీ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. ఎన్నికల వ్యూహకర్త, రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్ తాను కొత్తగా స్థాపించిన జాన్ సురాజ్ రాబోయే బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. పార్టీ అభ్యర్థుల జాబితాను అక్టోబర్ 9న ప్రకటిస్తామని కిషోర్ సోమవారం తెలిపారు. రాబోయే బీహార్ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు. అయితే, తాను పోటీ చేసే నియోజకవర్గం పేరును ఆయన వెల్లడించలేదు. ఎన్డీయే లేదా ఇండియా బ్లాక్‌కు ఓటు వేయని 28 శాతం ఓటర్ల జన్ సురాజ్ పార్టీకి వస్తాయని కిషోర్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2020 నాటి విజయాన్ని పునరావృతం చేయాలనే లక్ష్యంతో, రాబోయే బీహార్ ఎన్నికలకు సీమాంచల్ నుండి తన పార్టీ ప్రచారాన్ని ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రారంభించారు. కిషన్‌గంజ్, కతిహార్, అరారియా, పూర్ణియా అనే నాలుగు జిల్లాలను కలిగి ఉన్న సీమాంచల్ ప్రాంతంలో అడుగుపెడుతోంది. 2020 బీహార్ ఎన్నికల్లో, ఎఐఎంఐఎం నాలుగు సీమాంచల్ జిల్లాల్లోని 24 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి, వాటిలో ఐదు స్థానాల్లో విజయం సాధించింది. అయితే, 2022లో, మజ్లీస్ కి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ఖీఏఆకి ఫిరాయించారు. నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతలుగా బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. షెడ్యూలును ప్రకటించడంతో ఎన్నికల కోడ్ సోమవారం నుంచే అమల్లోకి వచ్చింది. బీహార్ ప్రస్తుత



అసెంబ్లీ గడువు నవంబరు 22వ తేదీతో ముగియనుంది. కులగణన, నిరుద్యోగం, వలసలు ప్రధానాంశాలుగా ఎన్నికలు జరగబోతున్నాయి. 243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీలో 121 స్థానాలకు నవంబర్ 6న ఎన్నికలు జరుగుతాయి. మిగిలిన 122 నియోజకవర్గాలకు నవంబర్ 11న ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుత అసెంబ్లీలో అధికార ఎన్డీఏకు 138 మంది సభ్యులు ఉండగా, ప్రతిపక్ష కూటమికి 103 మంది సభ్యులు ఉన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పదే పదే ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నిక ఇది.

---

## హడావుడి, అలజడి సృష్టించడానికే జగన్ కుట్రలు:

### జగన్ విశాఖ పర్యటన పూర్తిగా స్వార్థ రాజకీయం కోసమే: చీఫ్ విప్ జీవీ


వైసీపీ విమర్శలపై చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ధ్వజంవిశాఖపట్నంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఒకేఒక్క ఉద్దేశంతోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి అక్కడికి పర్యటనను ప్లాన్ చేశారని ధ్వజమెత్తారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రజల సమస్యల కంటే రాజకీయ హడావుడి సృష్టించడమే ఈ పర్యటన అసలు ఉద్దేశమని ఆయన విమర్శించారు. బుధవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో వైద్య కళాశాలలపై జగన్, వైకాపా విమర్శలు, రాద్ధాంతంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానం, ప్రైవేటీకరణ మధ్య తేడా కూడా తెలియక అబద్ధప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. వైద్య విద్యలో నాణ్యత పెంచి, మరింత సౌకర్యాలను ప్రజలకు అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తీసుకొస్తున్న పీపీపీ విధానాన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం బాధ్యతారాహిత్యమని ఆయన అన్నారు. పీపీపీ విధానంలో ఏర్పాటు కానున్న కళాశాలల్లో సీట్లు, ఫీజులు పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయని, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ అంశమూ ఉండదన్నారు. అయినప్పటికీ జగన్ రెడ్డి ఈ నిజాలు తెలిసీ కావాలనే వైద్య కళాశాలలపై అబద్ధప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా విశాఖకు తేవలేదని గుర్తుచేసిన ఆయన, అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోని విశాఖపై ఇప్పుడు చూపిస్తున్న హఠాత్తు ఆసక్తి రాజకీయ స్వార్థమేనని అన్నారు. విశాఖను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న తీరు ఓర్చుకోలేక జగన్ రెడ్డి చిచ్చు రేపాలనే కుట్రలు చేస్తున్నారని మండి పడ్డారు. అదీగాక వచ్చే నెలలో ప్రభుత్వం విశాఖపట్నంలో అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు నిర్వహించబోతోందన్న జీవీ ఆ సందర్భంలో నగరాన్ని ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టిలో నిలపాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని దెబ్బతీయడానికి జగన్ రెడ్డి ఇలాంటి అలజడి పర్యటనలు చేపడుతున్నారని విమర్శించారు. ప్రజల అభివృద్ధి, రాష్ట్ర ప్రగతిపై కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా జగన్ చేస్తున్న ఈ రాజకీయ నాటకాల్ని ప్రజలు ఇక ఎట్టి పరిస్థితుల్లే నమ్మే అవకాశం లేదన్నారు. రోజురోజుకీ అడ్రెస్ కోల్పోతున్న వైఎస్సార్‌సీపీ గ్రాఫ్‌ను పెంచుకోవడం, క్యాడర్‌ను కాపాడుకోవడానికే జగన్ యాత్రల డ్రామాలు చేస్తున్నార న్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని సరైన సమయంలో సరైన కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయంగా కనిపిస్తోందన్నారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు.

===========================

## జగన్ పర్యటన వేళ.. ఫ్లెక్సీల కలకలం

### జగన్ వ్యతిరేకంగా వ్యాఖ్యలు


నర్సీపట్నం ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
ఉమ్మడి విశాఖ జిల్లాలో గురువారం వైసీపీ అధినేత జగన్ పర్యటన నేపథ్యంలో అయనకు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు ప్రత్యక్షమయ్యాయి. నర్సీపట్నం మెడికల్ కాలేజీ భవనాలను జగన్ సందర్శించడానికి రానున్న సమయంలో నర్సీపట్నంలో ఫ్లెక్సీలు కలకలం రేపుతున్నాయి. వైసీపీ నెవర్ ఏగేయిన్. మాస్క్ ఇవ్వలేక హత్యలు చేసేవాళ్లు.. మెడికల్ కాలే?జీల గురించి మాట్లాడటమా? ప్రజలు.. తస్మాత్ జాగ్రత్త' అని ఫ్లెక్సీలో రాసి ఉంది. కరోనా సమయంలో మాస్కులు అడుగుతూ నిరసన తెలిపిన డాక్టర్ సుధాకర్ ఫోటోను అందులో ముద్రించారు.



## లగ్జరీ కార్లతో ఈడీ రైడ్స్...

### 200 కార్లు ఉన్నట్టు అంచనా

ముంబై, ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
అకస్మాత్తుగా మలయాళం ఫిలిం ఇండస్ట్రీ ప్రముఖులపై ఈడీ ఆదిలాకారులు సోదాలు నిర్వహించడం మొదలు పెట్టారు. ముందుగా మలయాళం సూపర్ స్టార్ మమ్మూటీకి సంబంధించి చెన్నై లో ఒక ఆఫీస్ ఉంది. అక్కడ ఈడీ అధికారులు బుధవారం రోజున సోదాలు నిర్వహిస్తున్నారు. అంతే కాదు మమ్మూటీతో పాటు అతని తనయుడు దుల్కర్ సల్మాన్ పై కూడా ఐటీ సోదాలు నిర్వహిస్తున్నారు. రీసెంట్ గానే ఈయన నిర్మాతగా 'లోక' అనే చిత్రం తో భారీ ఇండస్ట్రీ హిట్ ని అందుకున్నాడు. అతి తక్కువ బడ్జెట్ లో తీసిన ఈ చిత్రం, ఫుల్ రన్ లో 300 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టి సంచలనం సృష్టించింది. ఈ విషయం స్వయంగా దుల్కర్ సల్మాన్ నిర్మాణ సంస్థ ప్రకటించడం తో టాక్సులు సరిగా కట్టారా లేదా అని సోదాలు చేయడానికి వచ్చినట్టు చెప్తున్నారు. అంతే కాదు దుల్కర్ సల్మాన్ , పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి హీరోలపై లగ్జరీ కార్లను స్మగ్లింగ్ చేస్తున్నారు అంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ సమాచారం ఈడీ అధికారులకు అందడంతో ఆ కోణంలో కూడా సోదారు నిర్వహించారు. ఇలా 'ఆపరేషన్ సుకుమార్' ప్రేతో దేశం లోని ప్రముఖుల ఇళ్లపై సోదాలు నిర్వహిస్తూ సంచలనం సృష్టిస్తున్నారు ఈడీ అధికారులు. మొత్తం 17 ప్రాంతాల్లో ఏకకాలం లో సోదాలు జరుగుతున్నాయి. సోదాలు నిర్వహించిన తర్వాత విచారణలో ఏమి తెలిసాయి అనే దానిపై ఇంకా ఎలాంటి సమాచారం రాలేదు. త్వరలోనే ఈడీ అధికారులు మన టాలీవుడ్ లో కూడా సోదాలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఆపరేషన్ నమ్‌ఖోర్ పేరుతో కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ గతంలో దాదాపు 150?200 లగ్జరీ కార్లను గుర్తించింది. ఆ దాడుల సమయంలో దుల్కర్ సల్మాన్, అమిత్ చక్కలక్కల్ వాహనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తర్వాత దుల్కర్ సల్మాన్ తన కార్లను విడుదల చేయాలని కోరుతూ కేరళ హైకోర్టును ఆశ్రయించారు. వాహనాల అక్రమ రవాణాకేసును



కొన్నాళ్లుగా సీరియస్‌గా తీసుకున్న ఈడీ.. భూటాన్ నుంచి దేశంలోకి ప్రీ ఓన్డ్ లగ్జరీ వాహనాలను విదేశీ మారక లావాదేవీలతో కొనుగోలు చేస్తున్నారని కనిపెట్టింది. దాంతో ఫెమా కూడా ఎంటరైంది. దక్షిణాదిలో ప్రేక్షకాదరణ పొందిన స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ లగ్జరీ కారు అక్రమ రవాణా కేసులో చిక్కుకోవడం సినీ పరిశ్రమలో తీవ్ర కలకలం రేపుతోంది. కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాల్లో దుల్కర్ సల్మాన్ 2004 మోడల్ ల్యాండ్ రోవర్ డిఫెండర్ ఎస్‌యూవీ కూడా ఉంది. ఒక్క కేరళ రాష్ట్రంలోనే అక్రమంగా దిగుమతి చేసుకున్న 150 నుంచి 200దాకా లగ్జరీ కార్లు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. కేవలం పన్ను ఎగవేత అంశమే కాదు.. దీని వెనుక మనీలాండరింగ్ కూడా జరిగిందని కస్టమ్స్ అనుమానిస్తోంది. స్వాధీనం చేసుకున్న వాహనాల పత్రాలను కస్టమ్స్ అధికారులు పరిశీలిస్తున్నారు. దుల్కర్ సల్మాన్‌తో సహా వాహన యజమానులందరికీ సమన్లు జారీ చేసి, వారి స్టేట్మెంట్లు నమోదు చేయబోతున్నారు దర్యాప్తు అధికారులు. ఈ ఏడాది ప్రారంభం లో దిల్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్, యూవీ క్రియేషన్స్, గీత ఆర్ట్స్ వంటి సంస్థలపై ఐటీ సోదాలు నిర్వహించారు. అవినీతి చేసినట్టు ఎలాంటి ఆధారాలు లేకపోవడం తో ఐటీ అధికారులు వీళ్లకు క్లీన్ చిట్ ఇచ్చారు. ఇప్పుడు ఇంకా ఎవరిని టార్గెట్ చేయబోతున్నారో చూడాలి.
==============

## రిజర్వేషన్ల హామీ నెరవేర్చడానికే తంటాలు ?

హైదరాబాద్,,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ గురువారం జారీ అయింది. ఉదయం పదిన్నర గంటల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. మధ్యాహ్నం హైకోర్టులో రిజర్వేషన్ల జీవోపై విచారణ ముగిసింది. సాధారణంగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తరవాత కోర్టులు జోక్యం చేసుకోవు. అందుకే ప్రక్రియ ఎన్నికల వరకూ జరుగుతుందని నమ్ముతున్నారు. కానీ న్యాయపరిశీలనలో రిజర్వేషన్ల జీవో నిలబడలేకపోతే మొదటికే మోసం వస్తుంది. ఎన్నికల ప్రక్రియ కూడా చెల్లకుండా పోతుంది. ఎందుకంటే ఆ రిజర్వేషన్ల జీవో ఆధారంగానే ఎన్నికల జీవో ఇచ్చారు. ఆ జీవో చెల్లనప్పుడు ఎన్నికల ప్రక్రియ కూడా చెల్లదు. అందుకే రాజకీయ పార్టీలు ఇప్పటికీ స్థానిక ఎన్నికల ప్రక్రియను నమ్మలేకపోతున్నాయి. నామినేషన్ల గడువు ప్రారంభమైన వెంటనే .. తమ పార్టీ నేతలతో నామినేషన్లు వేయించాలని అధికార కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఇది ఓ రకంగా రాజకీయంగా ఒత్తిడి పెంచే వ్యూహమే. రిజర్వేషన్ల జీవోపై స్టే ఇస్తే.. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకునే అధికారం కోర్టులకు లేదని వాదించే ఓ ఆప్షన్ అధికార కాంగ్రెస్ పార్టీ వద్ద ఉంటుంది. కానీ కాంగ్రెస్ నేతలకూ ఈ ఎన్నికల చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. నామినేషన్లు వేసి ఖర్చులు పెట్టుకున్న తర్వాత అవి చెల్లకుండా పోతే నష్టపోతారు. ఇతర పార్టీలు ఈ ఎన్నికలను సీరియస్ గా తీసుకుంటున్న పరిస్థితులు కనిపించడం లేదు. రిజర్వేషన్ల జీవో ఇవ్వడానికి ప్రాతిపదిక అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు. ఆ బిల్లులను గవర్నర్ అధికారింగా ఆమోదించలేదు. అలాంటప్పుడు జీవో ఎలా ఇవ్వగలన్న ప్రశ్న వస్తోంది. గతంలో ఇలాంటి జీవోలు వచ్చినప్పుడు న్యాయపరిశీలనలో నిలబడలేదు. ఆ జీవో బేస్ గా చేసుకుని నిర్వహించిన ఎన్నికలు కూడా చెల్లలేదు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఇదే విషయాన్ని బహిరంగంగానే చెప్పారు. తొందరపడి డబ్బులు ఖర్చు పెట్టుకోవద్దని..ఈ జీవో ఆధారంగా జరిగే ఎన్నికలు చెల్లవని ఆయన తేల్చేశారు.

# కలిసికట్టుగా కేటీఆర్, హరీష్

హైదరాబాద్, ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫి కేషన్ జారీచేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో రాజకీయం వేడిక్కింది. జూబ్లీ హిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నికలో సిట్టింగ్ సీటును గెలుపొందడం బీఆర్ఎస్ పార్టీకి కీలకంగా మార దంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు రంగంలోకి దిగారు. గతంలో ఉప ఎన్నికలు, జీహెచ్ఎంసీ వంటి ఎన్నికల్లో ఎవరికి వారుగా బాధ్యత నిర్వర్తించిన కేటీఆర్, హరీశ్‌రావు ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కలిసి కట్టుగా వ్యూహరచన చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తిరిగి పుంజుకోవడంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు కీలకంగా మారనుంద ని భావిస్తున్న నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావు ఈ ఎన్నికపై ప్రత్యేకంగా దృష్టి సారించారుఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ సమన్వయంతో ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పార్టీ వ్యవహారాలను చక్కబెడుతూ, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తు న్నారు. సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా చేజిక్కించుకునేందుకు వ్యూహాలకు పదును పెడుతున్నారు. జూబ్లీహిల్స్‌లో మళ్లీ గులాబీ జెండాను ఎగురవేసేందుకు పకడ్బందీగా ప్లాన్ చేస్తున్నారు. అయితే అధి కారం కోల్పోయాక పార్టీలో చోటు చేసుకున్న పరిణామాలు, క్యాడర్‌లో నెలకొన్న నైరాశ్యాన్ని పటా పంచలు చేసేందుకు వారు కలిసి ముందడుగు వేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బాధ్యతను సమష్టిగా పంచుకోవడం ద్వారా అటు కార్యకర్తలకు, ఇటు ప్రజలకు స్పష్టమైన సంకేతాలిచ్చేలా కేటీఆర్, హరీశ్‌రావు ప్లాన్ చేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయా క బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పెద్దగా ప్రజాక్షేత్రంలోకి రాలేదు. అయినప్పటికీ ఒకవైపు కేటీఆర్, మరోవైపు హరీష్‌రావు పార్టీ వ్యవహారాలను, క్యాడర్‌ను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతు న్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మరోసారి బీఆర్ఎస్ బలాన్ని చూపించాల్సిన నేపథ్యంలో కేటీఆర్, హరీష్‌రావు కలిసి కట్టుగా వ్యూహ రచన చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో స్పష్టమైన విజయం సాధించడంపై దృష్టి సారించారు. ఇప్పటివరకు వేర్వేరుగా పలు ఉప ఎన్నికలను నిర్వహించిన అనుభవం కేటీఆర్, హరీష్‌రావులకు ఉంది. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఎంతో ప్రతిష్టాత్మకం కావడంతో బీఆర్ఎస్‌ను గెలిపించే బాధ్యతను ఇరువురు



భుజాలకెత్తు కున్నారు. బీఆర్ఎస్‌లో ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీష్‌రావు గతంలో ఇంచార్జిగా ఉండి ముందుకు నడిపించిన హుజురాబాద్, దుబ్బాక వంటి ఉప ఎన్నికల్లో పరాజయం పాలైనప్పటికీ, నారాయణఖేడ్, పాలేరు ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా చేశారు. అర్బన్ ఓటర్లను అత్యంత ప్రభావితం చేసిన కేటీఆర్, గతంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించేందుకు కృషి చేశారు. దీంతోపాటు నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లోనూ కేటీఆరే బాధ్యత వహించి, అక్కడ పార్టీ గెలవడంలో కీలక పాత్ర పోషించారు. గతంలో ఉప ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సమర్థవంతంగా విజయ తీరాలకు చేర్చిన అనుభవం ఉన్న కేటీఆర్, హరీష్‌రావు మొదటిసారి ఒక ఉప ఎన్నికలకు కలిసి బాధ్యత వహిస్తున్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వం మారిన కొద్దీ కాలానికే కంటోన్మెంట్‌లో ఉప ఎన్నిక రావడంతో అక్కడ అధికార కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. అక్కడ కాంగ్రెస్ గెలవడానికి అన్ని విధాలా అనుకూలించింది. కానీ ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావొస్తుంది. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ప్రచారం చేస్తున్నది. ఈ రెండేళ్లు కాంగ్రెస్ పాలనకు రెఫరెండంగా చూపించడం ద్వారా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను గెలవడంపై బీఆర్ఎస్ ప్రత్యేకంగా దృష్టి సారించింది. వాస్తవానికి 2014లో టీడీపీ నుంచి గెలుపొందిన మాగంటి గోపీనాథ్ ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచారు. అయితే ఇప్పటికే రెండుసార్లు జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని కైవసం చేసుకున్న బీఆర్ఎస్ ఈ ఉప ఎన్నికల్లో కూడా గెలిచి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసుకోవాలని యోచిస్తుంది. దీంతోపాటు ఉప ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఎదుర్కోవడంతోపాటు బీఆర్ఎస్ తిరిగి పుంజుకున్నదని రాష్ట్రవ్యాప్తంగా గట్టి సంకేతాలు పంపాలని చూస్తుందిజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందడాన్ని కేవలం ఒక నియోజకవర్గానికి మాత్రమే పరిమితం చేయకూడదని బీఆర్ఎస్ భావిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను బహిర్గతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ఇక్కడ గెలిచేందుకు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పట్టు బిగించడానికి, బూత్ నుండి డివిజన్ స్థాయి వరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక నాయకులను ఇన్‌చార్జ్‌లుగా నియమించిందిఈ విజయంతో క్యాడర్‌లో మనోధైర్యం నింపడంతోపాటు ప్రజల్లో విశ్వాసం కల్పించాలని యోచిస్తున్నది. తద్వారా త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలు, భవిష్యత్‌లో జరిగే అన్ని ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ గెలుపొందడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నది. అయితే అధికారం కోల్పోగానే బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి ఫిరాయించారు. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికల్లో గెలుపొందడం బీఆర్ఎస్‌కు ఎంతో అనివార్యంగా మారింది. జూబ్లీహిల్స్ చేజారిపోతే అంతర్గతంగా చీలికలు రావడంతోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు ఫిరాయించేందుకు ఆస్కారం ఉంటుందని భావిస్తున్నారు. దీంతోపాటు ఇటీవలి కాలంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌రావులపై తీవ్రంగా ఆరోపణలు చేసి పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఈ పరిణామంతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో కొంత గందరగోళం నెలకొన్నది. పార్టీపై క్యాడర్‌లో ఉన్న విశ్వాసం సన్నగిల్లేందుకు అవకాశం కల్పించినట్టు అయింది. అయినప్పటికీ పార్టీ అధిష్ఠానం మాజీ మంత్రి హరీష్‌రావు పక్షానే నిలబడింది. పార్టీ కంటే ఎవరూ ముఖ్యం కాదనే సంకేతం ఇచ్చేందుకు కేసీఆర్ కూతురును సైతం పార్టీ నుంచి బహిష్కరించారు. దీంతో బీఆర్ఎస్ క్యాడర్‌కు స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు.

## భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హౌస్ అరెస్ట్

హైదరాబాద్ ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
ఆర్టీసీ టికెట్ ధరల పెంపుకు నిరసనగా బస్సు భవన్ కార్యక్రమంలో పాల్గొనాల్సిన నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటి వద్ద భారీగా పోలీసుల మోహరించారు. కేటీఆర్ ను పోలీసులు హౌస్ అరెస్టు చేసారుర.

=============================

## బస్సు, లారీ ఢీ? ప్రయాణికులకు గాయాలు

జగ్గయ్యపేట ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
జగ్గయ్యపేట జాతీయ రహదారి పై గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళు న్న బస్సును లారీ ఢీకొంది. ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో ఆసుపత్రుకి తరలించారు.

## పైసా పుట్టటలేదా...

హైదరాబాద్, ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
ఏ రోటి కాడ ఆ పాట.. ఆ సామెతను ఇప్పుడు రాజకీయ నాయకులు నిజం చేసి చూపిస్తున్నారు. సోషల్ మీడియా బలంగా ఉన్నప్పటికీ.. మీడియా అత్యంత అప్డేట్ గా ఉన్నప్పటికీ రాజకీయ నాయకులు నాలుక మడత పెడుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్నచోట ఒక విధంగా.. అనుకూలంగా లేని చోట మరొక విధంగా మాట్లాడుతున్నారు. ఈ జాబితాలో ఎమ్మెల్యే మల్లారెడ్డి ముందు వరుసలో ఉంటారు. ఎందుకంటే ఆయన రాజకీయ ప్రస్థానం టిడిపి నుంచి మొదలైంది. టిడిపిలో ఆయన పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన తర్వాత.. రాజకీయ ప్రయోజనాల కోసం భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఆ తర్వాత ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకొని గెలిచారు. మంత్రి కూడా అయ్యారుతన మాట తీరు వల్ల ఆయన సోషల్ మీడియా స్టార్ అయిపోయారు. స్థిరాస్తి వ్యాపారి, విద్యా వ్యాపారి కావడంతో సహజంగానే ఆయనకు మీడియాలో పాపులారిటీ ఉంటుంది. సోషల్ మీడియాలో కూడా మల్లారెడ్డి నిత్యం కనిపిస్తూ ఉంటారు. అందువల్ల ఆయన ఏం మాట్లాడినా సరే మీడియా విశేషమైన ప్రాచుర్యం కల్పిస్తుంది. సోషల్ మీడియా కూడా విపరీతమైన పబ్లిసిటీ కల్పిస్తుంది. అందువల్లే మల్లారెడ్డి తనకు తాను గొప్ప వ్యక్తిగా చెప్పుకుంటారు. పాలమ్మి, పూలమ్మి, కష్టపడి పైకొచ్చిన వ్యక్తిగా అభివర్ణించుకుంటారు. ఏదైనా దర్యాప్తు సంస్థలు తన మీదికి వస్తే మాత్రం సెంటిమెంట్ కార్డు ముందు పెడతారు.ఇటీవల మల్లారెడ్డి ఏపీలో పర్యటించారు. తిరుమల వెంకన్న స్వామి సేవలో తరించారు. ఆ సమయంలో అక్కడ విలేకరులతో ఆయన మాట్లాడారు. ఏపీ ముఖ్యమంత్రి గురించి గొప్పగా చెప్పారు. తెలంగాణలో ఐటీ అభివృద్ధికి చంద్రబాబు బాటలు వేశారని చెప్పుకున్నారు. మల్లారెడ్డి నోటి నుంచి ఆ మాటలు రావడంతో గులాబీ శ్రేణులు ఒక్కసారిగా ఆశ్చర్యపోయాయి. ఆ తర్వాత తెలంగాణకు వచ్చిన ఆయన ఒక్కసారిగా తన మాటను మార్చారు. రేవంత్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణలో రూపాయి కూడా పుడుతలేదని తన ఆవేదనని వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయిందని.. ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని.. యువత గుండెలో కేటీఆర్ ఉన్నారని.. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారని పేర్కొన్నారు. అసలే మల్లారెడ్డి.. ఆపై రాజకీయాల గురించి సంచలన వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో.. ఆయన మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం మీడియాలో, సోషల్ మీడియాలో సంచలనం కలిగిస్తోంది. మల్లారెడ్డి కోరుకున్నది కూడా ఇదే కాబట్టి.. విపరీతమైన ప్రచారం లభిస్తోంది.మల్లారెడ్డి అలా అన్నాడని కాదు కానీ.. తెలంగాణలో నిజంగానే రియల్ ఎస్టేట్ రంగం పడిపోయింది. కేసీఆర్ హయాంలో ఏ మూలన అయినా 30 నుంచి 40 లక్షలు ఉన్నా ఎకరం ఇప్పుడు 20 లక్షలు అన్నా ఎవరూ కొనడం లేదు. అసలు క్రయవిక్రయాలు పడిపోయాయి. దీంతో నిర్మాణ రంగం, దానికి అనుబంధ రంగాల్లో పైసా పుట్టని పరిస్థితి నెలకొంది. రేవంత్ సర్కార్ వచ్చాక చాలా రంగాలకు డబ్బుల కొరత వెంటాడుతోంది. మార్కెట్లోనూ డబ్బుల చెలామణీ బాగా తగ్గింది. తెలంగాణలో ప్రస్తుత పరిస్థితి చూస్తే మల్లారెడ్డి అన్నట్టుగా 'తెలంగాణలో రూపాయి పుడతలేదు..' అని మల్లారెడ్డి చెప్పింది నిజం..

## ఉప్పల్ మియపూర్ వర్క్ షాప్స్ అమ్మకానికి పెట్టారు

### బస్ స్టాండ్‌లు కూదవబెట్టి 1500 కోట్లు తెచ్చారు :మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్ ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ టికెట్ ధరల పెంపుకు నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ 'చలో బస్ భవన్' కు పిలుపునిస్తే మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులను ఎక్కడిక్కడ హౌస్ అరెస్టులు చేయడం అత్యంత దుర్మార్గమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఇది అప్రజాస్వామికం, కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి ఇది నిదర్శనం. నాయకులను, కార్యకర్తల్ని ఎందుకు అరెస్టులు చేస్తున్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటే ఇదేనా? వెంటనే అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 20 నెలల్లో 5 సార్లు బస్ ఛార్జీలు పెంచారు. భార్యకు ఫ్రీ అని భర్తకు టికెట్ డబుల్ చేశారు. విద్యార్థులకు డబుల్ చేశారు. ఇప్పటికే జీవో 53, 54 లతో కొత్త వాహనాలపై లైఫ్ ట్యాక్స్ పెంచి ప్రజలపై భారం వేసిండు. పేద, మధ్య తరగతి ప్రజలను దొంగ దెబ్బ కొట్టిండు రేవంత్ రెడ్డని అన్నారు.
వాహన లైఫ్ టైం టాక్సులు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ద్వారా ప్రజల రక్తం పీల్చుతున్నడు రేవంత్ రెడ్డి. మెట్రో రైలును ఆగం చేసిండు. కాంగ్రెస్ పాలనలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా లేదా? ఇది ఇందిరమ్మ రాజ్యమా? ఎమర్జెన్సీ పాలనా? ఇది ప్రజా పాలనా లేక ప్రజా పీడననా? రేవంత్ రెడ్డి ఏం చేసినా ఎవ్వరూ అడగొద్దు అన్నట్లు ఉంది. ప్రజాస్వామ్య పాలన అని రాక్షస పాలన సాగిస్తున్నడు. మాటల్లో రాజ్యాంగ రక్షణ, చేతల్లో రాజ్యాంగ భక్షణ? టికెట్ ధరల పెంపు పై బస్సులో ప్రయాణించి ఆర్టిసి ఎండిని కలిసి వినతిపత్రం ఇచ్చే అవకాశం ప్రజా ప్రతినిధులకు లేదా? తెలంగాణలో హక్కులను కాలరాస్తున్న రేవంత్ రెడ్డి దుష్ట పాలన రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని అన్నారు.
ప్రశ్నిస్తే కేసులు, గొంతెత్తితే దాడులు, ప్రజా ప్రతినిధుల హౌజ్ అరెస్టులు, మీడియా పై కఠిన ఆంక్షలు. ఇదేమి రాజ్యం రేవంత్ రెడ్డి..? ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశావు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నావు. మీ అణచివేతలకు, మీ నిర్బంధాలకు, మీ దాడులకు బిఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదు. ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటం.

# కాంగ్రెస్ ఫార్ములా వర్కౌటౌవుతుందా

హైదరాబాద్, ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇక్కడ త్రిముఖ పోరు ఉన్నప్పటికీ.. ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉండనుంది. బీఆర్ఎస్ మాగంటి సునీతను అభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీకి దిగే అవకాశం ఉంది. మజ్లిస్ కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వనుండటంతో.. ముస్లిం-యాదవ్ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు కలిసివచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దశల్లో జరగనుండగా.. అదే సమయంలో జూబ్లీహిల్స్ బైపోల్ కూడా జరగనుంది. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా.. నవంబర్ 14న కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించి, విజేతను నిర్ణయిస్తారు.కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ రంగంలోకి దిగడం ఖాయం కావడంతో.. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో త్రిముఖ పోరు ఉండే అవకాశం ఉంది. కానీ ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉండనుంది. బీఆర్ఎస్ ఇప్పటికే తమ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను ప్రకటించింది. అనారోగ్యంతో మరణించిన మాగంటి గోపీనాథ్ భార్యకే టికెట్ ఇవ్వడంతో సానుభూతి తమకు కలిసి వస్తుందని బీఆర్ఎస్ అంచనా వేస్తోంది. బస్తీల్లో మాగంటికి ఉన్న పట్టు తమకు కలిసొస్తుందని భావిస్తోంది.మరోవైపు అధికార కాంగ్రెస్ మాత్రం తమ అభ్యర్థిని ప్రకటించలేదు. కానీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్‌గా ఉన్న నవీన్ యాదవ్‌కు ఆ పార్టీ టికెట్ దాదాపుగా ఖాయమైందనే ప్రచారం జరుగుతోంది. తాను పోటీలో లేనని బొంతు రామ్మోహన్ చెప్పడంతో.. నవీన్ యాదవ్‌కు లైన్ క్లియర్ అయ్యిందనే భావన వ్యక్తమవుతోంది. మరోవైపు మజ్లిస్ పార్టీ సైతం జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేయకుండా.. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తుందని సమాచారం.



జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో ముస్లింలు పెద్ద సంఖ్యలో ఉన్నారు కాబట్టి.. మజ్లిస్ మద్దతునివ్వడం కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చే అవకాశం ఉంది.సాధారణంగా ఎవరైనా ఎమ్మెల్యే లేదా ఎంపీ మరణిస్తే.. ఆ కుటుంబానికి చెందిన వ్యక్తి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అనే సంప్రదాయం గతంలో ఉండేది. కానీ కేసీఆర్ హయాంలో పరిస్థితి మారింది. అధికార పార్టీ ఉపఎన్నికల్లో గెలవడం అనే కొత్త ట్రెండ్ మొదలైంది. గతంలో జరిగిన పాలేరు ఉపఎన్నికలో గులాబీ పార్టీ గెలవగా.. ఇటీవల జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిచింది.ఈ సెంటిమెంట్‌తోపాటు మరో ఫ్యాక్టర్ కూడా కాంగ్రెస్‌కు కలిసొచ్చే అవకాశం ఉంది. బిహార్‌లో ఆర్జేడీకి బలమైన ఓజ ఓటు బ్యాంక్ ఉంది. లాలుప్రసాద్ యాదవ్ సొంత సామాజికవర్గమైన యాదవులతోపాటు ముస్లింలు కూడా గంపగుత్తగా ఆర్జేడీకి ఓటేస్తుంటారు. ఈ ఓటు బ్యాంకు కారణంగా చాలా కాలంపాటు లాలు ఫ్యామిలీ బిహార్ రాజకీయాల్లో చక్రం తిప్పింది. అయితే మరోవైపు ఇతర ఓటు బ్యాంక్ కన్సాలిడేట్ కావడం, ముఖ్యంగా హిందూ ఓటు బ్యాంక్ ఎన్డీయే కూటమి వైపు మళ్లడంతో బిహార్లో ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమికి గెలుపు కష్టంగా మారుతోంది. కానీ 30 శాతానికిపైగా బలమైన ఓటు బ్యాంకు మాత్రం ఇప్పటికీ ఆర్జేడీకి వైపు బలంగా ఉంటోంది.నవీన్ యాదవ్‌కు టికెట్ దక్కితే.. ఇదే స్ట్రాటజీని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని చెప్పొచ్చు. నవీన్ యాదవ్ 2014లో మజ్లిస్ తరఫున పోటీ చేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రెండో స్థానంలో నిలిచారు. ఆ ఎన్నికల్లో 42 వేల ఓట్లు సాధించిన ఆయన కాంగ్రెస్ అభ్యర్థిని మూడో స్థానానికి నెట్టారు. ముస్లింలు, యాదవుల ఓట్లు కన్సాలిడేట్ అవ్వడంతో ఆయన మాగంటికి గట్టి పోటీని ఇవ్వగలిగారు. 2018లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఆయనకు 18 వేలకుపైగా ఓట్లు పడ్డాయి. ఈ ప్రాంతంలో నవీన్ యాదవ్‌కు ఉన్న పట్టు ఏంటో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.ఉపఎన్నిక విషయానికి వస్తే.. అధికార పక్షం అండదండలు, ముస్లిం-యాదవ ఓటు బ్యాంక్ మద్దతు ఉండటం లాంటి అంశాలు నవీన్ యాదవ్‌కు కలిసొచ్చే అవకాశం ఉంది. బీసీ అభ్యర్థికి టికెట్ ఇస్తే.. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్న బీసీ ఓటర్లను తమ వైపు మొగ్గుతారని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. నవీన్ యాదవ్ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు దగ్గరి బంధువు. తలసాని సోదరుడి కుమార్తెనే నవీన్ యాదవ్‌కు ఇచ్చి వివాహం చేశారు. దీంతో తలసాని బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి సహకరిస్తారా లేదా అల్లుడి కోసం సైలెంట్‌గా ఉంటారా అనేది కూడా కీలకం కానుంది.ఓజ ఫ్యాక్టర్ వల్ల జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు ఉన్నాయనేది విశ్లేషకుల అంచనా. నియోజకవర్గంలో మాగంటి కుటుంబం పట్ల సానుభూతి బలంగా ఉండటం, ప్రభుత్వం పట్ల ప్రజల్లో అసంతృప్తి తీవ్రంగా ఉంటే మాత్రం గులాబీ పార్టీ తన స్థానాన్ని నిలబెట్టుకోవచ్చు.

# సర్కారుకు డిపాజిట్ కిక్కు

అదిలాబాద్, ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
మద్యం దుకాణాలకు నూతన లైసెన్స్ ల కోసం ఆశవాహులు ముందు చూపుతో వ్యవహరిస్తున్నారు. దుకాణాలను దక్కించుకునేందుకు సిండికేట్ గా మారి దరఖాస్తులు సమర్పిస్తున్నారు. లక్కీ డ్రా లో పాల్గొనాలంటే రూ 3 లక్ష లు డిడి చెల్లించాలి. డ్రాలో షాప్ దక్కకపోతే ఆ నగదు గోవింద. ఇంత డబ్బు ఒక్కరే కట్టిలేక షాపు దక్కకపోతే ఆర్థికంగా నష్ట పోతామని భావిస్తున్న కొందరు గ్రూపులుగా ఏర్పడి టెండర్లు వేస్తున్నారు.లాటరీలో వైన్ షాప్ ఒకటి తగిలితే చాలు పరపతి పెంచుకోవచ్చని భావిస్తున్నారు. ఆ అవకాశం దక్కించుకోవడానికి రాజకీయ నాయకుల నుంచి దిగువ స్థాయి దళారుల వరకు ప్రస్తుతం ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. యువకులు, మహిళలు, నేతలు, కాంట్రాక్టర్లు అనే తేడా లేకుండా మద్యం షాప్ టెండర్ల కోసం క్యూ కడుతున్నారు. జిల్లా కేంద్రంలో అధికారులు మద్యం దుకాణాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. దీనిపై విజ యక్రాంతి కథ నం.. జిల్లా వ్యాప్తంగా వైన్ షాప్ టెండర్ల ను దక్కించుకోవడానికి వ్యాపారులు సిండి కేట్లుగా మారి దరఖాస్తులు చేస్తున్నారు. గతంలో మాదిరిగానే, రాష్ట్ర ప్రభుత్వం కొత్త వైన్ షాప్ టెండర్ల నోటిఫికేషన్ ను విడుదల చేయడంతో, అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి.వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు మరి కొంతమంది టెండర్లు దక్కించు కునేందుకు ఉవ్విళ్లూరు తున్నారు. కొందరు జాతకాల ఆధారంగా దరఖాస్తులు చేస్తున్నారు. పేరు, నక్షత్రం బట్టి ఉన్నవారిలో ఎవరి జాతకం బలంగా ఉందో వారి పేరిట అర్జీ చేస్తున్నవారు.జాతకం బాగుందనిపిస్తే ఆధార్కార్డు, బ్యాంకు పుస్తకాలు తీసు కుని పెట్టుబడి పెట్టకపోయినా ఆ పేరుతో దరఖాస్తు చేయడానికి కొందరు సిద్ధమయ్యారు. లీడర్ల నుంచి దిగువ స్థాయి దళారుల వరకు ప్రస్తుతం ఎత్తుకు పైఎ త్తులు వేస్తున్నారు. సాఫ్ట్వేర్ రంగంలోని ఎంప్లాయిస్ సైతం దుకాణాల కోసం పోటీపడుతున్నారు. దరఖాస్తులకు పరిమితి లేకపోవడంతో ఒక్కొక్కరు పదుల సంఖ్యలో టెండర్లకు అప్లికేషన్లు దాఖలు చేస్తున్నారు. ఏదేని ఒకటైనా తగలక పోతుందా, అనే



ఆలోచనతో పోటీపడు తున్నారు. జిల్లాలో ప్రెజెంట్ మద్యం దుకాణాలపైనే చర్చోప చర్చలు సాగుతున్నా యి. మద్యం దుకాణాల లైసెన్స్ ల కోసం లక్కి డ్రా రూ 3లక్షల పెద్ద మొత్తంలో ఉండడంతో వ్యాపారులు ముందస్తు వ్యూహం తో సిండికేట్గా ఏర్పడి దర ఖాస్తులు సమర్పిస్తున్నారు. ఇక ఒక్కో గ్రూపు లో 5 నుంచి 20 మంది వరకు ఉం టున్నారు. రూ. 3 లక్షలు జమ చేసి ఒక్కరి పేరుపై టెండర్ దాఖలు చేస్తున్నారు. పోతే రూ.3 లక్షలు, లక్కు కుదిరితే మాత్రం పంట పండినట్లేనని ఆశావహులు భావిస్తున్నారు. ఇక మరి కొందరు ఒక్క వైనాపుకే పరిమితం కాకుండా పలు షాపులకు దరఖాస్తులు చేస్తున్నారు. ఒక చోట కాకపోతే మరో చోట కలిసి వస్తుందనే వ్యూహంతో ముందుకు సాగుతున్నారు.మద్యం దుకాణాల టెండర్లకు గతంతో పోలిస్తే ఈసారి దరఖాస్తులు భారీగా పెరిగే అవకాశం ఉంది. కొత్త పాలసీతో పాటు, రిజర్వేషన్లు అనుకూలంగా రావ డంతో ఆయా వర్గాల వారు దరఖా స్తులు చేసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. జిల్లాలోని 88 మద్యం దుకాణాలకు సెప్టెంబర్ 26 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తు న్నారు. దరఖాస్తులకు ఈనెల 18తేదీ వరకు అవకాశం ఉంది. గడువు సమీపి స్తుండటంతో దరఖాస్తులు ఊపందు కోను న్నాయి. ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చే అవకాశాలున్నాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మద్యం దుకాణాల టెండర్ ఎలా గైనా దక్కించుకోవాలని చాలా మంది వ్యాపారులు భావిస్తున్నారు. కొందరితో కలిసి సిండికేట్గా ఏర్పడుతున్నారు. ఎ

## తెలంగాణలో డిజిటల్ హైవేలు

హైదరాబాద్, ,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
తెలంగాణలో రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్రానుంది. ఢిల్లీ-గురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వేలో విజయవంతమైన ఈ టెక్నాలజీని నేషనల్ హై వే ఆథారటీ ఆఫ్ ఇండియా రాష్ట్రంలోనూ అమలు చేయనుంది. ఇది ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి, ప్రమాదాల నివారణకు కీలకం కానుంది.తెలంగాణలో రోడ్డు భద్రతను పెంపొందించే లక్ష్యంతో నూతనంగా నిర్మించబోయే పలు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అందుబాటులోకి రానుంది. ఢిల్లీ-గురుగ్రామ్‌లను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేపై ఈ అధునాతన టెక్నాలజీ విజయవంతం కావడంతో రాష్ట్రంలోనూ దీన్ని అమలు చేసేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సన్నాహాలు చేస్తోంది. ఈ అత్యాధునిక వ్యవస్థ ముఖ్యంగా జాతీయ రహదారుల పర్యవేక్షణ, ప్రమాదాల తక్షణ గుర్తింపునకు కీలకంగా మారనుంది. ఈ రహదారులను డిజిటల్ హైవేలుగా పిలుస్తారు. వీటిని రాష్ట్ర కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించి, పోలీసు, రవాణా శాఖలతో పూర్తి సమన్వయంతో పర్యవేక్షించనున్నారు.హైదరాబాద్-విజయవాడ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉండగా.. దీన్ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు నేషనల్ హై వే ఆథారటీ ఆఫ్ ఇండియాసన్నాహాలు చేస్తోంది. కన్సల్టెన్సీ డీపీఆర్ సమర్పించడంతో త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నారు. ఈ విస్తరణ పూర్తయిన తర్వాత ఇక్కడ ఐటూ అందుబాటులోకి వస్తుంది.ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం, దక్షిణభాగం మొత్తం ౦ఎ టెక్నాలజీ పర్యవేక్షణలో ఉండనుంది. ఇప్పటికే ఉత్తరభాగానికి టెండర్లు పిలవగా.. నాలుగు నుంచి ఆరు వరుసలుగా మార్చేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయి.ఔఊ-44 పరిధిలోని నాగ్‌పూర్-హైదరాబాద్-బెంగళూరు మార్గంతో పాటు ఖమ్మం-దేవరపల్లి రహదారిలోనూ ఈ టెక్నాలజీని అమలు చేయడానికి నేషనల్ హై వే ఆథారటీ ఆఫ్ ఇండియా సిద్ధమవుతోంది.నేషనల్ హై వే ఆథారటీ ఆఫ్ ఇండియా, మోర్త్ వర్గాలు భవిష్యత్తులో మంజూరు చేసే అన్ని కొత్త జాతీయ రహదారుల్లో ఇదే సాంకేతికతను ఉపయోగిస్తామని స్పష్టం చేశాయి.ఏటీఎంఎస్ వ్యవస్థలో భాగంగా డిజిటల్ హైవేలపై 360 డిగ్రీల కోణంలో పనిచేసే అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. కృత్రిమ మేధ సాయంతో ఈ కెమెరాలు నిరంతర నిఘా ఉంచుతాయి. సీటుబెల్ట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, పరిమితికి మించి వేగం వంటి ప్రతి ట్రాఫిక్ ఉల్లంఘన వివరాలు ఏఐ ద్వారా తక్షణమే రికార్డు అవుతాయి. ఈ సమాచారం కమాండ్ కంట్రోల్ కేంద్రానికి చేరగానే నిబంధనలు ఉల్లంఘించిన వారికి వెంటనే జరిమానా విధిస్తారు.ఇవే కాక, ట్రాఫిక్ పర్యవేక్షణ, వాహన వేగం ట్రాకింగ్‌తో పాటు, రోడ్ల పక్కన ఏర్పాటు చేసే సందేశ సైన్‌బోర్డుల ద్వారా ప్రమాద వివరాలు, పొగమంచు, జంతువుల సంచారం వంటి అత్యవసర సమాచారాన్ని కూడా కృత్రిమ మేధ ఎప్పటికప్పుడు అందిస్తుంది. ఈ సమగ్ర వ్యవస్థ ద్వారా జాతీయ రహదారులపై సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

# వ్యూహాత్మకంగా మజ్లీస్ పార్టీ

హైదరాబాద్,,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు సమాయత్తమవుతున్నాయి. అయితే హైదరాబాద్ లో పట్టున్న ఎంఐఎం పార్టీ మాత్రం ఇంత వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అసలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం పోటీ చేస్తుందా? లేదా? అన్నది కూడా అనుమానంగానే ఉంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎంఐఎం కీలక భూమిక పోషించనుంది. నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. గతంలోనూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోటీ చేసింది. మిగిలిన పార్టీల కంటే అత్యధిక ఓట్లను ఎంఐఎం అభ్యర్థి సాధించింది. గతంలోనూ ఎంఐఎం తరుపున నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి అత్యధిక ఓట్లను సాధించారు. గెలవకపోయినా అత్యధిక ఓట్లను సాధించారు. గత ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ నియోజకవర్గం నుంచి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కాంగ్రెస్ నుంచి పోటీ చేశారు. ఆయన మాగంటి గోపీనాధ్ చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే ఈసారి మాత్రం అజారుద్దీన్ పేరు కాంగ్రెస్ పార్టీలో వినిపించడం లేదు. కేవలం మూడు పేర్లను మాత్రమే అధినాయకత్వానికి పంపింది. అందులో నవీన్ యాదవ్ పేరు మొదట ఉంది. గతంలో నవీన్ యాదవ్ ఎంఐఎం పార్టీలో ఉన్నారు. శ్రీశైలం యాదవ్ కుమారుడైన నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ బస్తీలో మంచి పట్టు ఉండటం కూడా కలసి వస్తుందని భావిస్తుంది. అయితే ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉండటంతో ఎంఐఎం తన పార్టీ అభ్యర్థిని నిలబెడుతుందా? లేక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు పలుకుతుందా? అన్నది మాత్రం తెలియాల్సి ఉంది.. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీతో ఎంఐఎం మిత్రుడిగా వ్యవహరిస్తుంది. గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చినప్పటి నాటి నుంచి ఎంఐఎం వైఖరి మారింది. అప్పటి వరకూ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కు మద్దతుగా ఉన్న ఎంఐఎం తర్వాత కాంగ్రెస్ కు అనధికార మిత్రపక్షంగా తయారైంది. దీంతో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించే అవకాశాలను కొట్టిపారేయలేం. తాము పోటీలో నిలబడితే అది బీజేపీకి ప్లస్ గా మారుతుందని కూడా ఎంఐఎం భయపడే అవకాశముంది. అందుకే ఈ ఎన్నికలకు ఎంఐఎం దూరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరోక్షంగానో.. ప్రత్యక్షంగానో కాంగ్రెస్ పార్టీకి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో మద్దతు పలికే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. త్వరలోనే దీనిపై స్పష్టత రానుంది.

# నవీన్ యాదవ్ కే టిక్కెట్

హైదరాబాద్,,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :



జూబ్లిహిల్స్ ఉపఎన్నికకు అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మొదటి నుంచి నవీన్ యాదవ్ ను అభ్యర్థిగా ప్రొజెక్ట్ చేస్తూ వచ్చారు. హైకమాండ్ అంగీకరించింది. జూబ్లిహిల్స్ లో చిన్న శ్రీశైలం యాదవ్ పేరు తెలియని వారు ఉండరు. సినీ ఇండస్ట్రీ మొత్తం ఆయనంటే భయంతో కూడిన గౌరవం ఇస్తుంది. అయితే ఆ గౌరవం భయం వచ్చిందని అంటారు. ఆయనకు అక్కడ రౌడీగా పేరు ఉంది. అలాంటి ఇమేజ్ ఉన్న ఆయన కుమారుడే నవీన్ యాదవ్. బస్తీల్లో పట్టు ఉన్న కుటుంబం. ముస్లిం వర్గాల్లోనూ వారికి పట్టు ఉంది. వారి ఇమేజ్ కారణంగా ప్రధాన పార్టీలు టిక్కెట్ ఇచ్చేవి కావని చెబుతారు. కానీ ఓవైసీ మాత్రం ఆ కుటుంబాన్ని ప్రోత్సహించారు. మజ్లిస్ తరఫున నవీన్ యాదవ్ ఓ సారి పోటీ చేశారు. 2014లో మజ్లిస్ తరఫున పోటీ చేసి .. 9వేల ఓట్ల తేడాతో టీడీపీ అభ్యర్థి గోపీనాథ్ చేతిలో ఓడిపోయారు. 2019లో బీఆర్ఎస్ తో అవగాహన కారణంగా టిక్కెట్ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేశారు. 2023లోనూ అదే అవగాహన కొనసాగడంతో కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఇప్పుడు రేవంత్ ఆయన కుటుంబం మాస్ పవర్ పై నమ్మకంతో వారికే టిక్కెట్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అజహర్ కు టిక్కెట్ ఇచ్చినా నవీన్ యాదవ్ కు ఇంచార్జ్ పోస్టు ఇచ్చారు. ఉపఎన్నిక రావడంతో అవకాశం దక్కింది. ఉపఎన్నికల్లో పోటీ కోసం చాలా మంది కాంగ్రెస్ నేతలు ప్రయత్నించారు. అజహరుద్దీన్ కూడా గట్టిగా ప్రయత్నించారు . కానీ ఆయనకు ఎమ్మెల్సీ టిక్కెట్ ఆఫర్ చేసి రేసు నుంచి తప్పించారు. అంజన్ కుమార్ యాదవ్ కూడా. ..నియోజకవర్గంలో హడావుడి చేశారు. దానం నాగేందర్ కూడా.. ఖైరతాబాద్ నియోజకవర్గానికి రాజీనామా చేసి. .. జూబ్లిహిల్స్ నుంచి పోటీ చేయడానికి ఆసక్తి చూపించారు.

# ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థుల ఖరారు పై సమావేశం

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి**



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 9:
రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో అభ్యర్థుల ఎంపికపై మండల అధ్యక్షులతో గురువారం టీపీసీసీ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మల్కాపూర్ లోని వెంకటేశ్వర గార్డెన్స్ లో పార్టీ మండల అధ్యక్షులతో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థులు నామినేషన్ వేసేలా చూడాలని తెలిపారు. అభ్యర్థుల గెలుపుకు పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని జడ్పిటిసి,ఎంపీటీసీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకునేలా దిశా నిర్దేశం చేశారు. అంతిమంగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి సంగారెడ్డి బ్లాక్ ప్రెసిడెంట్ రఘుగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, ఆయా మండలాధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# గీతం విద్యార్థుల దుస్తుల వితరణ

సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9:
దుస్తులను విరాళంగా ఇవ్వడం ద్వారా ఈ దీపావళిని అర్థవంతంగా మారుద్దామని హైదరాబాదు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఇచ్చిన పిలుపుమేరకు పలువురు విద్యార్థుల తమ వితరణ శీలతను చాటారు. వస్త్రనోవా, చరైవేతి విద్యార్థి క్లబ్ ల సహకారంతో, ఈ కార్యక్రమాన్ని అక్టోబరు 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించారు. తమ దుస్తులను %-% చొక్కాలు, జాకెట్లు, వస్త్రాలను విద్యార్థులు తీసుకొచ్చి నిర్వాహకులకు అందజేశారు. ఇలా సేకరించిన దుస్తులను హైదరాబాదులోని హైదర్షాకోట్లలో ఉన్న గూంజ్ అనే స్వచ్ఛంద సంస్థకు గీతం విద్యార్థులు అందజేయనున్నారు. ఇది ఒకరకంగా వనరుల పునర్వినియోగం ద్వారా నిరుపేద వర్గాలకు మద్దతు ఇచ్చేందుకు తోడ్పడుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. చరైవేతి అధ్యక్షురాలు తనీషా, ఉపాధ్యక్షుడు విశాల్ భరద్వాజ్, ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంతో పాటు, తమ తోటి విద్యార్థులను సహకరించేలా ప్రేరేపించడంలో చురుకైన పాత్ర పోషించారు.

# సాంకేతిక శిక్షణతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి: కలెక్టర్ ప్రావీణ్య

**– హత్నూర్ ఏ టి సి సెంటర్ ను తనిఖీ చేసిన కలెక్టర్**

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :



సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన హత్నూర పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు . ఏటిసి సెంటర్లో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు ,అన్న వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు, శిక్షణా సౌకర్యాలు , సెంటర్లో ఉన్న అవసరాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఏ ఏ కోర్సులలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు విద్యార్థులకు అందుతున్న అధునాతన శిక్షణ పై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీ లో అందిస్తున్న అధునాతన శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని శిక్షణలో మంచి నైపుణ్యం సాధించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఏటీసీ సెంటర్ లో ఉన్న మౌలిక సదుపాయాలు అవసరాల పై సమగ్రంగా సమీక్షించారు. రానున్న రోజుల్లో అడ్వాన్స్ టెక్నాలజీ రంగంలోనే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ,ఏటీసీలో శిక్షణ పొందిన వారికి భవిష్యత్తు లో మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ అన్నారు .ఈ సందర్భనలో ఏటీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు

సూర్యాపేట, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 9:సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ప్రముఖ వ్యాపారవేత్త, యమ ప్రభాకర్ తెలిపారు .గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని బాలభవన్ లో ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ క్లాత్ సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్లాస్టిక్ సముద్రాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయ న్నారు. తద్వారా సముద్ర జీవులకు హాని కల్గిస్తున్నాయన్నారు. తాబేళ్లు, సీల్స్, పక్షులు, జంతువులు ప్లాస్టిక్ వ్యర్థాలలో చిక్కుకుని గాయాలు, మరణానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక దేశాలు ప్లాస్టిక్ సంచులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నిషేధించాయన్నారు .ప్రపంచ వ్యాప్తంగా 9 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలను మాత్రమే రీసైకలింగ్ చేస్తున్నారన్నారు. చాలా వరకు ప్లాస్టిక్‌ను పూడ్చి పెట్టడం, కాల్చి వేయడం చేయాలన్నారు. ప్రతి ఏటా దాదాపు 8 మిలియన టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలోకి చేరుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ప్లాస్టిక్ సంచి సగటున 12 నిమిషాలు ఉపయోగించబడుతు ందన్నారు. కానీ కుళ్లిపోవడానికి 1000 సంవత్సరాలు పడుతుందన్నారు. ప్రపం చ వ్యాప్తంగా ప్రతి



నిమిషానికి 1 మిలియన ప్లాస్టిక్ బాటిళ్లు కొనుగోలవుతున్నాయన్నారు. 2050 నాటికి సముద్రంలో ప్లాస్టిక్ బరువు అన్ని చేపల బరువును మించి పోతుందన్నారు. బాధ్యత గల పౌరులు ఒక సారి ఉపయోగించే ప్లాస్టిక్‌లను తిరస్కరించాలని తెలిపారు. పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం ద్వారా ప్లాస్టిక్ వినియోగం పూర్తి గా తగ్గిపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ పెళ్లిలకు, పుట్టినరోజు వేడుకలకు వచ్చిన వారికి చేతి సంచులను ఇవ్వడం వలన ఈ తరాన్ని, వచ్చే తరాన్ని కాపాడుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, బండి రాధాకృష్ణ రెడ్డి, వీరు నాయుడు, అరుంధతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నా

# పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి

## నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు

భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9 (భారత శక్తి ):
భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలో ఆకాంక్షిత జిల్లాలో అభివృద్ధి సూచికలపై వైద్య, విద్య, మహిళా మరియు శిశు సంక్షేమం, డి.ఆర్.డి.ఏ, పశు సంవర్ధక శాఖల అంశాలపై సమగ్ర సమీక్ష జరిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశంలో పాల్గొని వివిధ రంగాల్లో జరుగుతున్న కార్యక్రమాల పురోగతిని వివరించారు.
ప్రభరి అధికారి పౌసమి బసు మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి పద్ధతులు అవలంబించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. అలాగే వైద్య, విద్యా రంగాల్లో గుణాత్మక మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.
ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, ఆ దిశగా అధికారులు కార్యాచరణ కొనసాగించాలని నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, ఆదిశగా కార్యాచరణ కొనసాగించాలని జిల్లా అధికారులకు
సూచించారు. ప్రతి శాఖ నిరంతరం పర్యవేక్షణ, సమగ్ర సమన్వయంతో అభి వృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు రావాలి. ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం



సాధించాలి.వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నందుకు అభినందించారు.
యాస్పిరేషన్ అంశాలల్లో రాష్ట్ర గవర్నర్ నుండి అవార్డు తీసుకోవడం పట్ల అభినందించారు.
ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, మహిళా సిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సీపీఓ బాబూరావు, డిఆర్డీఓ బాలకృష్ణ, డీఈఓ రాజేందర్, పశు వైద్య శాఖ ఏడీ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి..!

వై ఎస్ ఆర్ కడప, అక్టోబర్ 9(భారత శక్తి) :
లిజిల్లా లో దీర్ఘకాలికంగా రెవెన్యూ డివిజన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారు.
ఇందులో భాగంగా కలెక్టరేట్ లోని సభాభవన్ లో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ను నిర్వహించారు.
ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జేసీ అదితి సింగ్ తో కలసి ప్రజాపిర్యాదులను పునఃపరిశీలన చేశారు.
రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోంది. ప్రభుత్వం అందించే సేవలో రెవెన్యూ సేవలు ప్రధానమైనవి ఇందు లో భాగంగా దీర్ఘకాలికంగా పరిష్కారం కాని భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించారు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఇందుకు ఆర్ డి ఓ లు వారి పరిధి లో గల మండలాల వారీ గా అధికారులు, రికార్డులతో సహా హాజరు అయ్యారు.
ప్రజా ఫిర్యాదులలో రెవెన్యూ, భూ సమస్యలు,కోర్టు వ్యవహారాలు,కుటుంబ భాగ పరిష్కారాలు తదితర అంశాలకు సంబంధించిన అందిన అర్జీలపై ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి పలు సూచనలు, సలహాలు అందించారు.
వీటితో పాటుగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వారికి ఈ జిల్లా కు సంబంధించి అందిన పిర్యాదులను మరియు రెండు సార్లు కన్నా ఎక్కువ సార్లు ఫిర్యాదు చేసిన వారి పిర్యాదుల పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ ప్రతి అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడుతూ రెవెన్యూ కు సంబంధించి గ్రామస్థాయి రికార్డులు తో సరిచూసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు.
ప్రజా ఫిర్యాదుల పెండెన్సీ నమోదు శాతం “0” స్థాయి లోకి వచ్చేలా



ఫిర్యాదులన్నింటినీ పునఃపరిశీలించి అర్జీ దారులకు సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తున్నారు.
దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం పరిధి లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతూ కుటుంబ తగాదాల నేపథ్యంలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అర్జీదారులకు తగు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు వారి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు ఎలాంటి కొరత లేకుండా సీటింగ్,భోజన సదుపాయాలను కల్పించడం జరిగింది.
వై ఎస్ ఆర్ కడప జిల్లా లో ప్రజా పిర్యాదుల పరిష్కారం నకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చేస్తున్న కృషి కి అర్జీదారులు సంతోషం వ్యక్తం చేశారు.
ఈ ప్రత్యేక ఫిర్యాదుల కార్యక్రమం లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,కడప,జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్,చిన్నయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, సర్వే ల్యాండ్స్ ఏడీ మురళీ కృష్ణ,అన్ని మండలాల తహశీల్దార్లు, ఆర్ఐ లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# తాడ్వాయి మండలంలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్- ఎటిసి ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 09: గురువారం జిల్లా తాడ్వాయి మండలంలో ఉన్నటువంటి అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్- ఎటిసి ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి ఎటిసిలో ఉన్నటువంటి అధునాతనమైన మిషన్స్ యొక్క పనితీరు గురించి తెలుసుకోవడం జరిగింది. తదనంతరం విద్యార్థులతో ట్రైనింగ్ ఎలా జరుగుతుందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అధునాతనమైన నైపుణ్యాలను ప్రతి ఒక్క విద్యార్థి అందిపుచ్చు కొని భవిష్యత్తులో అత్యున్నతమై12న స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో తాడ్వాయి ఐటిఐ/ఎటిసి ప్రిన్సిపల్(ఎఫ్ఎసి) జి కనకయ్య, ఎటిసి ఇన్చార్జి రమేష్, సిబ్బంది వెంకటరమణ, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ రేవంత్ ఫార్ములా ఇదే:ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి,భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 9 :
స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన సిద్ధంగా ఉండాలని సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే ను కలసి తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో పార్టీ పరంగా బలమైన అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవడంతో పాటు జెడ్పీలను సైతం కైవసం చేసుకోవాలని సూచించారు.స్థానిక సంస్థలు నిర్వహించడంలో ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ రేవంత్ ఫార్ములా ఇదే అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కంది మండల పార్టీ నేతలు ఉన్నారు.

# జిల్లాల్లోని నామినేషన్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 09: ఎంపీటీసీల, జడ్పిటిసిల ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో జిల్లాల్లోని నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. ఈ మేరకు ఆయన గురువారం తాడువాయి మండలంలోని మండల కార్యాలయంలో గల నామినేషన్ కేంద్రాలను వాటి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.. ఎన్ని ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి, ఎన్ని సెంటర్లు ఏర్పాటు చేసినారు ఏవిధంగా నామినేషన్ లు తీసుకుంటున్నారు అన్న విషయాలను ఎంపీడీవో ని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక రిటర్నింగ్ ఆఫీసర్ దగ్గరికి వెళ్లి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.. రోజువారీగా చేపట్టే కార్యక్రమాలను అర్వోలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్పిటిసి నామినేషన్ కేంద్రాన్ని సైతం పరిశీలించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండ నామినేషన్ వేసే వాళ్ళకి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసినహెల్ప్ డెస్క్ ను పరిశీలించారు ఎన్నికల ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మండల కేంద్రంలో గల ఏటీసీ సెంటర్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెంటర్లో ఉన్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వెళ్లే రోడ్డు సరిగా లేకపోవడంతో రోడ్డు మరమ్మత్తులు, రోడ్డు ఏర్పాటుకు ప్రపోజల్స్ పంపాలని ఎమ్మార్వో ని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎమ్మార్వో శ్వేతా, ఎంపీ ఓ సవిత, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు దుర్గాప్రసాద్, రామస్వామి రామస్వామి, నర్సింలు, మధు, ఆర్ ఐ హారిక, హనుమద్లు,రాజేశ్వర్, కల్పన,కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ

**నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, అక్టోబర్ 9(భారత శక్తి):
స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటి విడత జిల్లాలోని హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలో గల ఆరు మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. 6 జెడ్పిటిసి, 70 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించి రిటర్నింగ్ అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లకూ ఆస్కారం లేకుండా నిబంధనల ప్రకారం నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు ఈనెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందనీ, 12న నామినేషన్లు పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. మొదటి విడత ఎన్నికలకు ఈ నెల 23న పోలింగ్, నవంబర్ 11న కౌంటింగ్ జరగనున్నాయని, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# జీవ కోటికి సముద్ర జలమే జీవనాధారం

**(అక్టోబర్ 8వ తేదీ 2025 ఉదయం 7 గంటలకు పనామా సిటీ బీచ్ సందర్శన సందర్భంగా) రాసిన వ్యాసం)**

మానవుడు నివసించే భూగ్రహంపై 29 శాతం మాత్రమే భూమి ఉన్నది. 71 శాతం సముద్రము నీరు వుంది మిగిలినదంతా సముద్రపు నీటి ద్వారా ఆవరించబడి ఉంది. ఈ గ్రహంలో జీవులన్నీ ప్రత్యక్షంగా పరోక్షంగా సముద్రాలపై ఆధారపడి జీవిస్తున్నాయి. కడలిని కాపాడుకోవడం అందరి బాధ్యత. జీవరాశికి రక్షణ



ఆహార పంటలు పారిశ్రామిక అభివృద్ధికి అవసరమవు జలవన రులను సమకూర్చే సముద్రాలు చెత్తాచె దారంతో నిండి పోతున్నాయి .విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగించి కడలిలో పడేస్తున్నారు. మనుషుల స్వార్థం పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు సముద్రంలో కలవడం వల్ల సముద్రం నీరు కాలుష్యం మై సముద్రంలో ఉన్న జీవులు అంతరించిపోతున్నాయి. సాగర జలం బాగుంటేనే సకల జీవరాశులు బాగుంటాయన్న విషయాన్ని ప్రభుత్వాలు ప్రజలు విస్మరించడం పట్ల పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సముద్రాలకు ఉన్న ప్రాముఖ్యత గుర్తించి మానవ వనరుల వికాసంలో సముద్ర వనరుల పాత్ర గురించి ప్రజలకు అవగాహన చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం జూన్ 8న ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. ప్లాస్టిక్ల వ్యర్థాలు 'డ్రైనేజీ 'చెత్త పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు సముద్రాలలో విచ్చల విడిగా పడేస్తున్నారు. అనేక దేశాలు పారిశ్రామిక వ్యర్థాలను నౌకలలో తరలించి సముద్రాల్లో పడేస్తున్నారు. వేల కొద్ది టన్నుల చెత్త సముద్ర గర్భంలో కలిసిపోయి కాలుష్య కారకాలు పెరిగిపోతున్నాయి. సముద్రాలలో పడేసిన ప్లాస్టిక్ భూమిలో కరగక ఈ ప్లాస్టిక్ కాలుష్యకారకంగా తయారై సముద్రంలో ఉన్న చేపలు ఇతర జీవరాసులు అంతరిస్తున్నాయి.

జల కాలుష్యం అంతరిస్తున్న జీవరాశులు

నీటి కాలుష్యం వల్ల జీవజాతులు అంతరించిపోవడం వల్ల జీవావరణం పర్యావరణం దెబ్బతింటుంది. సముద్రాలను రక్షించే చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు ఉదాసీనత ను నిర్లక్ష్యాన్ని వహిస్తున్నాయి. ప్రభుత్వాల చర్యలు తుతు మంత్రంగా వుండడం గమనార్హం సముద్ర రక్షణ దినోత్సవం రోజు ప్రభుత్వాలు సముద్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు ప్రపంచ సముద్ర దినోత్సవం పురస్కరించుకొని ఐక్యరాజ్యసమితి 45 దేశాలకు చెందిన ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తుంది. బ్రెజిల్ లోని రియో డిజనిరో నగరంలో 1992 ఐక్యరాజ్యసమితి సముద్రాలపై అవగాహన పెంచడానికి సదస్సును నిర్వహించింది 2008లో తొలిసారిగా ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని నిర్వహించింది లిసముద్రాలు బాగుండాలి జీవులులి లిబాగుండాలిలి లిఈ ఏడాది అంతర్జాతీయ సముద్ర దినోత్సవం థీమ్ గా ఎంపిక చేశారు. ప్రభుత్వాలు 'పౌర సమాజం సముద్ర జలాల రక్షణను విస్మరిస్తునాయి. సముద్రపు నీరు కలుషితానికి గురి అవుతుంది. చాలా దేశాల్లో వ్యర్థాలను సముద్రంలో కలుపుతున్నారు.

సముద్రాల వల్ల అనేక రకాల ప్రయోజనాలు

పర్యావరణం రక్షించబడుతుంది. బీచ్ లో వంటి నీటి వనరుల చుట్టు మన అజాగ్రత్త వల్ల కాలుష్యం పెరిగిపోతుంది దీంతో సముద్రంలోని అనేక వేల జీవరాశులు మరణిస్తున్నాయి .ప్రకృతి విపత్తులు జరిగే అవకాశం ఉంది ప్రజలకు ఈ విషయాలపై అవగాహన కల్పించడం సముద్రాల సుస్థిర అభివృద్ధి ద్వారానే ఆర్థిక వ్యవస్థలో సుస్థిరాభివృద్ధి సాధనకు కృషి చేసే విధంగా సదస్సులు చర్చలు సమావేశాలు ర్యాలీలు నిర్వహిస్తారు.

సముద్రం నీరు ప్రాముఖ్యత

ప్రాముఖ్యత సముద్రం కనీసం 50% ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తుందని ఐక్యరాజ్యసమితి డాటా తెలుపుతుంది. మహా సముద్రాలు 30% కంటే ఎక్కువ కార్బన్డయాక్సైడ్ ను గ్రహిస్తాయని ఇవి గ్లోబల్ వార్మింగ్ ప్రభావం తగ్గిస్థాయిని రుజువు చేసింది. చెత్త 'మురుగు 'చమురు' లీకేజీ అవకాశం ఉంది ఈ విషయాల పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి. ముందు జాగ్రత్త లు తీసుకునేట్లు చైతన్య పరచడం.

కలుషిత మౌతున్న సముద్రాలు

సముద్రాలు ప్రపంచంలో కోట్లాది మందికి జీవనోపాధిని పౌష్ఠికాహారం అందిస్తూ జీవరాశుల మనుగడకు దోహద పడుతున్నాయి. ప్రపంచ పటంలో 3 వంతులకు పైగా సముద్రాలు విస్తరించి ఉన్నాయి. అయినప్పటికీ కాలక్రమేనా అవి కాలుష్యం బారిన పడుతున్నాయి. మానవుడు సముద్ర జలాలను కలుషితం చేస్తూ సముద్ర జీవుల మనుగడకు ముప్పు ఏర్పడే విధంగా వ్యవహరిస్తున్నాడు.

సామాజిక ఆర్థిక వేత్తల ఆందోళనప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోతుంది. ప్లాస్టిక్ సంచులు ఇతర వస్తువులు పర్యావరణానికి హాని చేస్తున్నాయని అందరికీ తెలిసిన వాటి వినియోగాన్ని నియంత్రించడానికి సమగ్రమైన చర్యలు ప్రభుత్వాలు తీసుకోకపోవడం పౌరుల్లో ప్లాస్టిక్ వల్ల వచ్చే ప్రమాదాల గురించి అవగాహన లేకపోవడం ప్లాస్టిక్ వినియోగంలో ప్రపంచ మానవాళి తాను కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుకునట్టుగా వ్యవహరిస్తున్నారని సామాజిక ఆర్థిక శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మానవ శరీర నిర్మాణంలో ప్రోటిన్లు కీలకపాత్ర వహిస్తాయి. అలాంటి ప్రోటీన్లను అందజేసే సత్తా ఒక సముద్ర జీవులకే ఉంది. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం సముద్రాలలో ఐదు ట్రిలియన్ మైక్రో ప్లాస్టిక్ ఉన్నాయని వీటిని సముద్ర జీవులు( చేపల వంటివి) మింగడం వాటిని మనం ఆహారంగా తీసుకోవడంతో పలువురు క్యాన్సర్ల పాడిన పడుతున్నారని వైద్య ఆరోగ్యసర్వేలు తెలియజేస్తున్నాయి. 2025 సంవత్సరం నాటికి సముద్రాలలో ప్లాస్టిక్ చేపుల నిష్పత్తి ఒకటి నిష్పత్తి1:3 గా ఉంటుందని అంచనాలు తెలుపుతున్నాయి అనేక దేశాలు వ్యర్థ జలాలను సముద్రంలోకి విచక్షణ రహితంగా వదులుతున్నాయి త్వరలో విశ్వవ్యాప్తంగా సముద్రంలో కలుస్తున్న డ్రైనేజీ వాటర్ లో 70% శుద్ధి చేయ నంధున సముద్ర జలాలు కలుషితమవుతున్నాయి .సముద్ర వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. దీనివల్ల ప్రతి ఏటా 13 మిలియన్ డాలర్ల నష్టం జరుగుతుంది. అని యు 'ఎన్' ఇ' పి అంచనా వేసింది .

ప్లాస్టిక్ వ్యర్థాల్లో భారత్ అగ్రస్థానం

ప్లాస్టిక్ వ్యర్థాలనుసముద్ర జలాల్లో పారవేస్తున్న దేశాల్లో భారత్' చైనా వాళ్లు ముందు వరసలో ఉండటం శోచనీయం. మన దేశంలో సాలీన ప్లాస్టిక్ వియోగం 15 మిలియన్ టన్నులు ఇది 2050నాటికి 20 మిలియన్ల టన్నులు అవుతంది. 2050 నాటికి సముద్ర జలాల్లోని ప్లాస్టిక్ వస్తువులను తొలగించక పోతే సముద్రాల్లో ఉండే చేపల బరువు కన్నా ప్లాస్టిక్ వ్యర్థాల బరువు ఎక్కువ ఉంటుందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన దేశంలో పశ్చిమబెంగాల్లో రోడ్ల నిర్మాణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను వినియోగిస్తున్నారు. వీటిపై మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉంది మనకన్నా అభివృద్ధిలో ఆర్థికంగా వెనకబడిన దేశాలైన బాంగ్లాదేశ్ రువాండా 'కీన్యాయలో ప్లాస్టిక్ బ్యాగుల తయారీ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాయి. ఇకనైనా సముద్ర జలాల్లోకి ప్లాస్టిక్ వ్యర్థాలను వదలడం ఆపకపోతే చేపల కన్నా ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువ ఉండే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ వినియోగం మీద నిషేధం విధించాలి. పర్యావరణ హితకరమైన వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలి.ప్రభుత్వాలు ఐక్యరాజ్య సమితి తీర్మానాలను అమలు చెయ్యాలి. ప్రకృతి పర్యావరణ రక్షణకు సముద్రాల రక్షణకు సమగ్రమైన చట్టాలు రూపొందించి అమలు చెయ్యాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కడలిని కాపాడుకుంటెనే మానవ మనుగడ సాధ్యమౌతుంది అన్న వాస్తవాన్ని గ్రహించి సముద్ర జలాలను కాలుష్యం కాకుండా తక్షణ కార్యాచరణ ప్రణాళిక లను అమలు చెయ్యాలి. పౌరసమాజం ' మహిళా 'యువజన సంస్థలు సామాజిక సేవా సంస్థలు సముద్ర జలాల రక్షణ వినియోగం ప్రయోజనాల మీద ప్రజలకు అవగాహన కలిగించాలి. సముద్రాలు బాగుండాలి జీవులు బాగుండాలి అనేది నినాదం కాకుండా ప్రభుత్వాల విధానం కావాలని ఆశిద్దాం.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం
మాజీ కరెస్పాండెంట్ జస్టిస్ కుమారయ్య లా కాలేజీ
కరీంనగర్
పనామా సిటీ బీచ్
ఫ్లోరిడా( యు ఎస్ ఏ)
9440245771

# ఆత్మహత్యల రహిత భారత్ ?

## ఆత్మహత్యల రహిత సమాజాన్ని నిర్మిద్దాం (ఆత్మహత్యలను ఆపలేమా?)

మనిషి "జీవితంలో "అనుకున్న లక్ష్యాన్ని చేరుకోక పోవడం వల్ల తీవ్రఒత్తిడికి లోనై" ఆత్మహత్యలకు" పాల్పడటం ప్రపంచ మానవాళికి జటిల సామాజిక ప్రజారోగ్య సమస్యగా పరిణమించింది . "ప్రపంచ ఆరోగ్య సంస్థ" లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా సగటున 7లక్షల మంది "ఆత్మహత్యలు" చేసుకుంటున్నారు. ఇందులో 15 నుండి 29 ఏళ్ల మధ్య వయసు వారు ఉన్నట్లు తేలింది. వారి మరణాలకు రోడ్డు ప్రమాదాల తర్వాత రెండో ప్రధాన కారణం ఆత్మహత్యలే అని అనేక అధ్యయనాల్లో తేలింది. చనిపోయే ముందు "ఒక క్షణం వాళ్ళ కుటుంబ సభ్యుల గురించి ఆలోచిస్తే" పరిస్థితి మరో రకంగా వుండేది అని అంచనాలు తెలుపుతున్నాయి. ఆత్మహత్యల వల్లపెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాలు తీవ్ర ఆర్థిక 'సామాజిక 'సమస్యలతో కూరుకు పోయి ఆర్థికంగా కునారిల్లుతున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. చిన్న కారణాలకే తమ ఉసురు తీసుకుంటున్నారు.(ఆత్మహత్య చేసుకుంటున్నారు) "ప్రపంచ ఆరోగ్య సంస్థ" నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా యేటా 7 లక్షల మంది కి పైగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇందులో 77 శాతం కేసులు తక్కువ మధ్యఆదాయ దేశాలలో నమోదు అవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం.వ్యవసాయ రంగములో సంభవిస్తున్న అతివృష్టి అనావృష్టి పంటలకు పురుగు తగలడం ముఖ్యంగా పత్తి రైతులు ఆశించిన దిగుబడి రాక పంట నష్టము భరించలేక తాము పండించిన పంటలకు మార్కెట్లో గిట్టుబాటు ధరలు లభించక పోవడం వల్ల పురుగుమందులు తాగి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇలాంటి ఆత్మహత్యలు నియంత్రించవచ్చని "డబ్ల్యూటీవో" చెబుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏట సెప్టెంబర్ 10 తేదీన ఆత్మహత్యలనివారణ మీద అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించి ఆత్మహత్య రహిత సమాజ స్థాపనకు ప్రపంచ వ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థలు సామాజిక సంస్థలు పౌరసమాజం వైద్యులు ఆరోగ్య శాఖ సమిష్టిగా ఆత్మహత్యాల నివారణకు పలు అవగాహన చైతన్య సదస్సులు నిర్వహిస్తుంది.

యువతలోనిరాశ నిస్పృహలు

యువతలో పేరుకుపోయిన నిరాశ నిస్పృహలు 'నిరుద్యోగం 'ఒత్తిడి వల్ల మానసిక ఆరోగ్యం క్షీణించి అనారోగ్య సమస్యలను తట్టుకోలేక ,"ఆత్మహత్యలకు' పాల్పడే శాతం ఎక్కువైంది.

రైతులు' చేనేత కార్మికులు' నిరుద్యోగులు ' పరిశ్రమలు మూతపడడం వల్ల ఉపాధి కోల్పోయిన కార్మికులు' పరిక్షల్లో ఫెయిలైన విద్యార్థులలో ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ""ఆత్మహత్యలు చేసుకునేవాల్లలో యువకులే ఎక్కువ శాతం ఉంటున్నారు 15 నుండి 29 సంవత్సరాల వయసుగల వారు ఎక్కువ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు" .దీనికి కారణం ప్రేమవిఫలం కావడం . పెద్దలు మందలించారని .ఈ పని చేస్తుంటే మరికొందరు పని భారం పెరిగిందని. ఉద్యోగం రాలేదని .పరీక్షల్లో ఫేలయ్యామని పరువు పోయిందని ఇలా రకరకాల కారణాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. "డిప్రెషన్ మెంటల్" బ్యాలెన్స్" కోల్పోవడం." ఆర్థిక సమస్యలు' కుటుంబ కలహాలు పిల్లలశక్తి సామర్థ్యాలు గుర్తించకుండా వారిని తీవ్ర ఒత్తిడికి గురి చేయడం. టీవీ సోషల్ మీడియా ప్రభావం సమస్య వచ్చినప్పుడు ఎదుర్కొలేని బలహీన మనస్తత్వం' అత్తింటి వేధింపులు గృహహింస ' వరకట్నం 'ఒత్తిడులు 'చదువుల భారం ర్యాంకుల కోసం ఒత్తిడి "అనుమానాలు'ఈర్ష్యా ద్వేషాలు 'అహం ' అవమానాలు బంధుత్వంలో వస్తున్న విభేదాలు. అప్పుల బాధలు 'సమాజములో సూటి పోటి మాటలు 'వెకిలి చేష్టలు భరించలేకపోవడం .ఆత్మీయులు దూరం కావడం. వారిని కోల్పోవడం ఇలాంటి పరిస్థితులు పలువురిని ఆత్మహత్యలకు పురికొలుపు తున్నాయి .అన్ని వయసుల వారు ఆత్మహత్యలు చేసుకుంట ఎన్నారు. ప్రపంచవ్యాప్తంగా పురుషులలోనే ఆత్మహత్యలు రేటు ఎక్కువుంది

జీవితం పై" ఆశ"పునరుద్ధరణ

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆత్మహత్యలు నివారించడానికి అంతర్జాతీయ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్ సంస్థ వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ తో కలిసి పనిచేస్తుంది ."కోవిడ్ మహమ్మారి" కారణంగాఏర్పడిన ఆర్థిక సామాజిక పరిస్థితులు మానసిక అనారోగ్యం ఒత్తిడి మానవాళినిపీడిస్తోంది .మానసిక అనారోగ్యం వల్ల కలిగే ఇబ్బందులను అధిగమించడానికి "కనెక్ట్ కమ్యూనికేట్ మరియు సంరక్షణ "ద్వారా జీవితము పై ఆశను పునరుద్దరించడం అనే ఆశయంతో పనిచేస్తుంది. గత రెండు సంవత్సరాలుగా %ఔనూ% తో కలిసి " ఆత్మహత్యలను నివారించడానికి కలిసి పనిచేదం"కోవిడ్" కారణంగా పెరుగుతున్న ఆత్మహత్యల నివారణ ఆవశ్యకతపెరిగింది.

ఆత్మహత్యల నివారణ పై అవగాహన

ఆత్మహత్యలు ప్రజారోగ్య సమస్యగా పరిణమించి సమాజానికి సవాల్ గా నిలవడం శోచనీయం .

(ఆత్మహత్యల మీద చర్చజరగాలి)

1)ఆత్మహత్యల గురించి సమాజములో బహిరంగ చర్చ లేకపోవడంవల్ల ఆత్మహత్యల నివారణ లోఆశించిన ఫలితాలు రావడం లేదని పలు ఆరోగ్య సర్వేలు వెల్లడించాయి.

2)ఆత్మహత్యలు చేసుకునే వారి ప్రవర్తన పసిగట్టడం వారిని గుర్తించడం వల్ల ఆత్మహత్య లను నివారించవచ్చును. 3) ఆత్మనిర్భరత మీదఅవగాన కలిగించడం. మానసిక ఆరోగ్య అక్షరాస్యతను విస్తరించే కార్యాచరణతో మనోబలాన్ని పెంపొందించే సామాజిక సాంస్కృతిక వాతావరణాన్ని సృష్టించడానికి ప్రభుత్వం పౌరసమాజం పూనుకోవాలి.

పెరుగుతున్న ఆత్మహత్యలు

ప్రపంచం మొత్తంలో 20 శాతం ఆత్మహత్యలు మనదేశంలో జరుగుతున్నాయి. ప్రతి యేటా సుమారు 2 లక్షల మంది ఆత్మహత్యల ద్వార మరణిస్తున్నారని ఆరోగ్య వైద్య అధ్యయనాలువెల్లిడించాయి.ఒకప్పుడు మన దేశములో మధ్య వయస్కులు వృద్ధులు ఆత్మహత్య చేసుకుంటే ఇటీవలి కాలములో యువత' విద్యార్థులు ఆత్మహత్య దారుణానికి పాల్పడుతున్నారు.

ఆత్మహత్యలకు గల కారణాలు

దేశంలో జరుగుతున్న ఆత్మహత్యలకు కుగలకారణాలు. 1)కుటుంబసమస్యలు2) బార్య భర్తల మధ్య మనస్పర్ధలు3) బలహీన పడుతున్న కుటుంబ బంధాలు4) డిప్రెషన్ 'మద్యానికి బానిస కావడం 5) స్కిజోఫెనియ' దూకుడు ' ఆవేశ మనస్తత్వం' క్యాన్సర్ 'ఏయిడ్స్ లాంటి శారీరక 'మానసిక సమస్యల వల్ల ఆత్మహత్యలకు పాల్పదుతున్నారు .మన దేశములో ఆత్మహత్యల్లో మరణించే వారిలో పురుషులే(4.1 శాతం) అధికంగా ఉన్నారు. ఆత్మహత్య ప్రయతం చేయడములో మాత్రం స్త్రిలదే పైచేయి వుంది.ఎక్కువ ఆత్మహత్యలు ఉదయం 5గం" నుండి 10గం" మధ్య జరుగుతున్నాయని వైద్య 'ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. కోవిడ్ సమయములో మునుపటి కంటే 10 శాతం ఆత్మహత్యలు పెరిగాయి.ఇదే సమయములో ప్రభుత్వాలు పరీక్షలు నిరహించకుండానే విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించే విధానాన్ని అవలంబించడం వల్ల విద్యార్థుల ఆత్మహత్యలు 25 శాతానికి తగ్గిపోవడం గమనార్హం.

ఆత్మహత్యల సంఖ్య పెరగడం

ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

2015 నుండి ప్రతి యేటా ఆత్మహత్యల కేసులు ఎక్కువగా నమోదు కావడం గమనార్హం.2018 తో పోలిస్తే దేశం మొత్తములో139123ఆత్మహత్యలు నమోదైనాయి .2018 తోపోలిస్తే 3 .4 శాతం పెరిగాయి. 2019 లో ఆత్మహత్యల రేటు0.2 శాతం పెరిగింది.

రాష్ట్రాల వారీగా ఆత్మహత్యలు

మహారాష్ట్ర ఆత్యదిక ఆత్మహత్యలు 18'916(13.6 శాతం)తమిళనాడు లో13'493(9.7 శాతం)పశ్చిమ బెంగాల్ లో12457(9.1 శాతం)కర్ణాటక లో11288 ఆత్మహత్యలు(8.1శాతం) జరిగాయి.నమోదైన కేసుల్లో ఈఐదు రాష్ట్రాలలో కలిసి49.5శాతంఉన్నాయి.

లి2018 సంవత్సరం తోపోలిస్తే 2019 లో ఆత్మహత్యలు 3.4 శాతం పెరిగాయి.వీరిలో ఎక్కువ మంది కుటుంబ తగాదాల వల్ల ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఆత్మహత్యలకు రెండో కారణము ఆనారోగ్యం పెళ్లికి సంబంధించిన ఇబ్బందులతో ఆత్మహత్యలకు పలుపడిన వారు 3వ స్థానం ప్రేమ వ్యవహారాల వల్ల మరణించిన వారు 4 వ స్థానములోఉన్నారు.మత్తుమందుల ( డుగ్స్) వల్ల మరణించినవారు5వ స్థానములో ఉన్నారు.

ఆత్మహత్యల నివారణ

ఆత్మహత్యలకు పాల్పడే వారికి ఎమోషనల్ ఫస్ట్ ఎయిడ్ ఇవ్వాలి.అంటే వారి బాధను ఓపికగా వినడం సానుభూతి చూపించడం. ధైర్యం చెప్పడం 'ఓదార్చడం' నీకు మేము ఉన్నామనే భరోసా కల్పించడం ద్వార ఆత్మహత్య ప్రయత్నాలను చాలా వరకు తగ్గించ వచ్చు.

జీవితము పై ఆశను కలిగించాలి

జీవితము పై అవగాహన ఆశను పెంచడం.జీవిత విలువలను జీవన నైపుణ్యాలు పెంచడం.

వ్యక్తిలో ఆశను ప్రోత్సాహించడం. ద్వారా ఆత్మహత్య ఆలోచనను మార్చడం ద్వారా ఆత్మహత్యల రహిత సమాజాన్ని నిర్మించవచ్చు.

జీవిత ఆశయాలు నెరవేర్చుకున్న వ్యక్తుల జీవిత చరిత్రలను వారి విజయ గాధలను చదవాలి.

ధైర్యం' సాహసం 'మనోబలం సంకల్పబలం పెంపొందించే కథలను సంఘటనలు తెలియచేయడం ద్వారా ఆత్మహత్యలను ఆపవచ్చును.

కష్టాలను ఇష్టంగాఎదుర్కునే మనోధైర్యం వజ్ర సంకల్పం వ్యక్తుల్లో కలిగించాలి.

ప్రజల్లో విశ్వాసం వెలుగును ప్రేరేపించే లక్ష్యంగా కుటుంబ సభ్యులు పౌరసమజం స్వచ్ఛంద సంస్థలు మహిళా సంఘాలు యువజన సంఘం పనిచేయాలి.

ఆత్మహత్య సంక్షోభాన్ని ఎదురుకుంటున్న వారికి మాట ఓపికగా వినాలి .ఆత్మీయ పలకరింపుతో మంచి మాటలతో బతుకు మీద బరోసా భద్రత అవసరమైన మద్దతు పౌరసమాజం ఇవ్వాలి.

ఆత్మహత్యల ఆలోచనలను అందుకు దారితీసే కారణాలు పరిస్థితులు సంక్లిష్టంగా వుంటాయి.

ఆందోళన డిప్రెషన్ లాంటి మానసిక ఆరోగ్య పరిస్థితులు ఆత్మహత్యలకు కారణమవుతాయి.

ఒంటరి తనం మానసిక దుర్బలత్వం తో బాద పడే వారిని గుర్తించి వారి పట్ల శ్రద్ధ చూపాలి.

స్నేహితుల తో తాము పడుతున్న బాధలు షేర్ చేసుకోవాలి.స్నేహితుల సన్నిహితుల సంతోషాలలో భాగస్వాములు కావాలి.

జీవితము పైఆశనుపెంచాలి. పేరాశను త్యజించాలి( విడనాడాలి) అత్యాశను తుంచాలి.ఆత్మహత్య ఆలోచనలు అనుభవాలు చెబితే వినడానికి సమయం స్థలం కేటాయించడం ద్వారా వారిలో ఆత్మహత్య ఆలోచనలు తగ్గుతాయి. వారి ఆలోచనని మల్లించాలి.చిన్న చర్చ జీవితాలను కాపడగలడు.వ్యక్తిలోఆశనుసృష్టిస్తుంది

కొత్త విషయాలపై దృష్టి కేంద్రీకరించాలి .అప్పుడు మనలో వున్న.నెగెటివ్ ఆలోచనలు తగ్గుముఖం పడతాయి స్వాంతన చేకూరుతుంది.నెగెటివ్ ఆలోచనలకు స్వస్తి పలకాలి .సంకల్పం మనోధైర్యం తోముందుకు వెళ్లే నైజం పెంచుకోవాలి.రోజు' వ్యాయామం' యోగ వాకింగ్ 'జాగింగ్ 'మెడిటేషన్' పుస్తకపఠనంమెదడుకు మంచి వ్యాయామం.మెదడులోని న్యూరాన్ "న్యూరనులు" ఆరోగ్యంగా వుంటే నెగెటివ్ ఆలోచనలు తగ్గుతాయి ఈ స్థితి ఆత్మహత్యల నివారణ దోహదపడుతుంది.

ఆత్మహత్య చేసుకునే అవకాశం వున్నవారిని జాగ్రత్తగా గమనించాలి.

పురుగుమందులు తుపాకులు ఆయుధాలు కొన్ని రకాల మందులు వారికి అందుబాటులో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ప్రాణాంతక పురుగు మందులను నిషేధించాలి.

మద్యాన్ని సాధ్యమైనంత దూరంగా ఉంచాలి.20 యేళ్ళ లోపు వారికి మద్యం విక్రయించ వద్దు.హాస్టల్లో సీలింగ్ ఫ్యాన్స్ కు బదులు గోడ ఫ్యాన్స్ ఉపయోగించాలి.

పేదలకు నగదు బదిలీ పథకం


కేంద్ర రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు సమాజంలోని పేదలకు నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలి. బ్రెజిల్ లో ప్రభుత్వం నగదు బదిలీ చేయడం వల్ల 60 శాతం 'ఇండోనేషియాలో 20 శాతం ఆత్మహత్యలు తగ్గినాయి. విదేశాలలో ఆత్మహత్యల నివారణకు అవలంబిస్తున్న విధానాల మీద నిపుణుల బృందం అధ్యయనం చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలి. 'నూతన విద్యా విధానంలో యోగ మెడిటేషన్ తప్పని సరిగా ప్రవేశ పెట్టాలి.

లిసూసైడ్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలిలి ప్రభుత్వం ప్రతి పట్టణములో సూసైడ్ హెల్ప్ లైన్ ఏర్పాటుచేసి ఆత్మహత్య తలంపు వున్న వారిని గుర్తించి తక్షణం వారికి సాంతన కలిగించే ఏర్పాటు చేసినపుడు మాత్రమే ఆత్మహత్యల నివారణా దినం ఉద్దేశ్యాలు నెరవేరుతాయి. పాటశాల కళాశాల స్థాయిలో

మానవీయ విలువలు మానసిక శాస్త్రాన్ని పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి."

పౌరసమాజం ప్రభుత్వం' సామాజిక స్వచ్ఛంద ధార్మిక సంస్థలు విద్య ఆరోగ్య శాఖ సమిష్టిగా జీవన విలువలు మానసిక ఆరోగ్య అక్షాస్యత విస్తరణ "అందరికీ ఆరోగ్యం "కార్యాచరణతో ఆత్మహత్య నివారణ సామాజిక ఉద్యమంగా కొనసాగినపుడు మాత్రమే.ఆత్మహత్యల రహిత సమాజ స్థాపన జరుగుతుందని ఆశిద్దాం.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
9440245771



# ధైర్యంగా సాగుదాం బతికి సాదిద్దాం

మానసిక ఆరోగ్యానికి
మనో ధైర్యమే మందు
ఆత్మవిశ్వాసమే లక్ష్యంగా
ఆత్మహత్యలు నివారిద్దాం
సమస్యలను ఓడిద్దాం

పోలికలు పోటీలు వద్దు
శాస్త్రీయ దృక్పథం ముద్దు
ఆందోళన వద్దు
అరమరికలు వద్దు
అభివృద్ధే ధ్యేయంగా
ముందడుగు వేద్దాం

కష్టం నష్టం ఆవేదన
ఆక్రోశం అనిచ్చితి అభద్రత
ఒత్తిడి తో విలువైన జీవితాన్ని
చాలించవద్దు బతికి సాధించాలి
జీవితములోనిఆనందాన్ని
అస్వాదించాలి

సమస్యలకు చలించవద్దు
ఆర్థిక సమస్య కుటుంబ సమస్య
భార్యభర్తల గొడవ పరిక్షల్లో
ర్యాంకు తేలేదని తల్లి తండ్రుల
మందలింపు సెల్ ఫోన్
కొనివ్వలేదనే క్షణికావేశంలో
మృత్యు ఒడిని చేరి తనువును
చాలిస్తున్నారు
కన్న వారికి ఆప్తులకు శోకాన్ని
కలిగిస్తున్నారుజి
ఆశతో బతుకుదాం
ఆపన్నులను ఆదుకుందాం

ఒత్తిడిని ఓడిద్ధాం
ఓర్పును గెలిపిద్దాం
సహనమే ఆయుధంగా
మార్పును కోరుదాం
మనసువిప్పి మాట్లాడుదాం
డిప్రెషన్ ఉన్న వారి పట్ల
సానుభూతిని భద్రతను
చూపుదాం వారికి
చేయూత నిద్దాం
బరోసా నిద్ధాం బాసటగా
నిలుద్దాం
యువతలో ఉషారుతనం
సంతోషకర వాతావరణం
నెలకొల్పుదాం నైపుణ్యాలతో
ఆత్మనిర్బరతను పెంచుదాం

మనసు విప్పి మనో భావాలను
పంచుకునే వాతావరణాన్ని
సృష్టించాలి ఉమ్మడి కుటుంబ
వ్యవస్థ పునర్జీవనానికి
అనువైన వాతావరణాన్ని
సృష్టించాలి

ప్రేమ ఆప్యాయత ఆత్మీయత
బంధాలు అభిమానాలు
అనుబంధాలను పరివ్యాప్తి
చేయాలి

విద్యలో మానవీయ
విలువలను పాఠ్యాంశంగా
చేర్చాలి సామాజిక శాస్త్రాలు
చరిత్ర అధ్యయనాన్ని
ప్రోత్సహించాలి సామాజిక
స్పృహను పెంచాలి

ఒంటరి జీవితం వద్దు
సోషల్ లైఫ్ ముద్దుఅనే
వాతావరణాన్ని సృష్టించాలి
విద్యార్థుల్లో ర్యాంకులు వద్దు
సంస్కారం సహనం సంయమనం
సంఘీభావం సౌహార్ధతే సహకారమే
హద్దు కావాలి


మనోసంకల్పమే ఆయుథమైతె
ప్రగతి పురోగతి వికసించి
నూతన క్రాంతి తేజస్సుతో
నవ సమాజం అవతరిస్తుంది

మూర?త్వాన్ని వధులుదాం
మానవత్వాన్ని చాటుదాం
మమత సమత స్థాపనలో
మార్గదర్శిగా నిలుధ్ధాం

సమస్యలను ఓడిధ్ధాం
ఓపికతో ఒత్తిడిని జయిధ్ధాం
నీవారికోసం నిన్ను నమ్ముకున్న
వారి కోసం నిన్ను ప్రేమించే వారి
కోసం ఒక్క క్షణం ఆలోచించు
ధైర్యంగా సాగుదాం బతికి సాధిద్దాం
బతికి పోరాడు బతుకుకై పోరాడు

చర్యల ద్వారా జీవితం పై ఆశను
సృష్టిద్దామన్న (%ఎతీమ్ఖఅఅస్త్ర ప్రశీజూవ
ప్రతీశీబస్త్రష్ట్రాఖ్షిఅశీఅ% 2025) ఈ
యేటి ప్రపంచ ఆత్మహత్యల
నివారణ దినోత్సవ నినాదాన్ని
ప్రజల్లోకి తీసుకవెలుదాం
ఆత్మహత్యల రహిత
సమాజాన్ని నిర్మిద్దాం
(ప్రపంచ ఆత్మహత్యల నివారణ
వారోత్సవాల సందర్భంగా)

నేదునూరి కనకయ్య
ఫ్రీలాన్స్ జర్నలిస్టు
రచయిత 'కాలమిస్ట్
అధ్యక్షులు
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
మాజీ కరెస్పాండెంట్ జస్టిస్
కుమారయ్య లా కాలేజీ
కరీంనగర్
కరీంనగర్9440245771



# నినాదంగానే మిగిలిన స్త్రీ పురుష సమానత్వం

దేశ జనాభాలో సగ భాగం వున్న మహిళలు పురుషులతో పాటు సమానమేనని భారత రాజ్యాంగం చెబుతోంది .సమాన అవకాశాలు కల్పిస్తామని పాలకులు తరచూ చెప్తుంటారు. కానీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నాయని వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదికలో తేలింది.

సమానత్వం కోసం వందేళ్లు

ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే సమానత్వం కోసం మహిళలు వందేల్లు నిరీక్షించాలని అంతే కాకుండా స్త్రీ పురుష అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది .2006 నుంచి పోలిస్తే ఈ ఏడాది స్త్రీ పురుషుల అసమానతలు పెరిగాయని ప్రపంచ ఆర్థిక ఫోరం తెలిపింది. .ప్రపంచ వ్యాప్తంగా 144 దేశాల్లోని విద్య' వైద్య 'రాజకీయ' ఆర్థిక విషయాల్లో మహిళల భాగస్వామ్యం అధ్యయనం చేసి వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమగ్ర నివేదికను రూపొందించింది .

మగవాళ్ళకు వున్న అవకాశాల్లో స్త్రీలకు కేవలం 68 శాతం మాత్రమే ఉన్నాయని నివేదిక తెలిపింది.

వివక్షత' శ్రమ దోపిడీ ' లింగ అసమానతలు స్త్రీల పాలిట శాపమైంది.

స్త్రీలను కేవలం సెక్స్ సింబల్ గా చూసే వాతావరణం చోటు చేసుకోవడం .ఆందోళన కలిగిస్తోందని నివేదిక స్పష్టం చేసింది. బడిలో చదువుకునే చోట పాఠ్యపుస్తకాలలో లింగ వివక్షత పై పాఠ్యాంశాలు చోటు చేసుకున్నాయని తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో పురుషులతో పాటు మహిళలు సమానంగా అభివృధి కావాలంటే మరో 83 ఏళ్లు పడుతుందని. 2016 అంచనా వేశారు . ప్రభుత్వాలు చేపట్టిన చర్యల వల్ల విద్య ఆరోగ్య విషయంలో మహిళల పరిస్థితి కొంత మెరుగ్గానే ఉంది కానీ ఆర్థిక 'రాజకీయ విషయాలు ఆశించినంతగా మెరుగుపడలేదు. ప్రపంచ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది అని తేలింది.



ఉద్యోగ రంగములో సమానత్వం రావాలంటే మహిళలు 217 యేళ్లు ఎదిరిచూడాలని అప్పటి పరిస్థితులు స్త్రీ పురుష సమానత్వ సాధనలో కీలక పాత్ర పోషిస్థాయిని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తెలిపింది.

ప్రపంచ దేశాలలో స్త్రీపురుష అసమానతలు

ఎక్కువగా వున్నాయి. అభివృధి చెందిన దేశాలతో పోలిస్తే అభివృధి చెందుతున్న వర్ధమాన దేశాలలో స్త్రీలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీ పడుతున్నప్పటికీ ఉపాధి' ఉద్యోగ ఆర్థిక 'రాజకీయ రంగాలలో తీవ్ర వివక్షతను ఎదుర్కొంటున్నారు.

మన పొరుగు దేశాలైన బంగ్లాదేశ్ చైనాలో స్త్రీల పరిస్థితి మన దేశం లోనిస్త్రీల కంటే మెరుగుగా వుంది.

మహిళలకు గోవా సురక్షిత ప్రాంతమని బీహారులో స్త్రీలకు రక్షణ తక్కువ వుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తెలిపింది.

మహిళలు ఆరోగ్యం

దేశంలోని మహిళా ఆరోగ్యం విషయంలో కేరళ టాప్ ప్లేస్ లో వుండగా సిక్కిం తమిళనాడు' కర్ణాటక' ఎపి 'గోవా మహారాష్ట్ర తర్వాత స్థానాల్లో వున్నాయి.విద్య "వైద్య ఆర్థిక రంగములో తెలంగాణ11 వ స్థానం ఎ 'పి 12 స్థానంలో వున్నయి.

లిసమాన పనికి సమాన వేతన విధానంలి అమలులో లేకపోవడం వల్ల స్త్రీ పురుషుల వేతనాల్లో అసమానతలు వివక్ష చూపిస్తున్నారని వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక లో తెలిపింది.

మహిళలు చేసే ఇంటి పనికి విలువ కట్టడం లేదు.

ప్రజల ఆలోచన విధానం మారాలి

ప్రభుత్వం నూతన విద్యావిధానం లో మహిల పట్ల గౌరవం మహిళా సాధికారిత మహిళా స్థాయిని పెంచే పాఠ్యాంశాలు విద్యా సంస్థల్లో ప్రవేశ పెట్టాలి . ప్రభుత్వం బాల్య దశ నుంచే కుటుంబంలో సమాజంలో మహిళల పట్ల గౌరవం పెంచే చర్యలు తీసుకోవాలి. మహిళా హక్కుల రక్షణ' భద్రత చట్టాల మీద మహిళా సంఘాలకు అవగాహన చైతన్య సదస్సులు నిర్వహించాలి.

దేశములోని యూనివర్సిటీల్లో మహిళా అభివృధ్ధి సమస్యల అధ్యయన పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి.కేంద్ర రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు మహిళా సాధికారిత మహిళా హక్కుల రక్షణే మానవ హక్కుల రక్షణ లక్ష్యంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్త్రీ పురుషుల కు సమాన అవకాశాలు కల్పించాలి

దేశ రాజకీయాలలో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టి మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. మానవాభివృద్ధి సాధనలో మహిళాభ్యుదయానికి పెద్దపీట వెయ్యాలి.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
హైదరాబాద్9440245771



# అరిషడ్వర్గాలను జయించాలంటే..?

వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'అరి'. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. జయశంకర్ దర్శకుడు. ఆర్వీ సినిమాస్ పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి (ఆర్వీరెడ్డి) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి, శేషురెడ్డి మారంరెడ్డి, డా. తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, బీరం సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమాకి లింగ గుణపనేని కో ప్రొడ్యూసర్. ఈ సినిమా ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ జయశంకర్ మీడియాతో ముచ్చటించారు. 'పేపర్ బాయ్' మూవీ తరువాత చేసిన సినిమా ఇది. మన పురాణాల్లో అరిషడ్వర్గాలను జయించాలి అని చెప్పారే తప్ప, ఎక్కడా వాటిని ఎలా జయించాలో చెప్పలేదు. హిమాలయాలకు వెళ్లి కొందరు యోగులను కలిసి అరిషడ్వర్గాల గురించి సినిమా చేయాలనే ఆలోచనను తెలిపాను. వారు మంచి ప్రయత్నమని చెప్పి అనేక విషయాలు వెల్లడించారు. వాటి ఆధారంగానే ఈ చిత్రాన్ని రూపొందించాను. ఇలాంటి కథల్ని పూర్తిగా సందేశాత్మకంగా కాకుండా ఎంటర్‌టైనింగ్‌గా చెప్పాలి.సాయి కుమార్, అనసూయ, వైవా హర్ష వంటి ఆరు ప్రధాన పాత్రల్లో నటించిన వీరి పర్‌ఫార్మెన్స్ హైలైట్‌గా నిలుస్తుంది. ఈ పాత్రలన్నీ ప్రేక్షకులకు బాగా గుర్తుండిపోతాయి. ఇందులో వీఎఫ్ఎక్స్ ఆకర్షణగా నిలుస్తాయి. ఏఐ టెక్నాలజీని కూడా ఉపయోగించాం. సినిమాలో రెండు సాంగ్స్ ఉంటాయి. ఆ సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సెన్సార్ వాళ్లు అలాగే వెంకయ్య నాయుడు, మల్లాది, యండమూరి, అశ్వనీదత్ లాంటి వాళ్లు మా సినిమాను చూసి అభినందించి, మోడరన్ భగవద్గీతలా ఉంది అన్నారు. అలాగే హిందీలోఒక పెద్ద హీరో, కన్నడలో ఒక స్టార్ హీరో చూశారు. వారికి బాగా నచ్చింది. అన్నీ కుదిరితే వారితో ఆయా భాషల్లో దీన్ని రీమేక్ చేస్తా. 'అరి' లాంటి మూవీ చేయాలంటే నిర్మాతలకు అభిరుచితో పాటు ధైర్యం ఉండాలి. అలాంటి ప్రొడ్యూసర్స్ నాకు దొరకడం సంతోషంగా ఉంది.

# 'థమ్స్ అప్'తో ఉన్న లింక్ ఏంటో తెలుసా?



హీరో ప్రదీప్ రంగనాథన్ పాన్ ఇండియా మూవీ 'డ్యూడ్'తో అలరించడానికి రెడీ అవుతున్నారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు.

'ప్రేమలు' వంటి అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా ఈనెల 17న దీపావళి సందర్భంగా తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా తిరుపతిలో జరిగిన ప్రెస్ మీట్‌లో హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ,'ఇదొక కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. ఇందులో చాలా రిలేటబుల్ క్యారెక్టర్ చేశాను.

మైత్రి మూవీ మేకర్స్‌తో కలిసి పని చేయడం హ్యాపీగా, ప్రౌడ్‌గా ఉంది. డైరెక్టర్ ఈ కథ చెప్తున్నప్పుడే తనలోని కాన్ఫిడెన్స్, కన్వెన్షన్ చాలా నచ్చింది. తిరుపతి నుంచి ప్రమోషన్స్ స్టార్ట్ చేయడం అనేది ఒక ఆశీర్వాదంగా భావిస్తున్నాను. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. అందరూ థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి' అని అన్నారు.

ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: కీర్తిశ్వరన్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, సిఇఓ: చెర్రీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అనిల్ యెర్నేని, సంగీతం: సాయి అభ్యంకర్, సినిమాటోగ్రాఫర్: నికేత్ బొమ్మి, ప్రొడక్షన్ డిజైనర్: లతా నాయుడు, ఎడిటర్: భరత్ విక్రమన్


ఈనెల 17న విడుదల

# నా గుండెని గాలిపటమల్లే ఎగరేశావే..



ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకొస్తున్న 'మాస్ జాతర' ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. చిత్రంలోని మూడో గీతాన్ని బుధవారం విడుదల చేశారు. 'నా గుండె గాలిపటమల్లే ఎగరేశావే... నీ సుట్టుపక్కల తిరిగేలా గిరిగీశావే... ' అంటూ మొదలయ్యే ఈ పాటని భీమ్స్ సిసిరోలియో స్వరపరచగా, ఆయనే హేషమ్ అబ్దుల్ వహాబ్‌తో కలిసి ఆలపించారు. దేవ్ రచించారు. మాస్, మెలోడీ మేళవింపుతో సిద్ధం చేసిన ఈ పాటలో రవితేజ, శ్రీలీల మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటుందని సినీ వర్గాలు చెప్పాయి. 'ధమాకా' తర్వాత రవితేజ, శ్రీలీల జంటగా నటించిన చిత్రమిది. భాను భోగ వరపు దర్శకత్వం వహించారు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు.

# పుణెలో 'పెద్ది' పాట



రామ్‌చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'పెద్ది' చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. గురువారం నుంచి పుణెలో కొత్త షెడ్యూల్ చిత్రీకరణ మొదలవుతోంది. ఇందులో భాగంగా నాయకానాయికలు రామ్‌చరణ్, జాన్వీ కపూర్‌లపై ఓ పాటని తెరకెక్కించనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. అనుకున్న సమయానికే చిత్రీకరణని పూర్తి చేయాలనే లక్ష్యంతో చిత్రబృందం శ్రమిస్తోంది. గురువారం నుంచి పుణెలో చిత్రీకరిస్తున్న పాట కోసం సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ అద్భుతమైన గీతాన్ని సిద్ధం చేశారని, ఆ పాట జానీ నృత్య దర్శకత్వంలో, భారీగా విజువల్ హంగులతో తెరకెక్కనుందని సినీ వర్గాలు తెలిపాయి. చిత్రీకరణత ోపాటు, సమాంతరంగా నిర్మాణానంతర పనుల్ని చేసుకుంటున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్ని పోషిస్తున్నారు.

# వెంకీ, త్రివిక్రమ్ సినిమా షురూ..



వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది. ఈ సందర్భంగా సెట్స్‌లో వెంకటేష్, త్రివిక్రమ్ కలిసి దిగిన ఫొటోను నిర్మాత నాగవంశీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. '20 నెలల సుదీర్ఘ విరామం తరువాత మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ మళ్ళీ కెమెరా వెనక్కి వచ్చారు. ప్రతి ఒక్కరి అభిమాన కథానాయకుడు వెంకటేష్‌తో చేతులు కలిపారు. 'ది ఓజీస్' ఎంటర్‌టైన్‌మెంట్ మళ్ళీ పునరావృతం కానుంది' అని ట్వీట్‌లో నాగవంశీ పేర్కొన్నారు.

# నవంబర్ 14న రిలీజ్

# 4 భిన్న కథలు..



'అద్భుతమైన ఫాంటసీ మైథలాజికల్ మూవీ.

ఎ న్ ఎ న్ దుశ్యంత్, అశికా రంగ నాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'గత వైభవ'. సింపుల్ సుని దర్శకత్వంలో సర్వేగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బ్యానర్స్ పై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మిస్తున్నారు. నవంబర్ 14న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా నుంచి 'వర్ణమాల..' సాంగ్‌ని లాంచ్ చేశారు. హీరో దుశ్యంత్ మాట్లాడుతూ,'డైరెక్టర్ సునితో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన కన్నడలో చాలా విజయవంతమైన సినిమాలు అందించారు. ఇదొక అద్భుతమైన స్క్రిప్ట్. హిస్టరీ, మైథాలజీ, సనాతన ధర్మ ఎలిమెంట్స్ అన్నీ అద్భుతంగా కుదిరాయి. తెలుగు, కన్నడ రెండిట్లోనూ చిత్రీకరణ చేసాం. ఆశిక రంగనాథన్ తన కెరీర్‌లోనే బెస్ట్ పెర్ఫార్మన్స్ చేసింది' అని తెలిపారు.

'ఇప్పటివరకు నేను చేసిన రెండు తెలుగు సినిమాలు రిలీజ్ అయ్యాయి. ఫస్ట్ కన్నడ సినిమా తెలుగులోకి వస్తోంది. అది ఈ సినిమా కావడం చాలా స్పెషల్ ఫీలింగ్. నేను చేసిన సినిమాల్లో ఇది చాలా డిఫరెంట్ సినిమా. ఈ సినిమాలో నాలుగు డిఫరెంట్ స్టోరీస్ ఉన్నాయి' అని హీరోయిన్ అశిక చెప్పారు. డైరెక్టర్ సునీ మాట్లాడుతూ, 'అద్భుతమైన ఫాంటసీ మైథలాజికల్ మూవీ. నవంబర్ 14న రిలీజ్ అవుతుంది. మీరందరూ థియేటర్స్‌లో చూస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు. 'ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశాము. కంటెంట్ నచ్చితే తప్పకుండా సపోర్ట్ చేయాలని ఆశిస్తున్నాను' అని ప్రొడ్యూసర్ దీపక్ చెప్పారు. "వర్ణమాల' పాట చాలా అద్భుతంగా వచ్చింది. చాలా ఆసక్తికరమైన సినిమా ఇది. మంచి సినిమాని సెలెబ్రేట్ చేయడం మన తెలుగు ప్రేక్షకులకు అలవాటు. అదే ప్రేమ ఈ సినిమాకీ కూడా ఇస్తారని భావిస్తున్నాను' అని సింగర్ అనురాగ్ కులకర్ణి తెలిపారు.




# 22 ఏళ్ల కెరీర్‌పై నయనతార నోట్

: తన నటనతో లేడీ సూపర్‌స్టార్ అనే పేరును సొంతం చేసుకున్నారు నటి నయనతార భాషతో సంబంధం లేకుండా అగ్ర కథానాయకుల సినిమాల్లో నటిస్తూ అలరిస్తున్నారు. ఆమె ఇండస్ట్రీకి వచ్చి నేటికి 22 ఏళ్లు పూర్తైంది. ఈసందర్భంగా అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతూ ఓ ఎమోషనల్ నోట్‌ను పంచుకున్నారు.

"మొదటిసారి కెమెరా ముందు నిల్చొని నేటికి 22 ఏళ్లు అయింది. సినిమాలే నా ప్రపంచంగా మారతాయని అప్పుడు తెలియదు. అది తెలియకుండానే సినీ రంగ ప్రవేశం చేశాను. పరిశ్రమకు వచ్చిన తర్వాత ప్రతి షాట్, ప్రతి ఫ్రేమ్, ప్రతి నిశ్శబ్దం నన్ను మార్చేశాయి. నాకు ధైర్యాన్నిచ్చాయి. నన్ను నన్నుగా మలిచాయి. ఈ ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన ప్రతిఒక్కరికి ఎప్పటికీ రుణపడి ఉంటాను" అని నయనతార తన నోట్‌లో రాసుకొచ్చారు.

2003లో మలయాళ చిత్రం 'మనస్సినక్కరే' అనే చిత్రంతో నయనతార ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు. 'చంద్రముఖి'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో వరుస అవకాశాలతో మెప్పిస్తున్నారు. 'జవాన్'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం నయనతార చేతిలో 8 ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. వాటిలో చిరంజీవి- అనిల్ రావిపూడి కాంబోలో రానున్న 'మన శంకరవరప్రసాద్ గారు' కూడా ఒకటి. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా విడుదల కానుంది.




: చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాస్తోంది 'కొత్తలోక: చాప్టర్ 1' 1). కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. విడుదలైన నెల రోజులకే ఓటీటీకి వచ్చేస్తున్న తరుణంలో 'కొత్తలోక' మాత్రం ఇంకా థియేటర్‌లోనే ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది. కల్యాణి ప్రియదర్శన్ కీలక పాత్రలో డొమినిక్ అరుణ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. కేవలం రూ.30 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ విడుదలైన 40 రోజుల్లో రూ.300 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మోహన్‌లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ఈ ఏడాది వచ్చిన 'ఎల్2: ఎంపురాన్' ఇప్పటివరకూ మలయాళంలో అత్యధిక వసూళ్లు (రూ.265.5 కోట్లు) రాబట్టిన చిత్రంగా ఉండేది. ఆ రికార్డును 'కొత్తలోక' బద్దలు కొట్టింది. వీటి తర్వాత 'తుడురమ్' రూ.242 కోట్లతో మూడో స్థానంలో ఉంది. డొమినిక్ అరుణ్ కథను నమ్మి నటుడు దుల్కర్ సల్మాన్ పెద్ద సాహసం చేశాడు. 'కొత్తలోక' నటీనటులు, సాంకేతిక వర్గంపై రూ.30 కోట్లు ఖర్చు చేయడం చూస్తే, దుల్కర్ ఆ కథను ఎంతగా నమ్మాడో అర్థమవుతుంది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్రబృందం కష్టపడింది.

ఇప్పటివరకూ కల్యాణి ప్రియదర్శన్ నటించిన సినిమాలకు పూర్తి భిన్నంగా కథ, కథనాలు వైవిధ్యంగా ఉండటంతో కేవలం మౌత్ టాక్‌తోనే దూసుకుపోయింది. ఇప్పుడు ఏకంగా మలయాళ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇక ఈ చిత్రం ఓటీటీలో ఎప్పుడొస్తుందా? అని సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీపావళి కానుకగా అక్టోబరు 20వ తేదీ నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు 'లోక' యూనివర్స్ కొనసాగుతుందని ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఇందులోభాగంగా 'లోక: చాప్టర్2' )ను నిర్మాత దుల్కర్ సల్మాన్ ఇటీవల ప్రకటించారు. ఇందులో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.

# నాపై దాడి కూడా నాటకమన్నారు: సైఫ్ అలీఖాన్

%ఇంటర్నెట్ డెస్క్: ఈ ఏడాది జనవరిలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ( ఓ దుండగుడి దాడిలో గాయపడిన విషయం తెలిసిందే. వారం రోజుల చికిత్స అనంతరం ఆయన కోలుకున్నారు. తాజాగా ఆ ఘటన గురించి 'టూ మచ్' టాక్ షోలో గుర్తుచేసుకున్నారు. ఆ దాడిని కూడా కొందరు నాటకమని రాశారన్నారు. ఇలాంటి సమాజంలో జీవిస్తున్నామంటూ అసహనం వ్యక్తంచేశారు."డిశ్చార్జ్ అనంతరం ఆసుపత్రి నుంచి నేను నడుచుకుంటూ ఇంటికి వెళ్లడం పెద్ద సంచలనమైంది. ఆసుపత్రిలో రూమ్ నుంచి బయటకు రాగానే ఎదురుగా మీడియా వాళ్లంతా నాకోసం ఎదురుచూస్తున్నారు. ఆ సమయంలో అంబులెన్స్, వీల్ ఛైర్‌లోనో బయటకు వస్తే నాకు తీవ్రంగా గాయాలయ్యాయని అందరూ ఆందోళన చెందుతారు. అలా అనుకోకూడదని నొప్పిగా ఉన్నప్పటికీ నడుచుకుంటూ వచ్చాను. బాగానే ఉన్నానని అభిమానులకు చెప్పడానికి నాకు అంతకంటే మార్గం తెలియలేదు. అందుకే నడుచుకుంటూ వచ్చి కారు ఎక్కాను. కానీ, దాన్ని కూడా కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు. నాపై దాడి జరగలేదని.. అది అంతా నాటకమన్నారు. ఇలాంటి సమాజంలో మనం జీవిస్తున్నాం" అంటూ సైఫ్ అసహనం వ్యక్తంచేశారు.




## తొలి ఆసియా బౌలర్‌గా ఘనత

# రషీద్ ఖాన్ రికార్డు

భారత క్రికెట్ అభిమానులకూ సుపరిచితుడు రషీద్ ఖాన్‌అద్భుతమైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. అఫ్గానిస్థాన్‌కు చెందిన ఈ బౌలర్ ఆసియా క్రికెట్ చరిత్రలో సూపర్ రికార్డు సాధించాడు. ఇప్పటివరకు ఏ బౌలర్‌కు సాధ్యం కాని ఘనత అది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తొలి ఆసియా బౌలర్‌గా నిలిచాడు. ఇంతకీ అదేంటంటే?

తాజాగా బంగ్లాదేశ్‌తో అఫ్గానిస్థాన్ వన్డే సిరీస్ ఆడుతోంది. తొలి వన్డేలో అఫ్గాన్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో రషీద్ ఖాన్ మూడు వికెట్లు తీశాడు. దీంతో వన్డే ఫార్మాట్‌లో 200o వికెట్లు తీసిన తొలి అఫ్గాన్ బౌలర్‌గా నిలిచాడు. కేవలం 115 మ్యాచుల్లోనే ఈ ఘనత సాధించాడు. అతడి తర్వాత మహ్మద్ నబీ (174 మ్యాచుల్లో 176 వికెట్లు) ఉన్నాడు. ఆసియా క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకూ ఎవరూ నమోదుచేయని ఓ ఘనతను రషీద్ సాధించాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అంటే వన్డేలు, టీ20లు. ఈ ఫార్మాట్లలో 200o వికెట్లు, 150o వికెట్లు తీసిన ఏకైక బౌలర్ రషీద్ ఖాన్. ఇటు ఐపీఎల్‌లోనూ 150o వికెట్లు పడగొట్టడం గమనార్హం. అంతర్జాతీయ టీ20ల్లో 179 వికెట్లు, ఐపీఎల్‌లో 158 వికెట్లు తీశాడు.

**బంగ్లాపై అద్భుత విజయం..**

అబుదాబీ వేదికగా అఫ్గానిస్థాన్ - బంగ్లాదేశ్ జట్ల మధ్య తొలి వన్డే జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా 48.5 ఓవర్లలో 221 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ (60), తౌహిద్ హృదోయ్ (56) హాఫ్ సెంచరీలు చేశారు. రషీద్ 3, అజ్మతుల్లా 3, ఘజన్‌ఫర్ 2, ఖరోటె 1 వికెట్ తీశారు. అనంతరం లక్ష్య ఛేదనలో ఓపెనర్ రహ్మతుల్లా గుర్బాజ్ (50), రహ్మత్ షా (50) అర్ధశతకాలతోపాటు అజ్మతుల్లా ఒమర్జాయ్ (40), హష్మతుల్లా షాహిది (33లి) రాణించారు. దీంతో 47.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయిన అఫ్గాన్ 226 పరుగులు చేసి విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో అఫ్గాన్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

# మహిళల ప్రపంచకప్.. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో




మహిళల వన్డే ప్రపంచ కప్ )లో భారత్ - దక్షిణాఫ్రికా మ్యాచ్‌కు విశాఖపట్నం వేదికగా మారింది. వర్షం కారణంగా ఆట ఆలస్యంగా ప్రారంభం కానుంది. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 2.30 గంటలకు టాస్ వేయాల్సి ఉంది. 3 గంటలకు ఆట ప్రారంభం కావాల్సింది. వర్షం తగ్గినప్పటికీ మైదానాన్ని సిద్ధం చేసేందుకు సమయం పట్టింది. మధ్యాహ్నం 3.30 గంటలకు టాస్ వేశారు. దక్షిణాఫ్రికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత భారత్ బ్యాటింగ్ చేయనుంది. సాయంత్రం 4 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది.

వరుసగా రెండు మ్యాచుల్లోనూ గెలిచిన భారత్ హ్యాట్రిక్‌పై కన్నేసింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ 84 పరుగులు చేస్తే వరల్డ్ కప్‌లో 1000 రన్స్ మైలురాయిని అందుకుంటుంది. ఓపెనర్ స్మృతి మంధాన మరో 12 పరుగులు చేస్తే.. ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన మహిళా బ్యాటర్‌గా నిలుస్తుంది. ప్రస్తుతం స్మృతి 16 ఇన్నింగ్స్‌ల్లో 959 పరుగులు చేసింది. ఆస్ట్రేలియాకు చెందిన మాజీ క్రికెటర్ బెలిండా 14 ఇన్నింగ్స్‌ల్లో 970 పరుగులతో టాప్‌లో ఉంది. స్మృతి 41 పరుగులు చేస్తే ఒకే ఏడాదిలో 1000 రన్స్ చేసిన ఏకైక మహిళా క్రికెటర్‌గా అవతరిస్తుంది.

ఇక్కడ తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు 9 మ్యాచుల్లో గెలవగా.. ఛేదనకు దిగిన టీమ్ మూడు మ్యాచుల్లోనే విజయం సాధించింది. 2014 తర్వాత వైజాగ్‌లో జరుగుతోన్న మహిళల అంతర్జాతీయ మ్యాచ్ ఇదే కావడం గమనార్హం.

దక్షిణాఫ్రికాతో తలపడిన గత ఐదు మ్యాచుల్లోనూ టీమ్ఇండియాదే విజయం.

భారత్ తుది జట్టు: ప్రతీకా రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమన్‌జోత్ కౌర్, స్నేహ్ రాణా, క్రాంతి గౌడ్, శ్రీ చరణి.

దక్షిణాఫ్రికా తుది జట్టు: లారా వోల్వార్ట్ (కెప్టెన్), తజ్మిన్ బ్రిట్స్, సునే లూస్, మారిజెన్ కాప్, అనెకె బాష్, సినాలో జాఫ్తా (వికెట్ కీపర్), క్లో ట్రైయాన్, నాడిన్ డిక్లెర్క్, అయాబొంగా ఖాకా, తుమీ సెఖుఖునే, మ్లాబా.

## ఆ అనుభవం మాకు కావాలి..

# రోహిత్‌లా ప్రశాంతంగా ఉంటా: కెప్టెన్ గిల్



భారత క్రికెట్ జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో రోహిత్ శర్మ స్నేహపూర్వక వాతావరణం సృష్టించాడని.. తానూ అదే కొనసాగిస్తానని వన్డే సారథిగా ఎంపికైన శుభ్‌మన్ గిల్ వ్యాఖ్యానించాడు. శుక్రవారం వెస్టిండీస్‌తో రెండో టెస్టు నేపథ్యంలో గిల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా వన్డే సారథ్యంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆస్ట్రేలియాతో అక్టోబర్ 19నుంచి వన్డే సిరీస్ మొదలవనుంది.

"రోహిత్ శర్మ చాలా ప్రశాంతంగా ఉంటాడు. అతడు సారథిగా ఉంటూ జట్టులో నెలకొల్పిన స్నేహపూరిత వాతావరణాన్ని సారథిగా నేనూ కొనసాగిస్తా. చాలామంది బయట నుంచి రకరకాల మాటలు అంటుంటారు. రోహిత్, విరాట్ ప్రస్తుతం వన్డేల్లోనే కొనసాగుతున్నారు. వారిద్దరి భవితవ్యంపై ఊహాగానాలు వస్తున్నాయి. టీమ్ఇండియా కోసం ఎన్నో మ్యాచులు గెలిపించారు. వీరిద్దరూ అద్భుతమైన నైపుణ్యం కలిగిన క్రికెటర్లు. జట్టుకు వారు చాలా అవసరం. వచ్చే వన్డే ప్రపంచ కప్ లక్ష్యంగా వారి సన్నద్ధత జరుగుతోంది" అని గిల్) వ్యాఖ్యానించాడు.

**ప్రతి మ్యాచ్‌లోనూ గెలిచేందుకు..**

మున్ముందు మూడు ఫార్మాట్లలోనూ గిల్‌కే సారథ్య బాధ్యతలు దక్కే అవకాశం ఉంది. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. "భవిష్యత్తులో ఏం జరుగుతుందో చెప్పలేం. నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. అయితే, నేనెప్పుడూ వర్తమానంలో ఉండేందుకే ఇష్టపడతా. అలాగే గతంలో ఏం సాధించాననేది అప్రస్తుతం. ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధించాలనే లక్ష్యంతోనే ముందుకుసాగుతాం. రాబోయే కొన్ని నెలలు మాకు చాలా ముఖ్యం" అని గిల్ తెలిపాడు.

# బీసీసీఐకి వ్యతిరేకంగా పిల్..

## ఢిల్లీ హైకోర్టు అసహనం




: భారత క్రికెట్ బోర్డుకు చెందిన జట్టును 'టీమ్ ఇండియా' అని ప్రసార భారతి సంబోధించడం సరైంది కాదంటూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఇదంతా మీకు, మాకు సమయం వృథా అని పిటిషనర్‌తో ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావుతో కూడిన డివిజన్ బెంచ్ ఈ మేరకు పిటిషన్‌ను తిరస్కరించింది.

బీసీసీఐ ప్రైవేటు సంస్థ అని.. భారత ప్రభుత్వంతో దానికి సంబంధం లేదని న్యాయవాది రీపక్ కన్సాల్ అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. భారత జాతీయ క్రికెట్ జట్టు అని బీసీసీఐ సంబోధించడం వల్ల తప్పుడు ప్రభావం పడుతుందని అందులో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రసార భారతి, ఆల్‌ఇండియా రేడియో వంటి వాటిల్లోనూ బీసీసీఐ టీమ్‌ను 'భారత జట్టు'గా పిలవడం సరైంది కాదని పిటిషనర్ పేర్కొన్నారు. దీనివల్ల ప్రైవేటు సంస్థకు ఆర్థికపరమైన లబ్ధి చేకూరుతోందని అందులో తెలిపారు. అయితే, ఈ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. "ప్రపంచవ్యాప్తంగా క్రీడలకు సంబంధించి పద్ధతి ఎలా ఉందో మీకు తెలుసా? అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ రూల్స్‌పై మీకు అవగాహన ఉందా? ఆ కమిటీలపై కేంద్రం లేదా రాష్ట్రాల జోక్యం ఉండకూడదనేది వారి పాలసీ. కానీ, మీరు (పిటిషనర్) మాత్రం ప్రభుత్వ అధికారులు ఎంపిక చేసిన జట్టే భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించాలని అంటున్నారు. అయితే, ఒలింపిక్ కమిటీ పాలసీపై మీకు అవగాహన ఉందా? గతంలో ఎప్పుడైనా క్రీడా సమాఖ్యల్లో ప్రభుత్వం కలుగజేసుకున్న సందర్భాలు ఉన్నాయా?" అని హైకోర్టు ఘాటుగా ప్రశ్నించింది.

# జడ్డూ - కుల్‌దీప్ ఎఫెక్ట్.. లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్‌పై విండీస్ కసరత్తు





దిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా వెస్టిండీస్‌తో భారత్ రెండో టెస్టు ఆడేందుకు సిద్ధమవుతోంది. శుక్రవారం నుంచి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే మొదటి టెస్టులో ఘన విజయంతో 1-0 ఆధిక్యంలో టీమ్ఇండియా కొనసాగుతోంది. దీంతో సిరీస్‌ను కోల్పోకుండా ఉండాలంటే వెస్టిండీస్‌కు ఈ మ్యాచ్‌లో విజయం అత్యంత అవసరం. ఇప్పుడు ఉన్న జట్టు పరిస్థితిని బట్టి గెలవడం చాలా కష్టమే. తొలి టెస్టులో భారత స్పిన్‌ను ఎదుర్కోవడంలో తీవ్రంగా ఇబ్బందిపడి తక్కువ స్కోరుకే కుప్పకూలింది. ఇన్నింగ్స్ తేడాతో ఓటమిని చవిచూసింది.

రెండో టెస్టులోనైనా విండీస్ కనీసం పోటీ ఇవ్వాలంటే బ్యాటింగ్ విభాగం రాణించడం అత్యంత కీలకం. అలా జరగాలంటే భారత స్పిన్ ఎటాక్‌ను సమర్థంగా ఎదుర్కోవాల్సి ఉంది. అందుకే, ఇప్పుడు స్పిన్ ఆడటంపై దృష్టిసారించింది. మరీ ముఖ్యంగా లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్లను ఎదుర్కోవడంపై విండీస్ భారీగా కసరత్తే చేసిందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఆ జట్టులోని ఎడమ చేతివాటం స్పిన్నర్లు జోమెల్ వారికన్, ఖారీ పియరీతో ఎక్కువగా బంతులు వేయించడం గమనార్హం. తమ జట్టు బ్యాటర్లను తరచూ రొటేట్ చేస్తూ ఆడించారు.

**ఆ ఇద్దరితోనే ప్రమాదం..**

తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో బుమ్రా 3, సిరాజ్ 4, కుల్‌దీప్ 2, సుందర్ 1 వికెట్ తీశారు. రవీంద్రజడేజా కేవలం మూడు ఓవర్లు మాత్రమే సంధించాడు. తీరా, రెండో ఇన్నింగ్స్‌కు వచ్చేసరికి పరిస్థితులు వేగంగా మారిపోయాయి. పది వికెట్లలో ఏడింటిని స్పిన్నర్లే పడగొట్టారు. మరో మూడు వికెట్లను సిరాజ్ తీశాడు. జడేజా (4/54) దెబ్బకు విండీస్ బ్యాటర్లు విలవిల్లాడిపోయారు. కుల్‌దీప్ రెండు వికెట్లు, సుందర్ ఒకటి పడగొట్టాడు. మొత్తం 20 వికెట్లలో సగం స్పిన్నర్లు తీయగా.. మరో సగం పేసర్ల ఖాతాలో పడ్డాయి. అయితే, దిల్లీ పిచ్ ఇటు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటూనే.. స్పిన్నర్లకు సహకరిస్తుందనేది పిచ్ రిపోర్ట్. దీంతో కుల్‌దీప్, రవీంద్ర జడేజా మరింత ప్రమాదకరంగా మారే అవకాశం లేకపోలేదు. దీంతో వారిని ఎదుర్కోవాలంటే విండీస్ ముందున్న ప్రత్యామ్నాయం 'లెఫ్ట్ ఆర్మ్' స్పిన్నర్లతో బ్యాటర్లకు ఎక్కువ ప్రాక్టీస్ చేయించడమే.

**అక్షర్ వస్తే ఇంకా కష్టమే..**

ఇప్పటికే తుది జట్టులో ముగ్గురు స్పిన్నర్లు ఉన్నారు. ఒకవేళ నాలుగో స్పిన్నర్‌ను తీసుకోవాలంటే మాత్రం ఇక అక్షర్ పటేల్ అవుతాడు. అతడు కూడా ఎడమచేతివాటం స్పిన్నరే. ఫ్లైటెడ్ డెలివరీలతో ప్రత్యర్థిని ఇబ్బందిపెడతాడు. బ్యాటింగ్ కూడా చేయగలగడం అతడికి సానుకూలాంశం. అప్పుడు పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డిని పక్కనపెట్టాల్సి ఉంటుంది. ఇప్పటికైతే తుది జట్టు విషయంలో తాము ఎలాంటి మార్పులు చేయడం లేదని అసిస్టెంట్ కోచ్ దస్కతే వెల్లడించిన సంగతి తెలిసిందే.

# వారితోనైనా సరిగ్గా వ్యవహరించండి: అశ్విన్ కీలక వ్యాఖ్యలు



ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత మళ్లీ భారత సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ మరో సిరీస్‌కు సిద్ధమవుతున్నారు. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ కోసం ప్రకటించిన జట్టులో చోటు దక్కించుకున్నారు. కేవలం వన్డేల్లోనే ప్రాతినిధ్యం వహిస్తోన్న వారిద్దరూ ఎలాంటి ప్రదర్శన చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. వచ్చే వన్డే ప్రపంచకప్‌లో ఆడాలనే లక్ష్యంతో వీరిద్దరూ ఉన్నారు. కెరీర్ చివరిదశలో ఉన్న కోహ్లీ, రోహిత్‌లకు సరైన గౌరవం ఇవ్వాలని మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ సూచించాడు. అలాగే ఆసీస్ పర్యటనకు ఎంపికైన హర్షిత్ రాణా పైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

"కాయిన్‌కు ఒకవైపు సెలక్షన్ కమిటీ.. మరోవైపు కోహ్లీ-రోహిత్. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సెలక్షన్ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు అనిపించింది. అయితే, ఇద్దరు సీనియర్ క్రికెటర్లు కెరీర్ చివరిదశలో ఉన్నారు. ఈ సందర్భంగా ఒకేఒక్క మాట చెబుదామనుకుంటున్నా. వారిద్దరి విషయంలోనైనా మెరుగైన రీతిలో వ్యవహరించాలి. అభిమానుల నుంచి ఇలాంటి ఆకాంక్షలు ఉంటాయి. మేనేజ్‌మెంట్ మాత్రం వారు త్వరగా వీడ్కోలు చెప్పాలని కోరుకుంటుంది. దానికి కారణం కొత్త కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలనేదే వారి ఉద్దేశం. ఇలాంటప్పుడే సీనియర్లతో సరైన కమ్యూనికేషన్ ఉండాలి. మీరు భారత్ %ూ% తరఫున ఆడితేనే వరల్డ్ కప్ జట్టులో చోటు ఇస్తామని సమాచారం ఇవ్వండి. దేశవాళీలోనూ ఆడాలని చెప్పండి" అని అశ్విన్ వెల్లడించాడు.

ఎవరూ అలా చేయొద్దు.."హర్షిత్ రాణా గురించి సోషల్ మీడియాలో చాలా చర్చే జరుగుతోంది. అతడి ఎంపిక ఎలా జరిగిందనేది నేనూ తెలుసుకోవాలనుకుంటున్నా. అయితే, రెండు విషయాలు చెబుతా. ఆస్ట్రేలియా గడ్డపై బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్ చేయగల ప్లేయర్ కావాలి. ఏంటి అతడు బ్యాటింగ్ చేస్తాడా? అని మీరు (ఫ్యాన్స్) ఆశ్చర్యపోవచ్చు. కానీ, బ్యాటింగ్ చేయగలడు. ఎనిమిదో స్థానంలో పరుగులు చేసే సత్తా ఉందని మేనేజ్‌మెంట్ నమ్మకంతో ఉంది. అతడి బౌలింగ్‌పై ఎవరికైనా సందేహం ఉంటే మాత్రం కచ్చితంగా అది తప్పేనని చెబుతా. అందుకే, ప్రతి అభిమానిని కోరేదొక్కటే ఎవరూ కూడా వ్యక్తిగతంగా రాణాపై ట్రోల్ చేయొద్దు. తప్పుడు కామెంట్లు చేయొద్దు. కొన్నిసార్లు నమ్మకంతో జట్టులోకి ఎంపిక చేస్తారు. అతడు అర్హుడా? కాదా? అనేది తర్వాత సంగతి. అతడు కీలక పాత్ర పోషిస్తాడా? లేదా?అనేది ఇప్పుడే చెప్పలేం. అందుకే, ఎంపికపై ఎలాంటి బ్యాడ్ కామెంట్లు వద్దు" అని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

# బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే 'స్థానిక' ఎన్నికలకు వెళ్తాం: కాంగ్రెస్

హైదరాబాద్, అక్టోబర్ 09 (భారత శక్తి): బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితర నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. ''రిజర్వేషన్లపై మాకు సంకల్పబలం ఉంది. అందుకే ఇక్కడివరకు చేరుకున్నాం. స్థానిక సంస్థల ఎన్నికలపై కొందరు కోర్టుకు వెళ్లారు. 2018లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన చట్టం ఇప్పుడు



ఓబీసీలకు ఉరితాడుగా మారింది. ఓబీసీలకు మేలు చేద్దామన్న ఆలోచన ఆ పార్టీకి లేదు. మా ప్రభుత్వంపై లేనిపోని అభాండాలు వేస్తున్నారు. మీ అబద్ధాలు నమ్మేందుకు బీసీలు, సంఘాల నేతలు అమాయకులు కాదు. ఏం లెక్కలున్నాయో చెప్పాలని అడిగారు కనుకే కులగణన చేశాం. జీవో ఇచ్చేసి ఎన్నికలకు వెళ్తే దాన్ని కొట్టేసేవారు. అందుకే శాస్త్రీయంగా కులగణన చేపట్టి బిల్లు పాస్ చేశాం. లక్షమందికిపైగా ఉద్యోగులను పంపి వివరాలు సేకరించాం. క్యాబినెట్‌లో, అసెంబ్లీలో తీర్మానం చేశాం. ఆ రోజు బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతికి పంపారు. అక్కడ పెండింగ్‌లో ఉంది. ఆ బిల్లును ఆపిందెవరో కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం చెప్పాలి. ఎవరికి చిత్తశుద్ధి ఉందో.. ఎవరికి లేదో ప్రజలు ఆలోచించాలి. బీసీల బిల్లును భాజపా, భారాస కలిసి అడ్డుకుంటున్నాయి. ఈ నేతల వైఖరి చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. కుట్రలు, కుతంత్రాలు చేస్తుందెవరో అందరికీ తెలుసు. రిజర్వేషన్లకు పరిమితి పెట్టింది భారాస.. బిల్లు ఆపింది భాజపా. ఈ పార్టీల నేతలను ఓబీసీలు ఎప్పటికీ క్షమించరు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకు రాజకీయంగా, కోర్టులో పోరాడతాం'' అని నేతలు మాట్లాడారు.

## తెలంగాణ 'స్థానిక' ఎన్నికల నోటిఫికేషన్ నిలిపివేత: ఎస్ఈసీ ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 09 (భారత శక్తి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల విడుదల చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలిపివేసినట్లు ప్రకటించింది. హైకోర్టు ఆదేశాల మేరకే ఈ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఎన్నికల కోడ్ అమలు, నామినేషన్ల ప్రక్రియను నిలిపివేసినట్లు తెలిపింది. తదుపరి నోటిఫికేషన్ ఇచ్చేవరకు ఎన్నికల ప్రక్రియలన్నీ నిలిపివేసినట్లు ప్రకటించింది.



## 'స్థానిక' ఎన్నికల్లో లబ్ధికి కాంగ్రెస్ చేసిన కుట్రలు విఫలమయ్యాయి

హైదరాబాద్, అక్టోబర్ 09 (భారత శక్తి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ చేసిన కుట్రలు విఫలమయ్యాయని భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే వ్యవహారంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా నాటకాలు ఆపాలన్నారు. ఆరు గ్యారంటీల్లాగే 42 శాతం బీసీ రిజర్వేషన్లూ డ్రామా అని వ్యాఖ్యానించారు. 55 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ ఏనాడైనా బీసీల కోసం పనిచేసిందా? అని ప్రశ్నించారు. హస్తం పార్టీకి చిత్తశుద్ధి ఉంటే జాతీయ నేతలతో దిల్లీ వేదికగా కొట్లాడాలన్నారు. పార్లమెంటులో ఈ మేరకు చట్టం చేయించాలన్నారు. కలిసి వచ్చేందుకు తమ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధమేనని తెలిపారు.

*** కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు: కిషన్‌రెడ్డి**



రేవంత్‌రెడ్డి సర్కారు చేతకానితనం వల్లే హైకోర్టు స్టే విధించిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ప్లాన్‌బీ సిద్ధం చేసుకుని కోర్టులో తూతూమంత్రంగా వాదించారని ఆరోపించారు. బీసీలను హస్తం పార్టీ రాజకీయంగా వాడుకుంటోందని వ్యాఖ్యానించారు. కేంద్రంలో కాంగ్రెస్ ఉన్నప్పుడే సుప్రీం కోర్టు రిజర్వేషన్లపై 50శాతం పరిమితి విధించిందని గుర్తుచేశారు. కనీస అవగాహన లేకుండా రేవంత్ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు.

**మాపై అంభాడాలు వేయొద్దు..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు స్టే విధించేందుకు కాంగ్రెస్ పార్టీనే కారణమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు తమ పార్టీ కట్టుబడి ఉందన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్‌కు పూర్తిగా మద్దతిచ్చినట్లు గుర్తుచేశారు. భాజపా ఎంపీ ఆర్.కృష్ణయ్య ఇంప్లీడ్ పిటిషన్ వేశారని చెప్పారు. గవర్నర్‌కు బిల్లు పంపి 3 నెలలు కూడా ఓపిక పట్టలేదని విమర్శించారు. జీవో ఇచ్చి షెడ్యూల్ ప్రకటించడంలో లోగుట్టు ఏంటని ప్రశ్నించారు. కోర్టు స్టేకు ప్రభుత్వానిదే బాధ్యతని, తమపై అభాండాలు వేయొద్దన్నారు.

## రూ.18 కోట్ల ఘరానా మోసం.. బాధితులపై దాడి..!




పటాన్‌చెరు, అక్టోబర్ 09 (భారత శక్తి): వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరు చెప్పి విద్య అనే మహిళ మోసం చేసిందంటూ బాధితులు పటాన్‌చెరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.18 కోట్ల మేర మోసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. చెవిరెడ్డి పీఏ నుంచి రూ.2 వేల కోట్లు వస్తున్నాయని, కంటైనర్లు కొనాలని కొంత మంది వద్ద, బంగారం ఇస్తానని చెప్పి మరికొంత మంది దగ్గర ఆమె డబ్బులు తీసుకున్నట్లు బాధితులు తెలిపారు. డబ్బులు వసూలు చేశాక సికింద్రాబాద్ పరిధిలోని వారాసిగూడ నుంచి సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరుకు మకాం మార్చిందని వాపోయారు. డబ్బులు ఇవ్వాలని పలుమార్లు అడగ్గా.. అందర్నీ గురువారం రావాలని చెప్పి.. వచ్చిన వారందర్నీ గదిలో పెట్టి దాడి చేయించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడిలో కమలమ్మ అనే బాధితురాలికి తీవ్ర గాయాలు కాగా.. ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతాం: మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్, అక్టోబర్ 09 (భారత శక్తి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్9 అమలుపై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. ఉన్నత న్యాయస్థానం నిర్ణయంతో బీసీల నోటి వద్ద ముద్ద లాగేసినట్లయిందని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. బీసీలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతామన్నారు. కోర్టు తీర్పు కాపీ చూసిన తర్వాత ఎలా ముందుకెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. ''హైకోర్టు తీర్పు కాపీ వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తాం. సుప్రీం కోర్టుకు వెళ్లడంపై నిర్ణయం తీసుకుంటాం. కోర్టులో కేసులు వేయించింది భారత రాష్ట్ర సమితే. భాజపాతో కుమ్మక్కై బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంది. హైకోర్టు స్టే ఇవ్వకుండా ఉండేందుకు ఎంతో ప్రయత్నించాం'' అని వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

*** హైకోర్టు స్టే విధిస్తుందనుకోలేదు: మంత్రి పొన్నం**

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధిస్తుందనుకోలేదని, ఉత్తర్వుల కాపీ అందిన తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం తరఫున హైకోర్టులో వాదనలు బలంగా వినిపించామని, స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో కేంద్ర నిధులు రావడం లేదని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు



కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. భారత రాష్ట్ర సమితి, భాజపా.. హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదో చెప్పాలన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్.. తెలంగాణ హైకోర్టు స్టే

హైదరాబాద్, అక్టోబర్ 09 (భారత శక్తి): స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై హైకోర్టు స్టే విధించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు దాఖలుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు విధించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా హైకోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ఆరు వారాలపాటు నిలిచిపోనుంది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీసీ కులగణనకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని, స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని అన్నారు. ఇంటింటికెళ్లి సర్వే చేశారని, ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో బీసీ జనాభా 57.6శాతం ఉన్నట్లు తేలిందన్న ఆయన.. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని



ప్రభుత్వం ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు కోర్టుకు వివరించారు. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని గుర్తించే.. అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. మరో న్యాయవాది రవివర్మ తన వాదనలు వినిపిస్తూ... రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని వివరించారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## గడువులోగా గవర్నర్ ఆమోదించకపోతే అది చట్టమే: ఏజీ

హైదరాబాద్, అక్టోబర్ 09 (భారత శక్తి): బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ హైకోర్టులో రెండో రోజు వాదనలు కొనసాగుతున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుదీర్ఘ విచారణ జరగ్గా.. గురువారం కూడా వాదనలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీసీ కులగణనకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని, స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని అన్నారు. ఇంటింటికెళ్లి సర్వే చేశారని, ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ''బీసీల జనాభా 57.6 శాతం ఉందనడాన్ని ఎవరూ కాదనడం లేదు. 57.6 శాతం జనాభా ఉన్నా.. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం ఏకగ్రీవంగా



నిర్ణయించింది. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో 42 శాతం ఇవ్వాలని అసెంబ్లీ నిర్ణయించింది. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని అసెంబ్లీ గుర్తించి తీర్మానం చేసింది. గడువులోగా గవర్నర్ ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుంది. తమిళనాడు ప్రభుత్వం, సుప్రీం తీర్పు ప్రకారం నోటిపై చేయనక్కర్లేదు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉంది. ఇది రాష్ట్ర ప్రజల కోరిక. దాన్ని అసెంబ్లీ ఆమోదించింది. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగింది. సర్వేలో అన్ని కులాల లెక్కలు తెలిశాయి. బీసీల్లోని సబ్ కేటగిరీల వారీగా వివరాలు సర్వేలో తేలాయి. అగ్రవర్ణాల లెక్కలు కూడా బయటకు వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారు. అది తప్పు'' అని ఏజీ పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రతులను ధర్మాసనం ముందుంచారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత న్యాయస్థానాల జోక్యం ఉండబోదని వాదించారు. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు కూడా స్పష్టం చేసినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.

## ఆర్టీసీ బస్ భవన్ వద్ద భారత రాష్ట్ర సమితి నేతల నిరసన

హైదరాబాద్, అక్టోబర్ 09 (భారత శక్తి): హైదరాబాద్‌లో బస్సు ఛార్జీల పెంపును నిరసిస్తూ మాజీ మంత్రులు, భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు, సబితా ఇంద్రారెడ్డి, పార్టీ నేతలు ఆర్టీసీ బస్ భవన్ వద్దకు చేరుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.









## తొలి దశ హ్యామ్ రోడ్ల నిర్మాణానికి రూ.10,986 కోట్లు




హైదరాబాద్, అక్టోబర్ 09 (భారత శక్తి): రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణం చేపడతామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. హ్యామ్ రోడ్ల నిర్మాణంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి సచివాలయంలో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మొదటి దశలో రూ.10,986 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు కోమటిరెడ్డి చెప్పారు. మొదటి దశ రోడ్ల నిర్మాణానికి వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామన్నారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రెండు వరుసల హ్యామ్ రోడ్లు.. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి నాలుగు వరుసల రోడ్ల నిర్మాణం చేస్తామని వివరించారు.

# శత్రు డ్రోన్లను వెతికి వేటాడే... 'సాక్షమ్'

ఢిల్లీ, అక్టోబర్ 09 (భారత శక్తి) : సరిహద్దుల్లో శత్రు దేశాల నుంచి డ్రోన్ల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో, వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత సైన్యం కీలక చర్యలు చేపట్టింది. పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'సాక్షమ్' అనే అత్యాధునిక కౌంటర్ డ్రోన్ వ్యవస్థను కొనుగోలు చేసే ప్రక్రియను ప్రారంభించింది. 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తితో ఘజియాబాద్‌లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఈ వ్యవస్థను రూపొందించింది. ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన దాదాపు 400 డ్రోన్లను భారత భద్రతా దళాలు విజయవంతంగా నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత, డ్రోన్లను ఎదుర్కోవడానికి ఒక పటిష్టమైన వ్యవస్థ అవసరాన్ని సైన్యం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే 'సాక్షమ్' కొనుగోలుకు ఫాస్ట్ ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ (FTP) విధానంలో ఆమోదం తెలిపింది. రాబోయే ఏడాదిలోగా ఈ వ్యవస్థను అన్ని సైనిక క్షేత్రాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో సైన్యం కేవలం భూభాగంపైనే దృష్టి సారించేది. కానీ ఆధునిక యుద్ధ తంత్రంలో భాగంగా, భూమికి 3,000 మీటర్ల (10,000 అడుగుల) ఎత్తు వరకు ఉన్న గగనతలాన్ని కూడా 'వ్యూహాత్మక యుద్ధ క్షేత్రం'గా పరిగణిస్తున్నారు. ఈ ప్రాంతంలో శత్రు డ్రోన్లు, విమానాలను గుర్తించి, వాటిని నాశనం చేస్తూనే.. మన వైమానిక దళాలకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడటమే 'సాక్షమ్' ప్రధాన లక్ష్యమని రక్షణ శాఖ అధికారులు వివరించారు. 'సాక్షమ్' వ్యవస్థ ఒక మాడ్యులర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్‌గా పనిచేస్తుంది. ఇది శత్రు డ్రోన్లను నిజ సమయంలో గుర్తించడం, ట్రాక్ చేయడం, వాటిని నిర్వీర్యం చేయడం వంటి పనులను చేస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేసే ఈ వ్యవస్థ, ముప్పును ముందుగానే పసిగట్టి కమాండర్లకు వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు సహకరిస్తుంది. సెన్సార్లు, సాఫ్ట్‌కిల్, హార్డ్‌కిల్ ఆయుధ వ్యవస్థలను ఒకే గొడుగు కిందకు తెచ్చి, గగనతలంలో పూర్తి స్థాయి భద్రతను అందిస్తుంది. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-పాలస్తీనా వంటి ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ల పాత్ర పెరిగిన తరుణంలో, భారత సైన్యం ఈ వ్యవస్థను సమకూర్చుకోవడం వ్యూహాత్మకంగా ఎంతో కీలకమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సాహిత్యంలో హంగేరియన్ రచయితకు నోబెల్ ప్రైజ్

నోయిడా, అక్టోబర్ 9 : సాహిత్య రంగంలో ఈ ఏడాది నోబెల్ బహుమతి హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నహోర్కైని వరించింది. ఆయన విలక్షణమైన, దార్శనిక రచనలకు ఈ అత్యున్నత పురస్కారం దక్కినట్లు స్వీడిష్ అకాడమీ గురువారం అధికారికంగా ప్రకటించింది. ప్రపంచ వినాశనం వంటి తీవ్ర భయానక పరిస్థితుల మధ్య కూడా కళకు ఉన్న అపారమైన శక్తిని తన రచనల ద్వారా బలంగా చాటి చెప్పినందుకు గాను లాస్లోకు ఈ గౌరవం అందిస్తున్నట్లు నోబెల్ కమిటీ తన ప్రకటనలో పేర్కొంది. ఆయన సాహిత్యం సమకాలీన ప్రపంచంలోని సంక్లిష్టతలను, మానవ అస్తిత్వ వేదనను వినూత్న శైలిలో ఆవిష్కరిస్తుందని




ప్రశంసించింది. లాస్లో క్రాస్నహోర్కై తన రచనలతో ఆధునిక సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు నోబెల్ బహుమతితో ఆయన కీర్తి విశ్వవ్యాప్తమైంది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు కాపీ రాగానే

## సుప్రీంకు వెళ్లే యోచనలో రేవంత్ సర్కారు

హైదరాబాద్, అక్టోబర్ 09 (భారత శక్తి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్9పై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. అయితే, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరతామని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పుతో బీసీ వర్గాలు ఏమాత్రం నిరాశ చెందవద్దని, ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ అంశంపై న్యాయపరంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీహరి మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఈ చారిత్రక నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. అయితే, ప్రతిపక్షాలు దీన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. "ఈ కేసు వేసింది బీఆర్ఎస్ పార్టీనే. బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకోవాలనే దురుద్దేశంతో బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ఈ కుట్రకు పాల్పడింది" అని ఆయన విమర్శించారు. ప్రభుత్వం తరపున హైకోర్టులో బలమైన వాదనలు వినిపించినప్పటికీ, స్టే రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తదుపరి అనుసరించబోయే వ్యూహంపై మంత్రి శ్రీహరి స్పష్టతనిచ్చారు. హైకోర్టు జారీ చేసిన తీర్పు పూర్తి కాపీ చేతికి అందిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం, హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేయాలా లేదా ఇతర న్యాయపరమైన చర్యలు చేపట్టాలా అనే విషయంపై తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు. బీసీల సామాజిక న్యాయం కోసం ఎంతవరకైనా పోరాడతామని, ఈ రిజర్వేషన్ల అమలు తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. మరోవైపు, జీవో 9పై హైకోర్టు స్టే విధించడం రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల్లో ఆందోళనను రేకెత్తించింది. ఈ పరిణామం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కావడానికి కారణమవుతుందేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని సామాజిక న్యాయానికి సంబంధించిన అంశంగా భావిస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు మాత్రం ప్రభుత్వ నిర్ణయాన్ని మొదటి నుంచి విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం తీసుకోబోయే తదుపరి అడుగుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీసీ సంఘాలు మాత్రం ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తూ, రిజర్వేషన్ల అమలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్నాయి.

# చదువుకున్న ముస్లిం మహిళలే టార్గెట్..

## జైషే మహమ్మద్ సరికొత్త ఎత్తుగడ!

పాకిస్తాన్, అక్టోబర్ 09 : పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ తన కార్యకలాపాలను విస్తరించేందుకు సరికొత్త, ప్రమాదకరమైన కుట్రకు తెరలేపింది. ఇప్పటివరకు యువకులనే లక్ష్యంగా చేసుకున్న ఈ సంస్థ.. తాజాగా విద్యావంతులైన ముస్లిం మహిళలను ఉగ్రవాదం వైపు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోందని భారత నిఘా వర్గాలు సంచలన విషయాలు వెల్లడించాయి. మతపరమైన ప్రసంగాలు, భావోద్వేగపూరిత సందేశాలతో వారిని బ్రెయిన్‌వాష్ చేసి తమ నెట్‌వర్క్‌లో చేర్చుకోవడానికి పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నట్లు గుర్తించాయి. జైషే మహమ్మద్‌కు అనుబంధంగా పనిచేసే 'జమాతుల్ ముమినాత్' అనే సంస్థ ఈ నియామకాల్లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ సంస్థ 2004 నుంచే చురుకుగా ఉన్నప్పటికీ, ఇటీవల తన కార్యకలాపాలను ముమ్మరం చేసింది. ముఖ్యంగా జమ్మూ కశ్మీర్, ఉత్తరప్రదేశ్, దక్షిణ భారతదేశంలోని పట్టణ ప్రాంతాల్లో నివసించే చదువుకున్న మహిళలను లక్ష్యంగా చేసుకుంది. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలతో పాటు మదర్సాల నెట్‌వర్క్‌ను ఉపయోగించుకుని చిన్న చిన్న గ్రూపులుగా ఏర్పడి ప్రచారం నిర్వహిస్తోంది. ఉర్దూ భాషలో ముద్రించిన ప్రచార సామగ్రిలో మక్కా, మదీనా చిత్రాలు, ఖురాన్‌లోని శ్లోకాలను వాడుతూ మహిళలను ఆకర్షిస్తున్నారు. "ఈ వ్యవస్థ అల్లాహ్ ఇచ్చింది", "ఈ వెలుగు ప్రపంచమంతా వ్యాపిస్తుంది" వంటి భావోద్వేగ నినాదాలతో వారిని ప్రలోభాలకు గురిచేస్తున్నారని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. హిజాబ్ ధరించడం, ప్రార్థనలు చేయడం ద్వారానే మతానికి సేవ చేసినట్లు అవుతుందని నమ్మించి, వారిని ఉగ్ర కార్యకలాపాల వైపు మళ్లిస్తున్నట్లు తేలింది. గతంలో భారత సైన్యం నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ ఆక్రమిత కశ్మీర్, పంజాబ్ ప్రావిన్సులలో జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్‌లకు చెందిన తొమ్మిది ప్రధాన ఉగ్రవాద శిబిరాలను మన బలగాలు ధ్వంసం చేశాయి. ఈ దాడుల తర్వాత ఉగ్ర సంస్థలు తమ వ్యూహాన్ని మార్చుకున్నాయి. భవిష్యత్తులో భారత్ నుంచి ఇలాంటి దాడులను ఊహించి, తమ స్థావరాలను పాకిస్థాన్‌ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లోని కఠినమైన, దుర్భేద్యమైన ప్రాంతాలకు రహస్యంగా తరలిస్తున్నాయని నిఘా వర్గాలు గుర్తించాయి. అయితే, ఉగ్రవాదులు ఎంత దూరం వెళ్లినా తమ ప్రతీకార చర్యల నుంచి తప్పించుకోలేరని భారత సైనిక వర్గాలు స్పష్టం చేశాయి. గత వారం భారత ఆర్మీ చీఫ్ మాట్లాడుతూ.. పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపకపోతే, ఆ దేశం ప్రపంచ పటం నుంచే కనుమరుగయ్యే ప్రమాదం ఉందని తీవ్రస్థాయిలో హెచ్చరించిన విషయం తెలిసిందే.

# రైతుకు ధర దక్కాలి... వినియోగదారుడికి ధర తగ్గాలి... ఇదే మన లక్ష్యం

అమరావతి, అక్టోబర్ 09 (భారత శక్తి) :"రైతు పండించిన పంటకు సరైన ధర దక్కాలి, అదే సమయంలో ఆ పంటను కొనుగోలు చేసే వినియోగదారుడిపై అధిక భారం పడకూడదు. ఈ రెండింటినీ సమన్వయం చేయడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు ఈ దిశగా కలిసి పనిచేసి, రైతులు, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు సచివాలయంలో వ్యవసాయ, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి అచ్చెన్నాయుడు, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు.

*** మార్కెట్ యార్డుల ఆధునికీకరణకు మాస్టర్ ప్లాన్**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 218 వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్రమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డుల పరిధిలోని ఖాళీ స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "మార్కెట్ యార్డుల్లో కోల్డ్ చైన్ వ్యవస్థలు, అగ్రి ప్రాసెసింగ్ యూనిట్లు వంటివి ఏర్పాటు చేయాలి. దీనివల్ల పంట నిల్వ సామర్థ్యం పెరిగి, రైతులకు మెరుగైన ధర లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. రైతు బజార్లను పూర్తిస్థాయిలో ఆధునికీకరించాలని, పట్టణ ప్రాంతాల్లో అవసరమైన భూమిని అంచనా వేయాలని చెప్పారు. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలించాలని తెలిపారు. నిధుల సమీకరణ కోసం మార్కెట్ కమిటీలు, రైతు బజార్లను కలిపి ఒక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవల పత్తికొండలో టమాటో ధరలు పడిపోయిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అలాంటి పరిస్థితుల్లో పంటను నేరుగా రైతు బజార్లకు తరలించి ప్రజలకు అందుబాటు ధరలకు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు.

*** రసాయనాలకు చెక్.. సేంద్రియ సాగుకు జై**

రసాయన ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వాడకంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. "ఎక్కువ యూరియా వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందనే అపోహతో రైతులు భూసారాన్ని దెబ్బతీస్తున్నారు. ఈ ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యం కూడా పాడవుతోంది. ఈ విధానానికి స్వస్తి పలకాలి" అని అన్నారు. 2026 ఖరీఫ్ నాటికి సేంద్రీయ సాగును గణనీయంగా పెంచేలా, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేలా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. భూసారాన్ని పెంచే పోషకాలపై దృష్టి సారించి, ప్రకృతి సేద్యం వల్ల కలిగే ఆర్థిక, ఆరోగ్య ప్రయోజనాలను రైతులకు వివరించాలని చెప్పారు. రైతులకు అన్ని రకాల సేవలు అందించేలా రైతు సేవా కేంద్రాలను పునర్వ్యవస్థీకరించాలని తెలిపారు.

*** రబీకి పక్కా ప్రణాళిక.. ఎరువుల పంపిణీపై కఠిన వైఖరి**

రబీ సీజన్‌కు ఎరువుల కొరత లేకుండా చూడాలని, పంపిణీలో పారదర్శకత పాటించాలని సీఎం స్పష్టం చేశారు. అధికారులు రబీకి 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ, "భూసార పరీక్షల నివేదికల ఆధారంగా రైతులకు ఎంత ఎరువు అవసరమో నిర్దేశించాలి. సాగు విస్తీర్ణాన్ని బట్టి సరఫరా జరగాలి. ఆధార్ ఆధారితంగానే యూరియా పంపిణీ చేసి, అక్రమ రవాణాను అరికట్టాలి. ప్రతి రైతు, కౌలు రైతుకు ఎంత యూరియా ఇచ్చారనే దానిపై పక్కా రికార్డులు నిర్వహించాలి" అని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది ధాన్యం సేకరణ లక్ష్యం గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికంగా 51 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్దేశించినట్లు అధికారులు తెలపగా, రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు.

*** ప్రత్యామ్నాయ పంటలు.. అనుబంధ రంగాలపై దృష్టి**

ఈ సమీక్షలో, ప్రధాని ప్రారంభించనున్న 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'పై కూడా చర్చించారు. ఈ పథకం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. సెరీకల్చర్ (పట్టు పరిశ్రమ) రంగంలో కర్ణాటకతో పోలిస్తే ఏపీ వెనుకబడి ఉండటంపై విశ్లేషణ చేయాలన్నారు. పట్టు ఉత్పత్తి యంత్రాలను ఎంఎస్ఎంఈల ద్వారా సబ్సిడీపై అందించాలని, ఈ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం కూడా తీసుకోవాలని చెప్పారు. ఉల్లి, టమాటో, మిర్చి వంటి పంటల విషయంలో ధరలు పడిపోకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో జీలుగు బెల్లం, వెదురు ఉత్పత్తులను అరకు కాఫీ తరహాలో ప్రోత్సహించాలని, పుట్టగొడుగుల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సందర్భంగా 202526 ఆర్థిక సంవత్సరానికి వివిధ పంటల మద్దతు ధరల పోస్టర్‌ను ముఖ్యమంత్రి విడుదల చేశారు.

# స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్.. గెలిస్తేనే పలుకుబడి

హైదరాబాద్, అక్టోబర్ 09 (భారత శక్తి) : స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సొంత పార్టీ నేతలకు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేయడంతో సమానమని, అంతకంటే నీచమైన పని మరొకటి ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులతో ఈరోజు ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "నాకు ఎలాంటి గ్రూపులూ లేవు, బీజేపీయే నా గ్రూప్. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసమే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి" అని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి నాయకుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు తమ సొంత గ్రామాల్లో, మండలాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే వారికి గౌరవం, పలుకుబడి ఉంటాయని తేల్చిచెప్పారు. అభ్యర్థుల ఎంపికపై మాట్లాడుతూ, "గెలుపు అవకాశాలే ప్రామాణికంగా సర్వే నివేదికల ఆధారంగా రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను ప్రకటిస్తుంది. ఈ విషయంలో నా అభిప్రాయం మాత్రమే అంతిమం కాదు" అని స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, టిక్కెట్లు ఆశించే వారు నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి గురించి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వమే నిధులు అందిస్తోందని బండి సంజయ్ అన్నారు. "దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు నిధులిచ్చిన ఏకైక ఎంపీని నేనే. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు నయా పైసా ఇవ్వడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కేంద్ర నిధులను దారి మళ్లించి పల్లెలను నాశనం చేసింది" అని ఆయన ఆరోపించారు. అటువంటప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు ఏం ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికి మూడుసార్లు వెళ్లి ఓటు అభ్యర్థించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# ఐరాస భద్రతామండలిలో భారత్ స్థానం పొందాలి: బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్

ఢిల్లీ, అక్టోబర్ 09 (భారత శక్తి) : ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం దక్కాలన్న వాదనకు బ్రిటన్ నుంచి బలమైన మద్దతు లభించింది. ప్రపంచ వేదికపై భారత్ తన 'సరైన స్థానాన్ని' పొందాలని యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ గురువారం స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఢిల్లీలోని రాజ్‌భవన్‌లో సమావేశమైన అనంతరం ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సాధిస్తున్న అద్భుతమైన అభివృద్ధిని, అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించగల సామర్థ్యాన్ని స్టార్మర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "భద్రతా మండలిలో భారత్ తన హక్కుగా పొందాల్సిన స్థానాన్ని దక్కించుకోవడాన్ని మేము చూడాలనుకుంటున్నాం" అని ఆయన అన్నారు. భారత్ శాశ్వత సభ్యత్వానికి ఇప్పటికే అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, రష్యా వంటి దేశాలు మద్దతు తెలుపగా, ఇప్పుడు యూకే కూడా అదే బాటలో నిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన భారత పర్యటన ఉద్దేశాన్ని వివరిస్తూ, గత దశాబ్ద కాలంలోనే అతిపెద్ద వాణిజ్య ప్రతినిధి బృందంతో తాను ఇక్కడికి వచ్చినట్లు స్టార్మర్ తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య భాగస్వామ్యాన్ని రెట్టింపు చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సాంకేతికత, ఆవిష్కరణల రంగాల్లో భారత్, యూకేలు ప్రపంచ నాయకులుగా కలిసి నిలుస్తున్నాయని చెప్పారు. ఈ పర్యటనలో భాగంగా యూకేలో బాలీవుడ్ చిత్రాల నిర్మాణానికి సంబంధించి ఒక ఒప్పందం కుదిరిందని కూడా ఆయన ప్రకటించారు. ఇదే సమయంలో, గాజాలో శాంతి ఒప్పందం మొదటి దశకు చేరుకోవడం పట్ల స్టార్మర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ఎంతో ఉపశమనం కలిగించే క్షణమని, ఈ శాంతి ప్రణాళిక పూర్తిస్థాయిలో అమలు కావడానికి యూకే మద్దతుగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# గ్రూప్-1 రగడ... ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత పోరాట ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 09 (భారత శక్తి) తెలంగాణలో గ్రూప్1 నియామకాల వ్యవహారంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు వరుస ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గ్రూప్1 అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ నెల 15న డివిజన్ బెంచ్ వెలువరించబోయే తీర్పు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుందని కవిత పేర్కొన్నారు. అందుకే, ఆ రోజు వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగించేందుకు వివిధ కార్యక్రమాలను రూపొందించినట్లు ఆమె స్పష్టం చేశారు. విద్యార్థి అమరవీరుల సాక్షిగా తమ పోరాటాన్ని నిన్ననే ప్రారంభించామని ఆమె గుర్తుచేశారు. గ్రూప్1 నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ఫలితాలు వెలువడే వరకు ప్రతి దశలోనూ ప్రభుత్వం తప్పులు చేసిందని కవిత తీవ్రంగా విమర్శించారు. ఈ అంశాన్ని తాను శాసనమండలిలో ప్రస్తావించినప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

# 75 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన మల్‌రెడ్డి రాంరెడ్డి

ఎల్బీనగర్, అక్టోబర్ 09 (భారత శక్తి): ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేట్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో రూ.75 లక్షల జిహెచ్ఎంసి నిధులతో రోడ్ నెంబర్ 2, 4 మధ్య రోడ్డు అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ కాలనీ అధ్యక్షుడు పెంటా రెడ్డి హాజరయ్యారు..ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ, ఆర్టీసీ కాలనీలో సుమారు 75 లక్షల జిహెచ్ఎంసి నిధులతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించడం ఆనందంగా ఉంది. కాలనీ అధ్యక్షుడు పెంటారెడ్డి కృషి ఉంది. గత 2 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కీ గౌడ్ సహకారంతో నియోజక వర్గంలో సుమారు 150 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాం. కేసీఆర్ హయాంలో ఎల్బీనగర్ లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు.పార్టీలకు అతీతంగా ప్రజల అభివృద్ధే మా లక్ష్యం. కాలనీ ప్రజలు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రోడ్ల సమస్యకు ఇప్పుడు పూర్తి పరిష్కారం లభించనుంది.గతంలో రేవంత్ రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు 96 లక్షల ఎంపీ నిధులతో డ్రైనేజీ పనులు పూర్తి చేశామని గుర్తు చేశారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక సంస్థలకు సరైన ప్రాధాన్యం, నిధులు వస్తున్నాయి. ప్రతి ప్రాంతంలో సమాన అభివృద్ధి జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ లక్ష్యం.నియోజక వర్గంలో ప్రతి కాలనీలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని అన్నారు.కేసీఆర్ పాలనలో స్థానిక సంస్థలను పట్టించుకునే పాపాన పోలేదని విమర్శించారు.



కానీ ఇప్పుడు గ్రామాల నుండి పట్టణాల వరకు సమాన అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. కార్పొరేటర్ నాయికోటి పవన్ మాట్లాడుతూ,ఆర్టీసీ కాలనీలో 75 లక్షల జిహెచ్ఎంసి నిధులతో రోడ్ల పనులు ప్రారంభించడం ప్రజల దీర్ఘకాల కోరిక నెరవేర్చినట్లయింది. ఈ అభివృద్ధి కార్యక్రమానికి మల్‌రెడ్డి రాంరెడ్డి అందించిన సహకారం అమూల్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కిషోర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు పెంటారెడ్డి, కాంగ్రెస్ నాయకులు షరీఫ్, జహంగీర్ బాబు గౌడ్, కృష్ణారెడ్డి, సామలేటి సాయి,తిగుళ్ల యాదగిరి, మారుపాకల సాంబయ్య గౌడ్, కల్వకుంట్ల శశిధర్ రెడ్డి,మహేష్ రెడ్డి, విశ్వేశ్వరరావు, మునగాల రమేష్, భువనగిరి గోవర్ధన్ గుప్తా, పందుల లక్ష్మయ్య, మూల కిరణ్ కుమార్ గౌడ్, శివకుమార్ చారి, లక్ష్మీనారాయణ గౌడ్, రమేష్ సాగర్, రవీంద్రనాథ్, కళ్ళు సంజీవరెడ్డి, ఎంఎన్ రెడ్డి, నరసింహ చారి రుద్ర సత్తయ్య, కళ్ళు మోహన్ రెడ్డి ఇతర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓనెక్స్ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపిన పేరూరు బాలకృష్ణ

ఎల్బీనగర్, అక్టోబర్ 09 (భారత శక్తి): ఓనెక్స్ ఎడ్యుటెక్ నూతన కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధికార ప్రతినిధి పేరూరు బాలకృష్ణ ఆ సంస్థ ప్రతినిధులు జయసూర్య, ఫణి కుమార్ లకు శుభాకాంక్షలు తెలిపారు. సాంకేతిక విద్యా రంగంలో వారు చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు.రాబోయే రోజుల్లో దక్షిణ భారత దేశంలో మరిన్ని శాఖలు తెరిచి విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇవ్వాలని వారిని ఆయన కోరారు. అలాగే మునుముందు సాంకేతిక రంగంలో జరిగే విప్లవాత్మక మార్పులు వాటి పరిణామాల గురించి సంస్థ ప్రతినిధులు



ఆయనకు వివరించారు.... ఏ ఏ రంగాల్లో తాము శిక్షణ ఇస్తున్నామో ఓనెక్స్ ఎడ్యుటెక్ ప్రతినిధులు వివరించారు.

## ముంపు కాలనీలకు పరిష్కారం కోసం భారీ స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మించాలి

**: ఈటల రాజేందర్**

ఎల్బీనగర్, అక్టోబర్ 09 (భారత శక్తి): ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్లో ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం చేయాలని బి.ఎన్.రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకురావడంతో గురువారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ముంపు కాలనీలలో ఎంపీ పర్యటించారు. గత కొన్ని రోజులు కురిసిన భారీ వర్షాలతో వినూత్న కాలనీ,గాంధీ నగర్ సౌత్, అఖిలాండేశ్వరి కాలనీ, స్నేహమయి నగర్ కాలనీ,పివిఆర్ కాలనీ తదితర పరిసర కాలనీలో ముంపుకు గురైన నేపథ్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డిలకు సమస్యను వివరించి ముంపు సమస్య ప్రాంతంలో తిప్పి చూపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, అడవి ప్రాంతం నుంచి భారీ వరద రావడంతో అడ్డుగా ఉన్న కట్ట తెగి వినూత్న కాలనీలో కుండా వరద నీరు ప్రవేశించిందని, తద్వారా వినూత్న నగర్, గాంధీనగర్, సౌత్ అఖిలాండేశ్వరి కాలనీ, స్నేహమయి నగర్, పివిఆర్ కాలనీ, పద్మావతి కాలనీలు నీట మునిగాయన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం భారీ స్ట్రామ్



వాటర్ డ్రైన్ నిర్మాణం చెయ్యడం ద్వారా వరదను అరికట్టవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ ముంపుకు గురైన కాలనీలలో పర్యటించి కాలనీవాసులతో సమస్యను అడిగి తెలుసుకున్నారు.ఈ సమస్యలకు సంబంధించిన జలమండలి, జిహెచ్ఎంసి, ఇరిగేషన్, హైడ్రా అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్య శాశ్వత పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. అనంతరం హరిహరపురం కాప్రాయి చెరువు పరిశీలించడం జరిగింది. శివారు ప్రాంతంలో పర్యటించి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మించుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు,జలమండలి జిఎం మహేందర్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ రమేష్ బాబు, డిఈ దామోదర్ రావు,ఇరిగేషన్ డిఈ శుక్లజ, జలమండలి డీజీఎం రాజగోపాల్, ఏఈ సతీష్, ఇంజనీరింగ్ ఏఈ కార్తీక్, జలమండలి మేనేజర్ భవ్య కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు,నాయకులు,తదితరులు ఉన్నారు.

## ఉత్తరాంధ్రపై జగన్‌ది కపట ప్రేమ

**: చింతకాయల విజయ్**

నర్సీపట్నం, అక్టోబర్ 09 (భారత శక్తి): ఉత్తరాంధ్రపై ప్రేమ ఉన్నట్లు నటిస్తూ మాజీ సీఎం జగన్ అసత్యాలు మాట్లాడారని స్పీకర్ అయ్యన్న పాత్రుడు కుమారుడు విజయ్ విమర్శించారు. జగన్ నర్సీపట్నం పర్యటనపై ఆయన మీడియాతో మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ స్థలంలో రాజధాని కట్టాలని గతంలో జగన్ ఆలోచించారని, ఇదే విషయంపై గతంలో ఎల్.వి. సుబ్రమణ్యంను ఆయన అడిగారని అన్నారు. అలాంటి వ్యక్తి స్టీల్‌ప్లాంట్‌పై మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. పీపీపీ విధానం అంటే ఏంటో కూడా జగన్‌కు తెలియదని, డబ్బులన్నీ అమరావతికే పెడుతున్నారంటూ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆక్షేపించారు.

# భారత శక్తి చెప్పిందే జరుగుతోందా..?

**తెలంగాణ ఆర్టీసీ సంస్థని ప్రైవేట్ పరం చేయడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతోంది అన్న అనుమానం వ్యక్తం చేస్తూ భారత శక్తి దినపత్రిక ఇదివరకే ఒక సంచలన కథనాన్ని ప్రచురించిన విషయం విధితమే. ప్రైవేట్ ట్రావెల్స్ కు కొమ్ము కాస్తూ ఆర్టీసీ ఆస్తులను కొల్లగొట్టేందుకు భయంకరమైన యత్నం జరుగుతోందని ఆ కథనంలో మేము వెల్లడించాం.. ఇప్పుడు అది నిజమవుతోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి వినిపిస్తున్నాయి. నిరుపేద సామాన్య ప్రజలకు పుష్పక విమానం లాంటి ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగానే చార్జీల పెంపు వ్యవహారం.. పెరిగిన చార్జీలను భరించలేక అందరూ ఆర్టీసీపై అసహ్యం ఏర్పరచుకుంటారు.. దీనిని ఒక కారణంగా చూపుతూ ప్రభుత్వం ఆర్టీసీ సంస్థను అమ్మేస్తుంది.. ఆయిల్ రేట్లు పెరిగాయని జీతభత్యాలు ఇవ్వలేకపోతున్నామని ఏవేవో కారణాలు చెబుతూ ఆర్టీసీని అమ్మేసేందుకు కుట్ర జరుగుతోంది అన్నది వాస్తవం.. అంతేకాకుండా వేలకోట్ల విలువైన ఆర్టీసీ అవస్తులను ప్రైవేటు వాళ్లకి అమ్మేందుకు కూడా ప్రభుత్వం సిద్ధమైందన్నది తెలుస్తోంది.. ఇప్పటికే పురుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ఆర్టీసీకి చెందిన స్థలాన్ని ప్రైవేటు వాళ్లకి అతి తక్కువ ధరకు లీజుకు ఇచ్చిన సంగతి తెలిసిందే.. ఆ విధంగా లీజుకు ఇచ్చినందుకు గాను ప్రభుత్వ పెద్దలకు భారీ ఎత్తున నజరానా కమిషన్లు దొరికాయి అన్నది విశ్లేషకుల వాదన. ఇక రాజకీయ గురువు అయిన చంద్రబాబు మార్గంలోనే ఇక్కడ శిష్యుడు రేవంత్ రెడ్డి కూడా పయనిస్తున్నాడు అన్నది విశ్లేషకులు విమర్శిస్తున్నారు.. తెలంగాణలోని విలువైన ఆర్టీసీ ఆస్తులను సైతం ప్రైవేటు వారికి కట్టబెట్టి దానికి బదులుగా కమిషన్లు కొట్టేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని మేధావులు విశ్లేషకులు బహిరంగంగానే విమర్శిస్తూ ఉన్నారు.. చార్జీల పెంపు అనే అంశాన్ని పునర్ ఆలోచించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని "ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ తీవ్రంగా హెచ్చరిస్తోంది"**



**( స్పెషల్ కరస్పాండెంట్ )**

హైదరాబాద్, అక్టోబర్ 09 (భారత శక్తి) : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్.టి.సీ) ఇటీవల ఆమోదించిన ఛార్జీల పెంపు సామాన్య ప్రజానికాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఇప్పటికే పెరిగిన ద్రవ్యోల్బణం, పెట్రోల్, డీజిల్ ధరల భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఇది మరింత ఆర్థిక భారం కావడమే కాకుండా, వారి నిత్యజీవితాన్ని అస్తవ్యస్తం చేస్తోంది.

**విపక్షాల స్పందన :**

ఛార్జీల పెంపుపై విపక్ష పార్టీలు తీవ్రంగా స్పందిస్తున్నాయి. ప్రభుత్వ వైఖరిని "ప్రజావ్యతిరేక నిర్ణయం"గా అభివర్ణిస్తూ, ఇది సామాన్యులపై ఆర్థిక దాడిగా పేర్కొంటూ.. వెంటనే ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రాంతాల్లో ధర్నాలు, ర్యాలీలు నిర్వహించాయి.. ఈ నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం చూశాం..

**సామాన్యుల వ్యథలు :**

ప్రతిరోజూ ఆర్.టి.సీ బస్సులపై ఆధారపడే విద్యార్థులు, ఉద్యోగస్తులు, రైతులు, సామాన్య, నిరుపేద ప్రజలు వీరందరికీ ఈ ఛార్జీల పెంపు ఒక కొత్త భారంగా మారింది.

కొంతమంది ప్రజలు ఇప్పటికే ప్రయాణాలను తగ్గించుకునే స్థితికి దిగజారాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి..నిజంగా ఇది వాంఛనీయం కాదు.. పలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ రవాణా లేకపోవడం మరింత కష్టాలను పెంచుతోంది.

చిన్నదుకాణదారులు, చిరు వ్యాపారులు కూడా తమ వ్యాపారాలకు ఇది ప్రతికూల ప్రభావం చూపుతోందని వాపోతున్నారు.

**ప్రభుత్వం వాదన :**

దీన్ని సమర్థించుకుంటూ ప్రభుత్వం ఏమి చెబుతోంది అంటే..ఇంధన ధరలు పెరగడం, నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్ల ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని చెబుతున్నారు.. బస్సు సేవలను నిలకడగా కొనసాగించేందుకు ఇది తప్పనిసరి అయిందని అంటోంది.

అయితే, కొంతమందికి కాంపెన్సేషన్ విధానాలపై పరిశీలన జరుగుతోందని కూడా తెలిపింది. అయితే విశ్లేషకుల వాదన మరోలా ఉంది.. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎవరు అడిగారని వాళ్లు ప్రశ్నిస్తూ ఉన్నారు.. మీ రాజకీయ లబ్ధికోసం పనికిరాని పథకాలు పెడుతూ దానిపై వచ్చే నష్టాలను తిరిగి ప్రజల మీదే రుద్దడం ఎంతవరకు సమంజసం అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

మరికొందరు మేధావులు విశ్లేషకులు మరో భయంకర వాస్తవాన్ని కూడా వ్యక్తం చేస్తున్నారు ఏమిటంటే.. ఆర్టీసీపై ప్రజలకు అసహ్యం కలిగేలా చేసి ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయడానికి భయంకరమైన కుట్రలు చేస్తున్నారు అని అంటున్నారు.. ఇక అదే విధంగా వేలకోట్ల రూపాయల విలువచేసే ఆర్టీసీ ఆస్తులను తమ వాళ్లకి కట్టబెట్టడానికి మరో ఎత్తు వేస్తున్నారని వారు అంటున్నారు.. ఇది ఎంత మాత్రం వాంఛనీయం కాదంటూ వాళ్ళు హెచ్చరిస్తూ ఉన్నారు.. ప్రజల ఆస్తులను అమ్మటానికి ప్రభుత్వానికి ఏమి హక్కు ఉంది అని వాళ్ళు ప్రశ్నిస్తున్నారు.. ప్రజావసరాలకు ఉపయోగపడవలసిన ప్రభుత్వ ఆస్తులను అమ్మటం సరికాదు అంటున్నారు వాళ్లు.. తక్షణమే చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వీలైతే మరింతగా చార్జీలను తగ్గించి సామాన్యులకు భారం లేకుండా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు...

కాగా ఇది ఇలా ఉండగా భారత శక్తి దినపత్రిక ముందుగానే హెచ్చరించింది ప్రైవేట్ ట్రావెల్స్ వారికి లబ్ది చేకూరే లాగా ప్రభుత్వా నిర్ణయాలు ఉన్నాయని ఆర్టీసీకి సంబంధించిన వేలకోట్ల విలువైన ఆస్తులను కైంకర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని హెచ్చరించింది.. ఇప్పుడు భారత శక్తి దినపత్రిక చెప్పిన విధంగా జరగబోతోందా అన్న అనుమానాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి దీనికి రేవంత్ ప్రభుత్వమే సమాధానం చెప్పాలి..

ఇక చివరగా ఛార్జీల పెంపు నెపంతో ఆందోళనలు కొనసాగుతున్న ఈ సమయంలో, ప్రజల అభిప్రాయాలను పట్టించుకుని, ఒక సమతుల్య పరిష్కారం వైపు ప్రభుత్వం అడుగులు వేయాలన్నది సామాన్యుల ఆకాంక్ష. ప్రజాప్రయోజనాల దృష్ట్యా, ఈ సమస్యపై త్వరితగతిన స్పష్టత రావాల్సిన అవసరం ఉందని ఆశిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..